


visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com




సంపుటి 17 | సంచిక 167

మంగళవారం | 14 మే 2024 | విజయవాడ

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ. సప్తమి పూర్తి పుష్యమి మ.3.07, వర్జ్యం తె.4.53 నుంచి
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.06 నుంచి 8.57 వరకు తిరిగి రా.10.49 నుంచి 11.34 వరకు

# ఓటింగ్ భళా

● గతంలో ఎన్నడూ లేనంతగా పోటెత్తిన ఓటర్లు ● ఏపీలో ముగిసిన పోలింగ్ ప్రక్రియ ● చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతం ● గత ఎన్నికల్లో 79.08 శాతం కాగా నేడు ఈసారి పోలింగ్ 80 శాతం దాటింది ● ఈవిఎంలు ధ్వంసం చేసిన వారిపై కేసులు -డేటా మాత్రం భద్రం ● తెనాలి ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలని ఆదేశాలు

పలుచోట్ల చెదురుమదురు ఘటనల మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. సాయంత్రం 6 గంటల వరకూ 75 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 74 శాతం నమోదు కాగా.. అత్యల్పంగా అల్లూరి జిల్లాలో 55 శాతం ఓటింగ్ నమోదైంది. సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటలకు, సమస్యాత్మక ప్రాంతాల్లో 5 గంటలకు పోలింగ్ ప్రక్రియ ముగియగా.. మిగిలిన నియోజకవర్గాల్లో 6 గంటలకు పోలింగ్ ప్రక్రియ ముగిసింది. 6 గంటల్లోపు క్యూలైన్లలో ఉన్న వారిని ఓటు వేసేందుకు ఎన్నికల సిబ్బంది అనుమతిస్తున్నారు. గత ఎన్నికల్లో 79.08 శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి పోలింగ్ పెరిగే అవకాశం ఉందని ఎన్నికల సంఘం అంచనా వేస్తోంది. చివరి గంటల్లో పోలింగ్ ఊపందుకుంది. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. అయితే పలు చోట్ల పోలింగ్ సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ కార్యకర్తలు ఘర్షణలకు దిగడంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది.ఏపీలో పోలింగ్ సందర్భంగా పలు చోట్ల ఘర్షణలు, దాడులు జరిగాయి. నెల్లూరు జిల్లా దగదర్తిలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. పరస్పరం దాడికి దిగాయి ఇరు వర్గాలు.కడప జిల్లా జమ్మలమడుగులో పోలింగ్ సందర్భంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. వైసీపీ, కూటమి కార్యకర్తలు ఎదురుపడటంతో మాటా, మాటా పెరిగి ఇరువర్గాలు దాడికి యత్నించాయి. రెండువర్గాలను పోలీసులు చెదరగొట్టారు.అనంతపురం జిల్లా తాడిపత్రిలో హైటెన్షన్ నెలకుంది. కమాన్ సర్కిల్లో వైసీపీ, టీడీపీ వర్గీయులు ఘర్షణ పడ్డారు. పరస్పరం రాళ్ల దాడితో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఎంమ్మెల్యేకేతిరెడ్డి పెద్దారెడ్డి కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. జిల్లా ఎల్పీ వాహనం కూడా రాళ్ల దాడిలో ధ్వంసమయ్యింది.





2 లో



5 లో

## నష్టాల నుంచి లాభాల్లోకి..

● 900 పాయింట్లు పుంజుకున్న సెన్సెక్స్
● సెన్సెక్స్ 111 పాయింట్లు, నిఫ్టీ
● 48 పాయింట్లు చొప్పున లాభం



5 లో

## ఈక్విటీ మార్కెట్లపై అమిత్‌షా అంచనాలు

● నేడు దేశీయ స్టాక్ మార్కెట్లలో భారీ రికవరీ కనిపించింది
● హోం మంత్రి అమిత్ షా

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## గురుద్వారలో మోడీ సేవ



6 లో

● భక్తులకు స్వయంగా వడ్డించిన ప్రధాని ● రోటీలు తయారుచేసి.. గరిట తిప్పిన మోడీ ● హాజీపూర్, ముజఫర్‌పూర్, సరణ్ జిల్లాల్లో ఎన్డీయే అభ్యర్థుల తరపున ప్రచారం ● వారణాసిలో ప్రధాని మంగళవారం నామినేషన్

## దేశ వ్యాప్తంగా 96 లోక్‌సభ స్థానాలకు ముగిసిన పోలింగ్



2 లో

● 62.31 శాతం ఓటింగ్ శాతం
● భారీగా ఓట్లు వేసిన ఓటర్లు
● అదృష్టం పరీక్షించుకుంటున్న పలువురు ప్రముఖులు

## ఊహించని ఫలితాలు చూడబోతున్నాం..

● ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసిన వైసిపి నేతలు ● ఓటమి భయంతో వైకాపా హింసకు పాల్పడింది ● హింస జరిగినా ఎక్కడా వెనక్కి తగ్గని ప్రజలు ● ఈ చైతన్యం, ఈ సంకల్పం చూస్తుంటే. అర్ధరాత్రి వరకు పోలింగ్ ● పోలింగ్ సరళిపై చంద్రబాబు హర్షం



2 లో

## అంతా ఇంతే!




పెరిగిన శాతం మనకు ఉపయోగ పడుతుందా సార్

## దేశంలో ఇండియా కూటమిదే అధికారం



6 లో

● మా వంద రోజుల పాలనకు ఎంపీ ఎన్నికలు రెఫరెండం ● రాష్ట్రంలో అధిక సీట్లు కాంగ్రెస్‌కే ● అసెంబ్లీ ఎన్నికల్లో 39.5%తో అధికారంలోకి వచ్చాం ● మోడీ రాజ్యాంగాన్ని అర్థం చేసుకోలేదు ● దేశంలో మోడీ వ్యతిరేక వేవ్ నడుస్తుంది ● సీఎం రేవంత్ రెడ్డి

## రాష్ట్ర ప్రజల తెగువకు పాదాభివందనం



2 లో

● పోలింగ్ కేంద్రాలకు పోటెత్తిన ఓటర్లు ● టీడీపీ నాయకత్వంలో ఆనందోత్సాహాలు ● ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఉప్పెనలా తరలివచ్చారన్న నారా లోకేశ్

## సీఎం రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి ఆగ్రహం

● రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారు ● బీజేపీ అజెండాలో లేని అంశాలను కూడా తమపై రుద్దే ప్రయత్నమని ఆగ్రహం ● ఎక్కువ మంది ఏపీకి వెళ్లడంతో ఓటింగ్ శాతం తగ్గిందన్న కిషన్ రెడ్డి



6 లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను కాంగ్రెస్ కార్యకర్తలు కూడా నమ్మడం లేదని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎప్పుడూ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని మాట్లాడితే ప్రధాని మోదీని ఛాలెంజ్ చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్ల నాయకుడికే (రాహుల్ గాంధీ) దిక్కులేదని విమర్శించారు. తమస్థాయిని ఆలోచించి ప్రధానికి సవాల్ విసరాలని సూచించారు.

సూర్య
విజయవాడ
మంగళవారం
14 మే 2024


# రాళ్ల దాడిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలకు గాయం

## కడప జిల్లాలో పలుచోట్ల ఉద్రిక్తత

కడప , జమ్మలమడుగులో బీజేపీ, వైసీపీ శ్రేణుల బాహాబాహి

జమ్మలమడుగు... కడప జిల్లా జమ్మలమడుగు లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలింగ్ ప్రశాంతంగా ముగుస్తున్న సమయంలో ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం ఏర్పడింది. పట్టణ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో పోలింగ్ బూత్ 116, 117 లో బిజెపి, వైసిపి వర్గాల మధ్య రాళ్ల దాడి జరిగింది. ఈ రాళ్ల దాడిలో వైసీపీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తలకు గాయం అయినట్లు సమాచారం. మరోవైపు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి వాహన అద్దాలను వైసీపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. జమ్మలమడుగు టిడిపి ఆఫీస్ వద్దకు కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఆదినారాయణ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిని పలువురు ముఖ్య నేతలను దేవగుడి గ్రామానికి తరలించారు పోలీసులు.

కడపలో ఉద్రిక్త వాతావరణం

కడప నగరంలోని గౌస్ నగర్ లో 28 వార్డులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. 155, 156 వార్డుల్లో వైసిపీ, టీడీపీ పార్టీల కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. ఇరు పార్టీల శ్రేణులు పరస్పర దూషణలకు దిగి, ఆపై రాళ్ల దాడులు చేసుకున్నారు. డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి, అభ్యర్థి మాధవి రెడ్డి సైతం అక్కడే ఉన్నారు. సమాచారం అందుకున్న కడప డిఎస్పీ షరీఫ్, పోలీస్ బలగాలు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఇరు వర్గాలను పోలీసులు చెదరగొట్టారు.



# ఓటింగ్ భళా




● గతంలో ఎన్నడూ లేనంతగా పోటెత్తిన ఓటర్లు ● ఏపీలో ముగిసిన పోలింగ్ ప్రక్రియ ● చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతం ● గత ఎన్నికల్లో 79.08 శాతం కాగా నేడు ఈసారి పోలింగ్ 80 శాతం దాటింది ● ఈవిఎంలు ధ్వంసం చేసిన వారిపై కేసులు -డేటా మాత్రం భద్రం ● తెనాలి ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలని ఆదేశాలు

ఏపీలోని మొత్తం 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలకు ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం ఆరింటితో ముగిసింది. అయితే గడువు ముగిసినప్పటికీ క్యూలైన్లలో ఉన్నవారికి ఓటేసే అవకాశం కల్పించారు. ఇక వర్షం పడుతున్నా, హింసాత్మక ఘటనలు జరుగుతున్నా లెక్కచేయక ఓటర్లు.. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4.13 కోట్లు కాగా.. సాయంత్రం ఐదు గంటలకు 2.71 కోట్లకు పైగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 64.28 శాతం, మహిళలు 66.84 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పలుచోట్ల చెదురుమదురు ఘటనల మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. సాయంత్రం 6 గంటల వరకూ 75 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 74 శాతం నమోదు కాగా.. అత్యల్పంగా అల్లూరి జిల్లాలో 55 శాతం ఓటింగ్ నమోదైంది. సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటలకు, సమస్యాత్మక ప్రాంతాల్లో 5 గంటలకు పోలింగ్ ప్రక్రియ ముగియగా.. మిగిలిన నియోజకవర్గాల్లో 6 గంటలకు పోలింగ్ ప్రక్రియ ముగిసింది. 6 గంటల్లోపు క్యూలైన్లలో ఉన్న వారిని ఓటు వేసేందుకు ఎన్నికల సిబ్బంది అనుమతిస్తున్నారు. గత ఎన్నికల్లో 79.08 శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి పోలింగ్ పెరిగే అవకాశం ఉందని ఎన్నికల సంఘం అంచనా వేస్తోంది. చివరి గంటల్లో పోలింగ్ ఊపందుకుంది.

ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. అయితే పలు చోట్ల పోలింగ్ సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ కార్యకర్తలు ఘర్షణలకు దిగడంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది.

ఏపీలో పోలింగ్ సందర్భంగా పలు చోట్ల ఘర్షణలు, దాడులు జరిగాయి. నెల్లూరు జిల్లా దగదర్తిలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. పరస్పరం





దాడికి దిగాయి ఇరు వర్గాలు.

కడప జిల్లా జమ్మలమడుగులో పోలింగ్ సందర్భంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. వైసీపీ, కూటమి కార్యకర్తలు ఎదురుపడటంతో మాటా, మాటా పెరిగి ఇరువర్గాలు దాడికి యత్నించాయి. రెండువర్గాలను పోలీసులు చెదరగొట్టారు.

అనంతపురం జిల్లా తాడిపత్రిలో హైటెన్షన్ నెలకుంది. కమాన్ సర్కిల్లో వైసీపీ, టీడీపీ వర్గీయులు ఘర్షణ పడ్డారు. పరస్పరం రాళ్ల దాడితో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఎంమ్మెల్యేకేతిరెడ్డి పెద్దారెడ్డి కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. జిల్లా ఎస్పీ వాహనం కూడా రాళ్ల దాడిలో ధ్వంసమయ్యింది.

అనంతపురం జిల్లా గుత్తిలోని ఓ పోలింగ్ కేంద్రంలో ప్రచారం నిర్వహించారు టీడీపీ నేతలు. ఇది పద్దతి కాదని అడ్డుకున్నారు వైసీపీ నేతలు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది.

ఎన్టీఆర్ జిల్లా నవాబుపేటలో ఏజెంట్ల మధ్య ఘర్షణ జరిగింది. తారక రామానగర్ యుపి స్కూల్ పోలింగ్ బూత్ వద్ద టీడీపీ, వైసీపీ ఏజెంట్లు ఘర్షణ పడ్డారు. ఈ గొడవతో ఓటర్లు భయబ్రాంతులకు గురయ్యారు. పోలీసులు లాఠీఛార్జ్ చేసి వారిని చెదరగొట్టారు.

ప్రకాశం జిల్లా వుల్లచెరువు మండలం శతకోడులో ఉద్రిక్తత చోటు చేసుకుంది.వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. దీంతో కాసేపు పోలింగ్ నిలిపివేశారు అధికారులు.

పల్నాడు జిల్లా పెదకూరపాడులో వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఘర్షణ జరిగింది. అచ్చంపేట పోలింగ్ కేంద్రం దగ్గర ఉద్రిక్తత ఏర్పడింది. కర్రలతో దాడులకు దిగారు ఇరుపార్టీల కార్యకర్తలు.

పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం కేసానుపల్లిలో ఓటర్లను తీసుకు వెళ్లే విషయంలో వైసిపి, టిడిపి వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. టీడీపీ నేత నెల్లూరి రామకోటయ్యతో పాటుమరికొందరికి గాయాలయ్యాయి. అటు రెంటచింతల మండలం రెంటాలలో టీడీపీ పోలింగ్ ఏజంట్లపై వైసీపీ నేతలు దాడి చేయడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

గుంటూరు జిల్లా తెనాలి పోలింగ్ కేంద్రంలో క్యూలో రమ్మన్నందుకు ఓటర్ పై చేయి చేసుకున్నాడు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివ కుమార్. తిరిగి ఓటర్ కూడా ఎమ్మెల్యే పై చేయి చేసుకున్నాడు. దీంతో శివకుమార్ అనుచరులు ఓటర్ పై మూకుమ్మడిగా దాడికి దిగారు.

అనేక ప్రాంతాల్లో వైసీపీ నేతలు..టీడీపీ అభ్యర్థులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారు. వైసీపీ నేతలు టీడీపీ నేతలపై దాడులకు పాల్పడుతున్నారంటూ టీడీపీ అధినేత చంద్రబాబు ఈసీకి ఫిర్యాదు చేశారు. ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని కోరారు. దీంతో చివరి గంటల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఈసీ ఫోకస్ పెంచింది.

తెనాలి, పుంగనూరు సంఘటనలను ఖండించిన ఈసీ వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించింది. పోలింగ్ బూత్ ఆక్రమణ , ఘర్షణలు జరగకుండా చూడాలని తెలిపింది.

పోలింగ్ సమయంలో పలుచోట్ల ఈవీఎంలకు సంబంధించి కొన్ని సమస్యలు వచ్చాయని తెలిపారు. 275 బ్యాలెటింగ్ యూనిట్లకు సంబంధించి సమస్యలు వచ్చాయని అన్నారు. 217 కంట్రోల్ యూనిట్లు, 600 వీవీ ప్యాట్లకు సంబంధించి సమస్యలు ఉత్పన్నమయ్యాయని ముఖేశ్ కుమార్ మీనా పేర్కొన్నారు. ముందుజాగ్రత్తగా పోలింగ్ కేంద్రాల వద్ద 20 వేల యంత్రాలను అధికంగా అందుబాటులో ఉంచామని చెప్పారు.

ఇక, అనంతపురం, పల్నాడు, అన్నమయ్య జిల్లాల్లో హింసాత్మక సంఘటనలు జరిగే అవకాశం ఉందని ముందే సమాచారం ఉందని మీనా తెలిపారు. అలాంటి చోట్ల తగిన ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. పల్నాడు జిల్లాలో 12 ఘటనలపై సమాచారం అందిందని అన్నారు. మాచర్ల, తెనాలి ఘటనలపై పోలీసులు చర్యలు తీసుకున్నారని స్పష్టం చేశారు.

మాచర్ల కేంద్రంలో ఈవీఎంలు దెబ్బతిన్నాయని, ఇంజినీర్లు యంత్రాలు పరిశీలించి డేటా భద్రంగా ఉందని చెప్పారని వివరించారు. మాచర్లలో 8 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ యంత్రాలు మార్చి మళ్లీ పోలింగ్ నిర్వహించామని ముఖేశ్ కుమార్ మీనా వెల్లడించారు. కోడూరులో రెండు చోట్ల, దర్శిలో రెండు చోట్ల ఈవీఎంలు దెబ్బతిన్నాయని వివరించారు.

రీపోలింగ్ కు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని అన్నారు. ఇవాళ పోలింగ్ సందర్భంగా వచ్చిన ఫిర్యాదులపై రేపు ఎన్నికల పర్యవేక్షకులు, ఆర్వోలు... అన్ని పార్టీల అభ్యర్థులతో సమావేశమై చర్చిస్తారని ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనా వెల్లడించారు.

జిల్లాలవారీగా చూస్తే సాయంత్రం ఐదుగంటల వరకూ.. చిత్తూరు జిల్లాలో అత్యధికంగా 74.06 శాతం పోలింగ్ నమోదైంది. అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 55.17 శాతం పోలింగ్ నమోదైంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా 73.55 శాతం, కృష్ణా జిల్లా 73.53 శాతం, బాపట్ల జిల్లాలో 72.14 శాతం, వైఎస్ఆర్ కడప జిల్లాలో 72.85 శాతం, నంద్యాలలో 71.43 శాతం, ప్రకాశం 71 శాతం, నెల్లూరు జిల్లాలో 69.95 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# రాష్ట్ర ప్రజల తెగువకు పాదాభివందనం

● పోలింగ్ కేంద్రాలకు పోటెత్తిన ఓటర్లు ● టీడీపీ నాయకత్వంలో ఆనందోత్సాహాలు
● ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఉప్పెనలా తరలివచ్చారన్న నారా లోకేశ్



అమరావతి... రాష్ట్రంలో ప్రజాతీర్పును తారుమారు చేసేందుకు అధికార పార్టీ చేసిన అన్ని ప్రయత్నాలను తిప్పికొడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓట్లతో తిరుగుబాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి నా అభినందనలు అంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు తెల్లవారుజాము నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు బారులు తీరడం వెల్లివిరిసిన ప్రజాచైతన్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం అరాచక శక్తులకు ఎదురొడ్డి ఏపీ ప్రజలు చూపిన తెగువ చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఉప్పెనలా పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చిన ఓటరు దేవుళ్లకు పాదాభివందనాలు తెలియజేస్తున్నానని నారా లోకేశ్ వెల్లడించారు. పార్టీ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా శ్రమించిన నాయకులు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్టు తన ప్రకటనలో పేర్కొన్నారు.

# రాక్షస రాజ్యానికి అంతం లేదా?

● తలుపులు మూసివేసి రిగ్గింగ్
● బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీ లత సంచలన ఆరోపణలు



హైదరాబాద్: తెలంగాణలో ఎన్నికలు ముగిసిన తరువాత ఎంఐఎం నేతలు రిగ్గింగ్ చేశారని హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీ లత సంచలన ఆరోపణలు చేశారు. చంద్రాయణ్ గుట్టలోని రియాసత్ నగర్ బూత్ నంబర్ 40లో రిగ్గింగ్ జరిగిందని ఆమె ఆరోపించారు. ఆ సమయంలో ఒక్క అధికారి, పోలీసు కూడా అక్కడ లేరని పేర్కొన్నారు. హిజాబ్ ధరించి ఉన్న దాదాపు 150కి పైగా యువతులు, మహిళల్ని వేరే చోటు నుంచి తీసుకొచ్చి వారితో దొంగ ఓట్లు వేయిస్తున్నారని సమాచారం అందగానే అక్కడికి వెళ్లినట్లు తెలిపారు. అసదుద్దీన్ ఒవైసీ పదే పదే హిట్లర్ పేరు ప్రస్తావిస్తారు.. హిట్లర్ రాజ్యమంటే ఇలాగే ఉంటుందంటూ మండిపడ్డారు. బతికున్న ఎంతో మందిని చనిపోయారని చెబుతూ ఓటు వేయకుండా అడ్డుకున్నారని, రాక్షస రాజ్యానికి అంతం లేదా? అని ప్రశ్నించారు.

ఎంత పిలిచినా తలుపులు తెరవలేదు..

తాను పోలింగ్ బూత్ కు వెళ్లగా రిగ్గింగ్ జరిగినట్లు గుర్తించానని, అక్కడ పోలీసులు, అధికారులు లేరని మాధవీ లత తెలిపారు. కిటికీల నుంచి వీడియోలు తీయగా.. రిగ్గింగ్ జరిగినట్లు, లోపల మనుషులు ఉన్నట్లు గుర్తించామన్నారు. తాను ఎక్కడికి వెళ్తే అక్కడికి ఎంఐఎం మనుషులు, పోలీసులు వస్తున్నారని.. సెక్యూరిటీగా బీజేపీ కార్యకర్తలు ఉంటే, వారిపై సైతం బెదిరింపులకు పాల్పడుతున్నారని మీడియాకు తెలిపారు. పోలీసులు సైతం వారికి మద్దతుగా నిలిచారని, గంటసేపు తాను అక్కడే ఉండగా.. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వచ్చి ఎంత సేపు డోర్ కొట్టినా, పిలిచినా లోపల నుంచి ఎవరూ స్పందించకపోవడం దారుణమన్నారు. ఎక్కడైనా పోలింగ్ బూత్ మీద ఇళ్లు ఉంటుందా, ఇక్కడ అందుకు భిన్నంగా ఉందని చెప్పారు.

మొఘల్ పురాలో అసదుద్దీన్ ఒవైసీ సమక్షంలో 500 మంది కలిసి ర్యాలీ చేశారు. తన మీద ఇష్టం ఉన్నట్లు అరుస్తూ బండ బూతులు తిడుతూ దుర్మార్గంగా ప్రవర్తించినట్లు తెలిపారు. వెంటనే సీఆర్పీఎఫ్ సిబ్బంది స్పందించి తనను సేఫ్ గా కారులో తరలించారని చెప్పుకొచ్చారు. గోల్డెన్ జూబ్లీ స్కూళ్లో ఓ మైనర్ ను పట్టుకోగా, మైనర్ అని రాస్తామన్నారు. ఈరోజు హాలిడే అని రేపు కేసు నమోదు చేస్తామని చెబుతున్నారని వాపోయారు. కొందరు పోలింగ్ బూత్ లో ఓటు వేసి బయటకు వచ్చాక, షర్ట్ మార్చుకుని వెళ్లి మరో ఓటు వేసి రావడం చూశామన్నారు.

ఇప్పుడు అసలైన పాదయాత్ర చేస్తా.. మాధవీ లత

ఇది ప్రజాస్వామ్యం కాదా, 21వ శతాబ్దంలో లేమా అని మాధవీ లత ప్రశ్నించారు. దొంగ ఓట్లు వేస్తున్నారని, మీరు చెక్ చేయండని చార్మినార్ ప్రాంతంలో లేడీ కానిస్టేబుల్ ను తాను అడగగా.. తమకు ఎలాంటి సూచనలు లేవని, తమకు సంబంధం లేదని చెప్పడాన్ని తప్పుపట్టారు. బురఖా తీసి చెక్ చేయాలని కోరగా, ప్రిసైడింగ్ ఆఫీసర్ కు తమ సహాయం కావాలని అడిగితే మాత్రమే చెక్ చేస్తామన్నారు. లేకపోతే అక్కడ రిగ్గింగ్ జరిగినా, దొంగ ఓట్లు వేసినా, దుర్మార్గం జరిగినా చూస్తు కూర్చుంటామన్నట్లు పోలీసులు వ్యవహరించారని మాధవీ లత ఆరోపించారు. ఇన్ని రోజులు తాను చేసింది పాదయాత్ర కాదని, ఓట్లు డిలిట్ అయిన వారి వివరాలు తీసుకుని ఇంటింటికి పాదయాత్ర చేసి చూపిస్తానన్నారు. ప్రతి బూత్ లో 150 నుంచి 200 హిందువుల ఓట్లు తొలగించారని, ఈ అన్యాయాలను చూస్తూ సహించేది లేదన్నారు. చనిపోయారని చెబుతూ బతికున్న హిందువుల ఓట్లను తొలగించారని సంచలన ఆరోపణలు చేశారు.

# ఊహించని ఫలితాలు చూడబోతున్నాం..

● ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసిన వైసిపి నేతలు ● ఓటమి భయంతో వైకాపా హింసకు పాల్పడింది
● హింస జరిగినా ఎక్కడా వెనక్కి తగ్గని ప్రజలు ● ఈ చైతన్యం, ఈ సంకల్పం చూస్తుంటే. అర్ధరాత్రి వరకు పోలింగ్
● పోలింగ్ సరళిపై చంద్రబాబు హర్షం



అమరావతి: పోలింగ్ సరళిపట్ల తెదేపా అధినేత చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఊహించని ఫలితాలు ఈసారి చూడబోతున్నామన్నారు. ప్రజాస్ఫూర్తితో వైకాపా కుట్రలు ఎక్కడికక్కడ భగ్నం చేశామని స్పష్టం చేశారు. ఓటమి భయంతో ఎన్నికల వేళా కుట్రలు పన్నుతూ వచ్చారని ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే కసి ప్రతి ఓటరులోనూ కనిపించిందన్నారు. ఓటమి భయంతో హింసకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పుంగనూరులో ఏజెంట్ల కిడ్నాప్తో మొదలుపెట్టి.. మాచర్ల, తాడిపత్రి, నరసరావుపేట, గురజాల, పెనమలూరు ఇలా రాష్ట్ర వ్యాప్తంగా హింసను ప్రేరేపించి ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారని మండిపడ్డారు. తెలుగుదేశం శ్రేణులు ఎక్కడికక్కడ దీటుగా ఎదుర్కోవటంతో వారి ఆటలు సాగలేదన్నారు. ఉదయం 7గంటల నుంచే పెద్ద సంఖ్యలో పోలింగ్ బూత్లకు తరలి వచ్చి ఓట్లు వేసిన వారికి తెదేపా అధినేత చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పుడు సాయంత్రం 5 గంటలైంది.. ఉదయం 7 గంటలకు ఎంత పెద్ద ఎత్తున ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో ఉన్నారో.. పోలింగ్ ముగిసే ఈ సమయంలో కూడా అంతే ఉత్సాహంగా ఓట్లు వేస్తున్నారు. ప్రజలు ఓటింగ్పై ఇంత ఉత్సాహం చూపడం ప్రజాస్వామ్యానికి శుభపరిణామం. ఆ వర్గం ఈ వర్గం అని తేడా లేకుండా అందరూ వచ్చి ఓటేస్తున్నారు. అన్ని ప్రాంతాల్లో అదే జోరు కనిపిస్తోంది. మాచర్ల, నరసరావుపేట వంటి చోట్ల ఓటమి భయంతో వైకాపా హింసకు పాల్పడింది. తాడిపత్రిలో ఏకంగా ఎస్పీ వాహనంపైనే వైకాపా గూండాలు దాడి చేశారు. నరసరావుపేట లోక్సభ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, అసెంబ్లీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబు వాహనాలపై దాడికి పాల్పడ్డారు. మరోవైపు తెనాలిలో వైకాపా ఎమ్మెల్యే ఓటరుపై చేయి చేసుకున్నారు. ఈ స్థాయిలో హింస జరిగినా ప్రజలు ఎక్కడా వెనక్కి తగ్గలేదు. ఇంకా పోలింగ్ కేంద్రాలకు వస్తూనే ఉన్నారు. ఈ చైతన్యం, ఈ సంకల్పం చూస్తుంటే.. ఈ రోజు రాత్ర వరకు కూడా పోలింగ్ జరిగే అవకాశం కనిపిస్తోంది.కచ్చితంగా ఓటు వేయాలనే ప్రజల ఈ సంకల్పం రాష్ట్రానికి మేలు చేస్తుంది. గత ఎన్నికల్లో 80 శాతం ఓటింగ్ జరిగింది. ఇప్పుడున్న జోరు చూస్తే 85 శాతంపైగా పోలింగ్ జరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ పరిణామాన్ని కూటమి స్వాగతిస్తోంది. సాయంత్రం 6 గంటలలోపు క్యూ లైన్లో ఉండే ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం ఉంటుంది. దీన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరు తమ తీర్పును ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నా. నేటి మీ ఓటు.. రేపటి మీ భవితకు బంగారు బాట అవుతుంది. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం.. కనీస హక్కులతో కూడిన గౌరవప్రదమైన జీవితాన్ని మీకు అందించేది ప్రజాస్వామ్యం. ఆ ప్రజాస్వామ్యాన్ని మీ ఓటుతో కాపాడండిఅని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

# ఎక్కడా రీ పోలింగ్‌కి నో చాన్స్

## ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా

అమరావతి: ఓటరు జాబితా విషయంలో ఈ సారి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్కుమార్ మీనా తెలిపారు. సోమవారం సాయంత్రం పోలింగ్ సమయం ముగిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల దాడులు జరిగాయని, పల్నాడు, తెనాలి, మాచర్ల నియోజకవర్గాల్లో జరిగిన ఘటనలపై చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఈవీఎంలకు సంబంధించి కొన్ని సమస్యలు వచ్చాయి. 275 బీయూలు, 217 సీయూలు, 600 వీవీప్యాట్లకు సంబంధించి సమస్యలు తలెత్తాయి. పోలింగ్ కేంద్రాల వద్ద 20వేల యంత్రాలు అదనంగా ఉంచాం. పలు చోట్ల హింసాత్మక ఘటనలు జరిగే అవకాశముందని ఇంటెలిజెన్స్ నుంచి ముందే సమాచారం అందింది. అనంతవురం, పల్నాడు, అన్నమయ్య జిల్లాల్లో ఘటనలపై సమాచారం ఉంది. అందుకే, ముందుగానే తగిన ఏర్పాట్లు చేశాం. మాచర్ల కేంద్రంలో ఈవీఎంలు దెబ్బతిన్నాయి. ఇంజినీర్లు యంత్రాలను పరిశీలించి.. డేటా వస్తుందని చెప్పారు. ఇదే నియోజకవర్గంలో 8 కేంద్రాల్లో యంత్రాలు మార్చి మళ్లీ పోలింగ్ నిర్వహించాం. ఎక్కడా రీపోలింగ్ నిర్వహించాల్సిన అవసరం లేదు. రాత్ర 10గంటలకు పోలింగ్ పూర్తయ్యే అవకాశముంది. ఈసారి పోలింగ్ శాతం బాగా పెరిగింది. సాయంత్రం 5గంటల వరకు 68 శాతం పోలింగ్ జరిగింది. తుది పోలింగ్ వివరాలు పరిశీలించిన తర్వాత వెల్లడిస్తాం అని ఎంకే మీనా తెలిపారు.

# దేశ వ్యాప్తంగా 96 లోక్‌సభ స్థానాలకు ముగిసిన పోలింగ్

● 62.31 శాతం ఓటింగ్ శాతం ● భారీగా ఓట్లు వేసిన ఓటర్లు ● అదృష్టం పరీక్షించుకుంటున్న పలువురు ప్రముఖులు

న్యూఢిల్లీ... దేశవ్యాప్తంగా నాలుగో విడత సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చెదురుమదురు ఘటనలు మినహా వివిధ రాష్ట్రాల్లోని 96 నియోజకవర్గాల్లో పోలింగ్ సజావుగా ముగిసింది. కాగా, సోమవారం సాయంత్రం 5 గంటల వరకు 62.31 శాతం పోలింగ్ నమోదైంది. 96 నియోజకవర్గాల్లో 1717 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) పంచుకున్న గణాంకాల ప్రకారం.. సాయంత్రం 5 గంటలకు 62.3% ఓటింగ్ నమోదైంది. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్లో అత్యధికంగా 75.66%, మధ్యప్రదేశ్లో 68.01% పోలింగ్ శాతం నమోదైంది. 1996 తర్వాత జాతీయ ఎన్నికల్లో జమ్మూ కాశ్మీర్లో అత్యధిక ఓటింగ్ శాతం నమోదు కావడం గమనార్హం. జమ్ముకశ్మీర్లోని శ్రీనగర్లో ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా బారులు తీరిన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు

జమ్ముకశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా, ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ఓటు వేశారు. మధ్యప్రదేశ్లోని ఉజ్జయినీలో ఆ రాష్ట్ర సీఎం మోహన్ యాదవ్ ఓటు వేశారు. బెంగాల్లో బీజేపీ–టీఎంసీ శ్రేణుల పలుచోట్ల ఘర్షణ చెలరేగింది. దుర్గాపుర్లో ఇరు పార్టీల శ్రేణులు పరస్పరం దాడులు చేసుకున్నాయి. భద్రతా దళాలు ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.



ఈవీఎంలు పని చేయకపోవడం, ఏజెంట్ల అడ్డగింత వంటి ఫిర్యాదులు వెయ్యికి పైగా అందినట్లు అధికారులు తెలిపారు. కాగా, తెలుగు రాష్ట్రాలతోపాటు ఉత్తరప్రదేశ్లో 13, మహారాష్ట్రలో 11, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్లో 8 చొప్పున, బిహార్లో 5, ఒడిశా, జార్ఖండ్లో 4 చొప్పున, జమ్మూకాశ్మీర్లోని ఒక లోక్సభ నియోజకవర్గంలో నాలుగో విడతలో భాగంగా పోలింగ్ జరిగింది. నాలుగో విడత పోలింగ్లో కేంద్రమంత్రులు గిరిరాజ్ సింగ్, అర్జున్ ముండా, లోక్సభలో కాంగ్రెస్ పక్షనేతగా పనిచేసిన అధీర్ రంజన్ చౌధరీ, తృణమూల్ నేత మహువా మొయిత్రా తమ అదృష్టం పరీక్షించుకున్నారు. మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్ తృణమూల్ తరవున కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరిపై పోటీ చేశారు. కేంద్ర మాజీమంత్రి శత్రుఘ్న సిన్హా బెంగాల్ లోని అసన్సోల్ నుంచి తృణమూల్ తరవున పోటీ చేశారు. సమాజ్ వాదీ పార్టీ అధినేత, ఉత్తరప్రదేవ్ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ కన్నౌజ్ నుంచి అదృష్టం పరీక్షించుకున్నారు.

## తేలిన ఏపీ పోస్టల్ బ్యాలెట్స్ లెక్క - రికార్డే !

అమరావతి : ఎన్నికల విధులలో పాల్గొంటున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను పెద్ద ఎత్తున ఉపయోగించుకున్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో 25 పార్లమెంటరీ నియోజకవర్గాలకు 4,44,216 మరియు 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు 4,44,218 పోస్టల్ బ్యాలెట్ పోలైనట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఈ నెల 5 న ప్రారంభమై 9న ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో పెద్ద ఎత్తున ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగింపు రోజైన 9 వ తేదీన న పార్లమెంటు నియోజకవర్గాలకు 11,374 ఓట్లు, అసెంబ్లీ నియోజక వర్గాలకు 11,370 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. పార్లమెంటరీ నియోజక వర్గాల వారీగా అత్యధిక మొత్తంలో 22,650 పోస్టల్ బ్యాలెట్ నెల్లూరు నియోజక వర్గంలో పోల్ అవ్వగా, అత్యల్పంగా 14,526 ఓట్లు అమలాపురం (ఎస్సీ) నియోజక వర్గంలో పోల్ అయ్యాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వినియోగించుకున్న ఇద్దరు ఓటర్లు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయలేదు. ఏపీలో మొత్తం దాదావు 13 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. వీరిలో దాదావు 5 లక్షల మంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. ఇందులో 4 లక్షల 30 వేల మంది పోస్టల్ బ్యాలెట్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో లక్షా 5 వేల మంది టీచర్లే ఉన్నారు.. 40 వేల మంది పోలీసులు ఉన్నారు. 2019 ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకున్న వారు 2 లక్షల 38 వేల మంది మాత్రమే.. కానీ ఈ నంబర్ ఇప్పుడు డబుల్ అయ్యింది. ప్రభుత్వంపై ఉద్యోగులకు పాజిటివ్ ఇమేజ్ ఉంటే ఓటు వేయడానికి ఆసక్తి చూపించరు కానీ వ్యతిరేకత ఉంటేనే ఓటు రూపంలో చూపిస్తారన్న చర్చ జరుగుతుంది. గతంలో లేనట్టుగా ఈసారి తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎక్కువగా ఆసక్తి చూపించారు. ఓటింగ్ తమకు అనుకూలమంటే.. తమకని అటు కూటమి, ఇటు వైసీపీ నేతుల చెప్పుకుంటున్నారు. పార్టీల నేతలు వీరిని కూడా ప్రలోభాలకు గురి చేయాలనుకున్నారు. కొన్ని చోట్ల 5 వేలు.. మరికొన్ని చోట్ల 3 వేలు అంటూ బేరసారాలు నడిచాయి. కొందరికి ఎన్వలప్స్ మరికొందరికి యూపీఐ ద్వారా పేమెంట్స్ అందినట్టు ఆరోపణలు వినిపించాయి. అయితే ఈసీ దీనిపై ఫోకస్ చేసింది.

# పోలీసులపై వైసీపీ మూకల రాళ్ల దాడులు

**● ఎన్నికల రోజు పలు చోట్ల తీవ్ర ఉద్రిక్తతలు ● తాడిపత్రి హింసపై స్పందించిన టిడిపి అధినేత చంద్రబాబు**

**● రాయలసీమలోనే అత్యంత సమస్యాత్మకమైన నియోజకవర్గంగా తాడిపత్రి**



అమరావతి : ఏపీలో ఎన్నికలు జరుగుతున్న వేళ జరుగుతున్న ఉద్రిక్త పరిస్థితులపై టీడీపీ అధినేత చంద్రబాబు స్పందించారు. ముఖ్యంగా తాడిపత్రిలో పోలీసులపై, వారి వాహనాలపై జరిగిన దాడి ఘటన గురించి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. రాయలసీమలోనే అత్యంత సమస్యాత్మకమైన నియోజకవర్గంగా తాడిపత్రి నియోజకవర్గానికి పేరుంది. అలాంటి చోట ఎన్నికల రోజు దారుణమైన రీతిలో ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. పోలింగ్ ప్రారంభం అయిన కాసేపటికే రిగ్గింగ్ జరుగుతోందని టీడీపీ కార్యకర్తలు ఆరోపించారు. దీంతో వైసీపీ, టీడీపీ వర్గాలకు మధ్య ఘర్షణ ఏర్పడింది. వైసీపీ శ్రేణులు ఏకంగా పోలీసులపైకి రాళ్లు రువ్వారనే ఆరోపణలు ఉన్నాయి.

**చంద్రబాబు పోస్ట్**

నేటి పోలింగ్ లో వైసీపీ హింస ఎంతవరకు వెళ్లిందంటే... కనీసం పోలీసులకు కూడా రక్షణ లేకుండా పోయింది. తాడిపత్రిలో ఏకంగా ఎస్పీ వాహనం పైనే దాడి చేయడం... తాడిపత్రి టీడీపీ అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డిపై దాడికి దిగడం, వైసీపీ హింసా రాజకీయాలకు పరాకాష్ఠ. జగన్ 5 ఏళ్లుగా పెంచి పోషించిన రౌడీ మూకలు.. ఈరోజు తమ దాడుల ద్వారా ప్రజల్లో భయం పుట్టించి పోలింగ్ శాతాన్ని తగ్గించడం ద్వారా లబ్ధి పొందే కుట్ర చేస్తున్నారు. ప్రజలారా.. ఈ కుట్రను మీరే తిప్పికొట్టాలి.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలు అందరూ నిర్భయంగా తరలివచ్చి ఓటు వేయాలి. అత్యధిక ఓటు శాతంతో వైసీపీ హింసా రాజకీయానికి ముగింపు పలకాలి అని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

**తాడిపత్రిలో తీవ్ర ఉద్రిక్తత**

తాడిపత్రిలో పోలింగ్ జరుగుతుండగా పరిస్థితి మరీ చేయిదాటి పోతుండడంతో గొడవలను అదుపుచేసేందుకు పోలీసు బలగాలు రంగప్రవేశం చేశాయి. అప్పటికే తాడిపత్రి బందోబస్తులో ఎస్పీ అమిత్ బర్దర్ ఉండగా.. పరిస్థితిని అదుపు చేసేందుకు రాళ్ల దాడులు జరుగుతున్న ప్రదేశానికి చేరుకున్నారు. ఇరు వర్గాలపై లాఠీఛార్జి చేశారు. అయినా పరిస్థితి అదుపులోకి రాలేదు. అదనపు బలగాలను పిలిపించినా ఫలితం లేకుండా పోయింది.

రాళ్ల దాడి తాడిపత్రిలోని ఓంశాంతి నగర్ ప్రాంతంలో వైసీపీ, టీడీపీ వర్గీయుల మధ్య జరిగింది. పోలీసుల పైకి కూడా రాళ్లు రువ్వడంతో వారు ఆత్మరక్షణలో పడ్డారు. భయపడిన పోలీసులు ఇళ్లలోకి దూరి తలుపులు వేసుకున్నారు. ఆఖరికి ఎస్పీ పోలీసు వాహనంపై కూడా దాడులు చేశారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ధర్మాన ఫ్యామిలీ



నరసన్నపేట మే 13 (మేజర్ న్యూస్): నరసన్నపేట నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మాజీ ఉపముఖ్యమంత్రి ప్రస్తుత శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ తన స్వగ్రామం మబగాం ఓటు హక్కు వినియోగించుకున్నారు. భార్య ధర్మాన పద్మప్రియ, ఇతర కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకుని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాజ్యాంగం ప్రసాదించిన రాజకీయ హక్కుతో తమ ప్రజాప్రతినిధులను ఎన్నుకోవచ్చని, ప్రజలందరూ భాగస్వామ్యంతో ఏర్పడే ప్రజా ప్రభుత్వం ప్రజలకు సంక్షేమాన్ని అభివృద్ధిని అందిస్తుందని అన్నారు.

## విజయనగరం జిల్లాలో 70.87 శాతం పోలింగ్ నమోదు

విజయనగరం బ్యూరో మే 13(మేజర్ న్యూస్):విజయనగరం జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ స్థానాలు, ఒక పార్లమెంట్ స్థానానికి సోమవారం ఎన్నికలు జరిగాయి.విజయనగరం జిల్లా మొత్తం గా 70.87 శాతం గా సోమవారం సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నమోదు అయ్యింది. విజయనగరం పార్లమెంట్ కు 65.63 శాతంగా నమోదు అయ్యింది.రాజాం నియోజకవర్గంలో 69.12 శాతం, చీపురుపల్లి లో 73.80శాతం, బొబ్బిలి లో 71.46శాతంగా, గజపతినగరం లో 74.16, విజయనగరం 65.61 శాతంగా, నెల్లిమర్ల లో 69.49 శాతంగా, ఎస్.కోట లో 73.71 శాతంగా నమోదు అయ్యింది.ఉదయం నుంచి సాయంత్రం వరకు జిల్లాలో పోలింగ్ స్టేషన్లు లో క్యూ లో నిల్చోన్నారు.విజయనగరం జిల్లాలో గ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా ఉండడంతో గ్రామీణ ఓటింగ్ ఎక్కువగా పొలై నట్లు తెలుస్తోంది.సాయంత్రం ఆరు గంటల నుంచి క్యూలో ఉన్న ఓటర్ల కు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని పోలింగ్ అధికారులు కల్పించారు.ఇంకా సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ సమయం ఉండడంతో పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంది.

# మన్యం జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ ప్రక్రియ

**● పోలింగ్ లైన్‌లో హిజ్రా ఆకస్మిక మృతి ● చెదురు మధురు ఘటనలు తప్పితే అంతా ప్రశాంతం**

**● జిల్లాలో సాయంత్రం ఐదు గంటలకు 63.51 శాతం పోలింగ్ నమోదు**



పార్వతీపురం, మే 13, మేజర్ న్యూస్.. పార్వతిపురం మన్యం జిల్లాలో సోమవారం నాడు చేపట్టిన ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జిల్లావ్యాప్తంగా పాలకొండ కురుపాం పార్వతీపురం, సాలూరు నియోజకవర్గాల్లో కొత్త జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా జరిగిన ఎన్నికలు ఒకటి రెండు చోట్ల చెదురు మధురు ఘటనలు తప్పితే ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో 783440 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించాల్సి ఉన్నప్పటికీ సాయంత్రం ఐదు గంటల సమయానికి అంజన సమాచారం మేరకు రమారమి 63.51 శాతం పోలింగ్ నమోదయింది. గత ఎన్నికలకు భిన్నంగా ఈసారి ఎన్నికల్లో ఉదయం ప్రారంభ సమయం 7 గంటల నుండి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి బార్లు థియరీ క్యూ కట్టడం కనిపించింది. జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రక్రియ ప్రారంభ కాగా పార్వతీవురం నియోజకవర్గం సీతానగరం మండలం జోగంపేటలో ఏర్పాటుచేసిన 114 పోలింగ్ బూత్ లో ఈవీఎం మరణించడంతో గంట 20 నిమిషాల పాటు ఆలస్యంగా ప్రారంభమైంది.

**కురుపాంలో విషాదకర ఘటన..**

కృఎప నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండలం పెద్దకర్జ గ్రామానికి చెందిన హిజ్రాలు బిడ్డిక రాజారావు (55 సంవత్సరాలు) వడదెబ్బను తట్టుకోలేక శ్రోకోల్పోయి అక్కడికక్కడే మృాఎతి చెందారు. జిల్లా వ్యాప్తంగా పాలకొండ నియోజకవర్గంలో 67.82 శాతం, కురుపాం నియోజకవర్గంలో 61 శాతం, పార్వతీపురం నియోజకవర్గంలో 68.21 శాతం, సాలూరు నియోజకవర్గం లో 57.02 శాతం మంది ఓటర్లు సాయంత్రం ఐదు గంటలకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పూర్తి గణాంకాలు తదుపరి తెలియాల్సి ఉంది. జిల్లాలో కొన్నిచోట్ల పోలింగ్ ప్రక్రియ ముగింపు సమయానికి కొద్ది ముందుగా వందలాదిమంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కేంద్రాలకు చేరుకోవడంతో ఆయా కేంద్రాలలో ఆలస్యంగా పోలింగ్ ప్రక్రియ ముగింపు కార్యక్రమం జరిగింది.

**చెదురుముదురు సంఘటనలు మినహా**

## అనకాపల్లి జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది



అనకాపల్లి సూర్య ప్రతినిధి : జిల్లాలో పార్లమెంటు ,6 అసెంబ్లీ నియోజకవర్గాల్లో చెదురుముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోంది . పోలింగ్ బూత్ ల వద్ద సరైన పోలీస్ బందోబస్తు లేకపోవడంతో పోలింగ్ సిబ్బంది ఓటర్లను లైన్ లో పెట్టుకున్న పరిస్థితి ఏర్పడింది.చాలా చోట్ల సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి పోలింగ్ బూత్ పరిధిలో ఉన్నవారికి ఓటు హక్కు కల్పించేందుకు ఓటింగ్ను కొనసాగిస్తున్నారు .అనకాపల్లి జిల్లాలో పోలింగ్ శాతం 69.3 శాతం కాగా నియోజకవర్గాలకు సంబంధించి అనకాపల్లి అసెంబ్లీ 76 శాతం,చోడవరం 70.86 శాతం,మాడుగుల 71 శాతం ఎలమంచిలి 67.9శాతం పాయకరావుపేట 62.38శాతం,నర్సీపట్నం 66. శాతం. సాయంత్రం 6 గంటల వరకు జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు పోలింగ్ బూత్ లో సాయంత్రం 6:00 దాటిన తర్వాత కూడా ఒటర్ లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు క్యూలైన్లో ఉండడంతో సుమారు రాత్ర 11 ,12 గంటల వరకు కూడా పోలింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయని జిల్లాలో పలు ప్రాంతాల నుండి వార్తలు వస్తున్నాయి. చాలా చోట్ల ఈవీఎంలు మొరాయించడం, ఓటు వేసే వారికి ఈవీఎంపై అవగాహన లేకపోవడం పోలింగ్ సిబ్బందికి సరైన కల్పించకపోవడంతో పోలింగ్ ఆలస్యం అయ్యాయి. చాలా పోలింగ్ కేంద్రాల్లో తగినంత పోలీస్ బందోబస్తు లేకపోవడంతో జూలై ఇళ్లను సరిగా నిర్వహించకపోవడంతో తోపులాటలు జరగడంతో పోలింగ్ నిర్వహణ ఆలస్యానికి కారణం అయింది. కడప జిల్లాలో ఎంపీ అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా తమః ఓటు హక్కులను వినియోగించుకున్నారు. పార్లమెంట్ అభ్యర్థులు అసెంబ్లీ అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల్లో ఓటింగ్ సరళని పరిశీలించారు జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి,ఎస్పీ మురళీకృాఎష్ణ ఎన్నికల నిర్వహణపై పోలింగ్ నిర్వహణపై ఎప్పటికప్పుడు సమీక్ష జరువుతూ పోలింగ్ శాతం పెరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు.

# అరకులోయ నియోజకవర్గంలో ప్రశాంతంగా పోలింగ్



అరకులోయ, మే 13, మేజర్ న్యూస్: అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో గట్టి పోలీసు బందోబస్తు మధ్య అధికారులు సార్వత్రిక ఎన్నికలు నిర్వహించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో పటిష్ట చర్యలు చేపట్టడంతో ఓటర్లు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించడంతో ఓటర్లు ఓటింగ్ ప్రక్రియలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గిరిజన మహిళలు స్వగ్రామాల నుంచి తమ బిడ్డలను ఎత్తుకొని కాలిబాటన పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓట్లు వేయగా, వృాఎద్ధులు, దివ్యాంగులు బంధువుల సహకారంతో పోలింగ్ స్టేషన్లకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం. మునుపెన్నడూ లేని విధంగా మహిళలు, వృాఎద్దులు, దివ్యాంగులు, యువతీ, యువకులు పోలింగ్ బూతులలో బారులు తీరారు. పలు ప్రాంతాల్లో ఈవీఎంలు మొరాయించినప్పటికీ ఓటర్లు ఓపిగ్గా వేచి ఉండి ఓటింగ్ లో పాల్గొని ప్రజాస్వామ్యాన్ని కాపాడారు. ఓట్లు వేయడానికి వాహనంలో వెళ్తున్న అనంతగిరి మండలం, పెద్దకోట గ్రామానికి చెందిన కొంతమంది గిరిజనులు రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడినట్టు తెలిసింది. అభివృాఎద్ధి లేదంటూ పాలకులు, అధికారులపై ఆగ్రహంతో ఉన్న పెదబయలు మండలానికి చెందిన తమలం, కోరజంగి తదితర గ్రామాల గిరిజనులు పోలింగ్ ప్రక్రియను బహిష్కరించినట్టు విశ్వసనీయ సమాచారం. నియోజకవర్గం పరిధిలోని ఆరు గిరిజన మండల కేంద్రాల్లో, ఆదివాసి గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. అయితే ఏడు గంటలకు ముందే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. కొన్నిచోట్ల కొంత ఆలస్యంగా పోలింగ్ మొదలు కావడంతో క్యూ లైన్ లలో ఉన్న కొంతమంది ఓటర్లు కొంత అసహనం వ్యక్తం చేశారు. ఈవీఎంల మొరాయింపు కారణంగా ఆలస్యంగా పోలింగ్ మొదలైన నేపథ్యంలో మొదటి రౌండ్లో పోలింగ్ నమోదు శాతం కొంత తక్కువగా కనిపించింది. ఆ తరువాత పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. పోలింగ్ సమయం ముగిసే నాటికి 55.85 శాతం ఓట్లు నమోదైనట్టు రిటర్నింగ్ అధికారి కార్యాలయం ప్రకటించింది. అయితే ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపారనేది అంచనాలకు అందని పరిస్థితి నియోజకవర్గంలో కనిపించింది. ఓటర్లు గుంభనంగా ఉండడంతో ఓటర్ల నాడి పట్టేందుకు జరిగిన ప్రయత్నాలకు చిరునవ్వే సమాధానం వస్తోంది. నిశ్శబ్ద ఓటింగ్, ఓటర్ల గుంభనం ఏ పార్టీకి సానుకూల పరిస్థితియో తెలియని విచిత్ర పరిస్థితి నెలకొంది. ఓటర్ల బదిలీ జరిగిందా! క్రాస్ ఓటింగ్ జరిగిందా! అనే కోణంలోనూ ఇక్కడ చర్చలు అప్పుడే మొదలయ్యాయి. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్కడక్కడ చెదురు ముదురు సంఘటనలు మినహా నియోజకవర్గంలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ తమ సిబ్బందితో కలిసి పలు ప్రాంతాలలోని పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ విధానాన్ని పర్యవేక్షించారు. ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా.రవిబాబు కొత్తభలుగుడ పోలింగ్ కేంద్రంలో, ఎన్డీఏ కూటమి అభ్యర్థి పాంగి.రాజారావు సీత గుంట పోలింగ్ స్టేషన్లో, దాబుగుడ పోలింగ్ కేంద్రంలో స్వతంత్ర అభ్యర్థి సివేరి.అబ్రహం, కొండవీధి పోలింగ్ స్టేషన్లో మాజీ మంత్రి కిడారి. శ్రావణ కుమార్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఎమ్మెల్యే శివకుమార్‌పై తిరుగబడ్డ ఓటర్లు

**● ఓటర్లు నిలదీశారన్న కోపంతో సహనం కోల్పోయిన వైసీపీ ఎమ్మెల్యే ● ఓటర్‌పై చేయి చేసుకున్న ఎమ్మెల్యే శివకుమార్ ● కేశినేని చిన్న టీంపై కంభంపాడులో దాడి**

తెనాలి: గుంటూరు జిల్లా తెనాలిలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలింగ్ కేంద్రంలోకి వచ్చిన ఎమ్మెల్యే శివకుమార్తో ఓటర్ల వాగ్వాదానికి దిగారు. సహనం కోల్పోయిన ఎమ్మెల్యే శివకుమార్ ఓ ఓటర్ చెంపపై కొట్టారు. దీంతో అక్కడ ఉన్న వాళ్లు కూడా ఎమ్మెల్యేపై తిరుగుబాటు చేశారు. దీన్ని గమనించిన ఎమ్మెల్యే అనుచరులు ఓటర్లను చితకబాదారు.ఎన్టీఆర్ జిల్లాలోని కంభంపాడు వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలింగ్ బూత్ల సందర్శనకు వెళ్లిన విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని(కేశినేని శివనాథ్) బృాఎందంపై వైసీపీ లీడర్లు దాడి చేశారు. ఆయన వస్తున్న కార్లపై రాళ్ల దాడి చేశారు.ముందస్తు ప్లాన్ ప్రకారమే వైసీపీ శ్రేణులు దాడులు చేస్తున్నారని పోలీసులు మాత్రం నిలువరించే ప్రయత్నం చేయడం లేదని కేశినేని చిన్ని ఆరోపించారు. ఓడిపోతున్నామని తెలిసి ప్రజల్లో మద్దతు లేదని గ్రహించే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. ప్రజలంతా ఓటు వేసేలా పోలీసులు అందరికీ సమాన అవకాశాలు కల్పించాలన్నారు. అక్కడ అభ్యర్థినే రాణించని వైసీపీ శ్రేణులు స్వేచ్ఛగా ఓటు వేసే ఛాన్స్ ఇస్తారా అని ప్రశ్నించారు. ఇలాంటివి ఎన్నికల సంఘం గమనించాలని విజ్ఞప్తి చేశారు.

# ఉండిలో గెలుపు నాదే

## కలవపూడి శివ



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన వేటుకూరి శివరామరాజు కలవపూడి శివ తన గెలువు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఉండి నియోజకవర్గంలో సోమవారం ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 20 ఏళ్ల క్రితం శివ స్వచ్ఛంద సంస్థ ద్వారా తాను సేవా కార్యక్రమాలు ప్రారంభించామని, ప్రజలకు సేవ చేసిన అనంతరం తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తనకు రాజకీయాలంటే తెలియదని సేవ చేయడమే తెలుసని తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజలకు సేవ మాత్రమే చేశానని, రాజకీయాలు చేయలేదని అన్నారు. తనకు పార్టీ టికెట్ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ గురించి ప్రజల్లోకి వెళ్లానని ప్రజల సూచనతోనే తాను ఉండి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశానన్నారు. ముందు నియోజకవర్గ ప్రజల ఆమోదంతోనే తాను కచ్చితంగా గెలుపొందుతానని అన్నారు. ప్రజాసేవయే పరమార్థమని తాను నమ్ముకున్న సిద్ధాంతమని ఈ సందర్భంగా కలవపూడి శివ స్పష్టం పేర్కొన్నారు. ముందు నియోజకవర్గంలో ప్రధానంగా రైతులు, రైతు కూలీలు, ఆక్వా రైతులు, నిరుపేదలు సమస్యలతో తలడిల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉండి నియోజకవర్గంలో ప్రజలకు సేవ చేస్తూ సర్వతో ముఖాభివృాఎద్ధి కృాఎషి చేయడమే తన జీవిత ఆశయమని కలవపూడి శివ స్పష్టం చేశారు.

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 30.06.2023 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 30.09.2023 and MSGB, SME Suvarna & EMI due up to 31.03.2024 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 25.05.2024 న ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**ALLUR:** 417800004, 417800013, 417800014, 417800019, 417800033, 417800056, 417800059, 417800062, 417800068, 417800075, 417800199, F217, F2894, F2902, F2924, F2929, F2940, F2951, F2985, F2994, F3012, F3013, F3015, F3021. **ATMAKUR:** 192500021, 192500023, 192500025, 192500033, 192500038, 192500042, 192500048, 192500049, 192500050, 192500054, 192500055, 192500069, 192500078, 192500081, 192500083, 192500091, 192500095, 192500100, 192500102, 192500109, 192500112, 192500113, 192500114, 192500115, 192500116, 192500120, 192500126, 192500128, 192500129, 192500140, 192500142, 192500143, 192500155, 192500156, 192500163, 192500171, 192500172, 192500176, 192500190, 192500195, 192500204, 192500211, 192500215, 192500217, 192500220, 192500224, 192500233, 192500241, 192500242, 192500499, 192500500, 192500501, 192500705, 192500706, 192500727, 192500729, 192500747, F26698, F26703, F26717, F26720, F26724, F26739, F26743, F26772, F26780, F26781, F26793, F26794, F26804, F26815, F26816, F26819, F26822, F26826, F26830, F26840, F26841, F26859, F26864, F26881, F26885, F26888, F26895, F26900, F26905, F26928, F26940, F26947, F26952, F26957, F26958, F26959, F26971, F26972, F26973, F26974, F26986, F26992, F26998, F27005, F27017, F27019, F27047. **BUCHIREDDYPALEM:** 170200001, 170200002, 170200011, 170200013, 170200014, 170200015, 170200016, 170200024, 170200025, 170200028, 170200032, 170200033, 170200035, 170200038, 170200040, 170200043, 170200047, 170200052, 170200053, 170200054, 170200055, 170200062, 170200064, 170200065, 170200067, 170200072, 170200091, 170200101, 170200205, 170200221, 170200256, 170200257, 170200280, F13815, F14363, F14370, F14386, F14397, F14402, F14413, F14423, F14428, F14438, F14445, F14446, F14454, F14460, F14463, F14471, F14472, F14476, F14482, F14488, F14494, F14498, F14509, F14514, F14518, F14520, F14524, F7875, F7917, F7973, F7977, F9425. **GUDUR:** 075800006, 075800010, 075800029, 075800030, 075800031, 075800032, 075800033, 075800046, 075800058, 075800059, 075800075, 075800076, 075800079, 075800080, 075800081, 075800084, 075800095, 075800096, 075800100, 075800114, 075800117, 075800118, 075800120, 075800121, 075800137, 075800141, 075800142, 075800143, 075800304, 075800306, 075800358, F17797, F17799, F17815, F17833, F17844, F17853, F17857, F17865, F17878, F17884, F17889, F17898, F17902, F17930, F17931, F17938, F17944, F17949, F17951, F17954, F17960, F17964, F17974, F17981, F17993, F17996, F18009, F18010, F18015, F18021. **KAVALI-GNT ROAD:** 292400012, 292400022, 292400025, 292400026, 292400032, 292400053, 292400064, 292400071, 292400072, 292400073, 292400076, 292400087, 292400088, 292400093, 292400110, 292400123, 292400204, 292400276, 292400282, 292400307, 292400309, 292400337, 292400338, 292 400339, 292400359, 292400365, 292400396, F11448, F11453, F11468, F11470, F11474, F11481, F11482, F11483, F11501, F11510, F11517, F11520, F11545, F11547, F11556, F11579, F11591, F11593, F11595, F11599, F11644, F11646, F11666, F11674, F11675, F11684. **KOTA-NELLORE: 332300003, 332300007, 332300018, 332300019, 332300020, 332300022,** 332300023, 332300033, 332300045, 332300052, 332300054, 332300058, 332300060, 332300061, 332300066, 332300067, 332300073, 332300083, 332300086, 332300090, 332300095, 332300096, 332300097, 332300100, 332300102, 332300105, 332300106, 332300107, 332300108, 332300111, 332300120, 332300126, 332300130, 332300134, 332300136, 332300142, 332300146, 332300148, 332300149, 332300154, 332300164, 332300168, 332300181, 332300195, 332300197, 332300431, 332300535, 332300564, 332300573, 332300600, 332300603, F19804, F19810, F19821, F19835, F19837, F19841, F19849, F19853, F19888, F19900, F19902, F19904, F19905, F19909, F19910, F19915, F19936, F19937, F19941, F19948, F19961, F19962, F19967, F19968, F19971, F19972, F19975, F19976, F19979, F19983, F19991, F19999, F20002, F20011, F20014, F20027, F20029, F20031, F20033, F20034, F20038, F20040, F20041, F20044, F20046, F20047, F20048, F20067, F20068, F20076, F20078, F20084, F20086, F20089, F20091, F20092, F20098, F20099, F20103, F20109, F20117, F20118, F20127. **KOVUR-NELLORE:** 414100001, 414100002, 414100007, 414100011, 414100026, 414100047, 414100049, 414100057, 414100059, 414100060, 414100068, 414100077, 414100078, 414100079, 414100080, 414100082, 414100088, 414100107, 414100237, 414100241, 414100273, 414100276, F3794, F3810, F3822, F3825, F3828, F3834, F3844, F3845, F3855, F3867, F3875, F3887, F3888, F3892, F3893, F3896, F3900, F3909, F3910, F3917, F3920, F3923, F3929, F3937, F3939, F3940, F3946, F3947, F3948, F3953, F3954, F3967, F3971, F3974, F3976, F3984, F3987. **MUTHUKUR-NELLORE:** 331600001, 331600005, 331600007, 331600011, 331600016, 331600017, 331600018, 331600019, 331600020, 331600021, 331600038, 331600042, 331600046, 331600064, 331600065, 331600077, 331600078, 331600090, 331600095, 331600196, 331600211, 331600218, 331600294, F10856, F10858, F10859, F10868, F10870, F10881, F10897, F10906, F10912, F10915, F10922, F10924, F10926, F10933, F10945, F10947, F10951, F10953, F10960, F10962, F10969, F10971, F10979, F10981, F10984, F10990, F11017, F8499. **NAIDUPETA:** 177200009, 177200012, 177200015, 177200018, 177200023, 177200025, 177200029, 177200030, 177200031, 177200033, 177200034, 177200036, 177200039, 177200041, 177200043, 177200044, 177200047, 177200051, 177200057, 177200063, 177200085, 177200088, 177200099, 177200101, 177200103, 177200105, 177200111, 177200117, 177200124, 177200126, 177200129, 177200131, 177200134, 177200136, 177200142, 177200143, 177200193, 177200333, 177200374, F15715, F15716, F15722, F15724, F15731, F15735, F15751, F15754, F15757, F15760, F15762, F15771, F15774, F15787, F15792, F15793, F15799, F15804, F15806, F15809, F15815, F15824, F15832, F15834, F15835, F15842, F15845, F15850, F15853, F15856, F15859, F15873, F15874, F15879, F15880, F15881, F15898, F15904, F15911, F15924, F15933, F15935, F15936, F15938, F15950, F15955, F15960, F15992, F15994, F16000, F16008, F16009, F16014, F16020, F16026, F16028, F16031. **NELLORE-GNT ROAD:** 166400023, 166400024, 166400035, 166400043, 166400045, 166400051, 166400084, 166400094, 166400095, 166400096, 166400107, 166400110, 166400113, 166400117, 166400118, 166400285, 166400334, F12771, F12772, F13417, F16575, F16583, F16592, F16618, F16623, F16634, F16656, F16658, F16662, F16684, F16699, F16704, F16720, F16732, F16735, F16740, F16744, F16754, F16759, F16764, F16769, F16774, F16791, F16792, F16794, F16798, F16801, F9547, F9706, F9847. **NELLORE-NETAJI NAGAR:** 372900005, 372900053, 372900054, 372900055, 372900064, 372900075, 372900096, 372900097, 372900099, 372900100, 372900102, 372900103, 372900104, 372900108, 372900114, 372900115, 372900116, 372900132, 372900142, 372900156, 372900169, 372900172, 372900181, 372900183, 372900184, 372900187, 372900347, 372900381, 372900392, 372900395, 372900441, 372900457, 372900458, 372900475, 372900495, F11020, F11736, F11847, F11875, F11876, F11886, F11891, F11900, F11916, F11919, F11922, F11945, F11971, F11986, F11987, F11996, F12013, F12033, F12035, F12037, F12041, F12043, F12048, F12052, F12063, F12065, F5634, F7666, F7677, F8388, F8793. **NELLORE-PODALAKUR:** 373100002, 373100004, 373100009, 373100011, 373100020, 373100022, 373100027, 373100028, 373100053, 373100068, 373100073, 373100089, 373100090, 373100101, 373100125, 373100130, 373100146, 373100150, 373100151, 373100314, 373100373, 373100375, 373100395, 373100410, 373100417, 373100423, 373100424, 373100477, F12593, F12594, F12596, F12611, F12612, F12615, F12631, F12638, F12656, F12658, F12661, F12662, F12671, F12672, F12690, F12691, F12699, F12705, F12706, F12747, F12760, F12766, F12771, F12775, F12787, F12788, F12796, F12802, F12805, F12809, F12817, F12825, F12831, F12832, F12836, F12839, F12847, F12848, F12849, F12850. **NELLORE-STONEHOUSEPET:** 373000005, 373000007, 373000018, 373000031, 373000058, 373000072, 373000079, 373000090, 373000091, 373000097, 373000103, 373000134, 373000139, 373000141, 373000160, 373000167, 373000366, 373000470, 373000492, F10289, F10933, F10936, F10981, F10993, F11063, F11201, F11352, F11422, F19778, F19806, F19824, F19828, F19833, F19847, F19879, F19880, F19882, F19887, F19889, F19907, F19918, F19936, F19971, F19972, F19976, F20006, F20007, F20009, F20013, F20016, F20024, F20028, F20038, F20039, F20042, F20057, F20069, F20082, F20099, F20101, F20102, F20112, F20122, F20123, F20125, F9745, F9940. **NELLORE:** 043700002, 043700015, 043700016, 043700017, 043700018, 043700023, 043700025, 043700031, 043700041, 043700042, 043700052, 043700058, 043700060, 043700061, 043700063, 043700073, 043700078, 043700094, 043700095, 043700106, 043700110, 043700112, 043700119, 043700123, 043700125, 043700130, 043700132, 043700134, 043700136, 043700143, 043700144, 043700146, 043700149, 043700157, 043700302, 043700414, F34305, F34398, F41818, F41820, F41836, F41848, F41857, F41862, F41873, F41874, F41875, F41878, F41886, F41890, F41898, F41905, F41910, F41911, F41923, F41927, F41929, F41936, F41941, F41942, F41949, F41950, F41954, F41955, F41973, F41981, F41982, F41987, F41992, F41996, F41997, F41998, F42006, F42007, F42009, F42010, F42016, F42017, F42021, F42036. **SULLURUPET-NELLORE:** 383200002, 383200005, 383200014, 383200016, 383200030, 383200033, 383200034, 383200035, 383200043, 383200047, 383200052, 383200058, 383200066, 383200068, 383200075, 383200078, 383200079, 383200080, 383200081, 383200082, 383200085, 383200088, 383200089, 383200091, 383200094, 383200098, 383200107, 383200113, 383200119, 383200120, 383200123, 383200126, 383200130, 383200134, 383200144, 383200145, 383200147, 383200148, 383200153, 383200156, 383200159, 383200315, 383200387, 383200388, 383200401, 383200402, 383200403, 383200418, F13283, F13294, F13302, F13313, F13314, F13317, F13325, F13335, F13347, F13348, F13353, F13359, F13364, F13384, F13398, F13403, F13405, F13406, F13408, F13410, F13416, F13417, F13419, F13447, F13448, F13449, F13465, F13478, F13479, F13486, F13488, F13489, F13502, F13505. **UDAYAGIRI-NELLORE:** 374800014, 374800052, 374800053, 374800059, 374800084, 374800085, 374800086, 374800090, 374800091, 374800092, 374800096, 374800112, 374800116, 374800117, 374800129, 374800130, 374800135, 374800136, 374800141, 374800144, 374800148, 374800149, 374800151, 374800155, 374800162, 374800167, 374800352, 374800353, 374800375, 374800387, 374800421, 374800437, 374800453, 374800472, 374800492, 374800501, 374800502, 374800508, 374800533, 374800537, 374800539, 374800543, F20460, F20462, F20463, F20482, F20485, F20508, F20509, F20510, F20516, F20520, F20533, F20540, F20551, F20552, F20562, F20567, F20568, F20569, F20576, F20598, F20600, F20611, F20619, F20626, F20629, F20637, F20641, F20643, F20649, F20656, F20663, F20665, F20669, F20673, F20679, F20684, F20687, F20713, F20716, F20732, F20750, F3012. **VENKATAGIRI-NELLORE:** 310800016, 310800017, 310800021, 310800028, 310800031, 310800035, 310800037, 310800044, 310800048, 310800049, 310800056, 310800057, 310800058, 310800059, 310800061, 310800063, 310800069, 310800079, 310800086, 310800087, 310800096, 310800099, 310800102, 310800110, 310800285, F10802, F10806, F10814, F10816, F10827, F10838, F10850, F10851, F10856, F10858, F10871, F10874, F10875, F10888, F10890, F10891, F10930, F10944, F10953, F6142.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 05.06.2024 ఉ.10.00 గం.లకు Muthoot FinCorp Ltd., First Floor, CCS Complex, 15-184, RR Street, Above Life Style Furniture, Nellore, Andhra Pradesh - 524002. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

సంపాదకీయం
editpage@suryaa.com

# మహిళా రైతుల తలరాతలు మారేనా?

2026 వ సంవత్సరాన్ని అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2024 మే నెల 2వ తేదీన ఆమోదించింది. అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరం 2026 అగ్రిఫుడ్ వ్యవస్థల్లో మహిళా రైతులు ఎదుర్కొంటున్న అడ్డంకులు సవాళ్లకు వ్యతిరేకంగా సమర్థవంతమైన విధానాలు చర్యలను అవలంబించడానికి, వ్యవసాయంలో లింగ సమానత్వం మరియు మహిళా సాధికారతకుఒక వేదికగా ఉపయోగపడనుంది. ఆహారాన్ని ఉత్పత్తి చేయడం, ప్రాసెస్ చేయడం, పంపిణీ చేయడం, వినియోగించడం లాంటి మొత్తం ప్రక్రియలను అగ్రిఫుడ్ సిస్టం లేదా వ్యవసాయ ఆహారవ్యవస్థ అని అంటారు. ఇందులో వ్యవసాయ కార్యకలాపాలు, ఆహార ఉత్పత్తి, సరఫరా గొలుసులు, ఆహార ఎంపికలను ప్రభావితం చేసే సామాజిక-ఆర్థిక కారకాలు ఉంటాయి. ఈ సందర్భంలో ప్రపంచం మరియు మనదేశంలో వ్యవసాయ ఆహారవ్యవస్థల గురించి పరిశీలిద్దాం. ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఎ.ఓ) ఆహార వ్యవసాయవ్యవస్థలో మహిళల స్థితి పేరుతో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా మహిళలకు, ప్రధానంగా 15-24 సంవత్సరాల వయస్సు గల యువతులకు అధిక జీవనోపాధిని కలిగిస్తుంది. ప్రపంచ వ్యవసాయ కార్మిక శక్తిలో మహిళలు 43% మంది ఉన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మహిళలు 60% నుండి 80% వరకు ఆహారాన్ని ఉత్పత్తి చేస్తున్నారు. మరో నివేదిక అన్ జస్ట్ క్లైమేట్ లో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలలో వాతావరణ మార్పు యొక్క అసమాన ప్రభావాన్ని తెలిపింది. దీర్ఘ-కాల సగటు ఉష్ణోగ్రతలలో కేవలం ఒక డిగ్రీ సెల్సియస్ పెరుగుదల పురుషనేతృత్వ కుటుంబాలతో పోల్చితే స్త్రీనేతృత్వ కుటుంబాల మొత్తం ఆదాయంలో 34% తగ్గుదలకు దారితీస్తుందని వెల్లడించింది. ఇక మనదేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం మహిళా ప్రధాన కార్మికులలో 55 శాతం వ్యవసాయ కార్మికులు, 24 శాతం సాగుదారులు. కేవలం 12.8 శాతం మాత్రమే మహిళా యాజమాన్య హక్కులు కలిగి ఉన్నారు. ఇది వ్యవసాయంలో లింగ అసమానతను ప్రతిబింబిస్తుంది. వార్షిక పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2022-23 ప్రకారం వ్యవసాయంలో అత్యధికంగా మహిళా కార్మికుల పంపిణీ 64.40 శాతంగా ఉంది. వీరిలో గ్రామీణ ప్రాంతాల్లో 76.20 శాతం, పట్టణ ప్రాంతాల్లో 11.70 గా నమోదైంది. విత్తనాలు నాటడం,కలుపు తీయడం, పంటకోత, గడ్డి కోత, పత్తి సేకరణ, విత్తనాలను వేరు చేయడం, నర్సరీ నిర్వహణ లాంటి వ్యవసాయ పనులతో పాటు పశువుల పాలు పితకడం, పాల ప్రాసెసింగ్, నెయ్యి తయారీ,పౌల్ట్రీ రంగాల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. సాగుదారులుగా, వ్యవస్థాపకులుగా మరియు కార్మికులుగా బహుళ పాత్రల్లో మహిళలు ఉన్నారు. వ్యవసాయంలో మహిళలకు సాధికారత కల్పించడం వల్ల మహిళలకే కాకుండా సమాజానికి, ఆర్థిక వ్యవస్థలుకు, పర్యావరణంనకు ప్రయోజనాలు ఉంటాయి. ఆహార భద్రత పెరుగుతుంది. మహిళలకు వనరుల శిక్షణ అందుబాటులో ఉన్నప్పుడు వ్యవసాయ ఉత్పాదకతను 20% వరకు పెంచవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆహార భద్రత మెరుగుపడుతుంది. వ్యక్తిగతంగానే కాకుండా వారి కుటుంబాలకు ఆదాయం ఆర్థిక అవకాశాలు పెరుగుతాయి. ఇది పేదరికాన్ని తగ్గించడానికి వారు శ్రేయస్సును మెరుగుపరచడానికి దోహదపడుతుంది. వారి కుటుంబానికి మెరుగైన పోషకాహారాన్ని అందిస్తుంది. పురుషులకంటే పర్యావరణాన్ని ఎక్కువగా రక్షించగలరు. స్త్రీలు వ్యవసాయ ఆధారిత జీవనోపాధికి సంబంధించి వారి ప్రయోజనాలను మరింత పెంచుకోవడానికి నిర్దిష్ట వ్యూహాలను అనుసరిస్తారు. కార్మికుల నుండి ఆవిష్కర్తలు, నిర్వాహకులుగా మారుతారు. ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రతను నిర్ధారించడంలో, స్థానిక వ్యవసాయ జీవవైవిధ్యాన్ని సంరక్షించడంలో మహిళలకు నిర్ణయాత్మక పాత్ర ఉందని అనుభావిక ఆధారాలు ఉన్నాయి. రోజువారీ గృహ అవసరాలను తీర్చడానికి వివిధ సహజ వనరుల సమగ్ర నిర్వహణ వినియోగానికి గ్రామీణ మహిళలు బాధ్యతవహిస్తారు. మహిళా సాధికారత మహిళల సంక్షేమానికి అవసరం. వ్యవసాయోత్పత్తి, ఆహార భద్రత, ఆహారం, పిల్లల పోషణపై సానుకూల ప్రభావం చూపుతుంది.

భూమి,పశువుల యాజమాన్యం, సమాన వేతనం, నిర్ణయం తీసుకునే సంస్థలలో భాగస్వామ్యం, ఆర్థిక సేవల అందుబాటు విషయంలో వారు గణనీయమైన వివక్షను ఎదుర్కొంటున్నారు. ఒకే పరిమాణంలో స్త్రీ-పురుషులు నిర్వహించే పొలాల మధ్య భూఉత్పాదకతలో లింగ వ్యత్యాసం 24 శాతం ఉంది. మహిళలు పురుషులు సంపాదించే దానికంటే 20 శాతం తక్కువ సంపాదిస్తున్నారు. తక్కువ మరియు మధ్య-ఆదాయ దేశాల మహిళలకు 2017 లో 25 శాతంగా ఉన్న ఇంటర్నెట్ అందుబాటు 2021 వచ్చేసరికి 16 శాతానికి పడిపోయింది. బ్యాంకింగ్ అందుబాటులో లింగ వ్యత్యాసం 9 శాతం నుండి 6 శాతానికి పడిపోయింది. ఆహార అభద్రతలో అంతరం 2019లో 1.7 శాతం పాయింట్ల నుండి 2021 నాటికి 4.3 శాతానికి పెరిగింది. సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్ ఇండికేటర్ 5.ఎ.1పై నివేదించే 46 దేశాలలో 40 దేశాల్లోని మహిళల కంటే పురుషులకు వ్యవసాయ భూమిపై ఎక్కువ యాజమాన్యం హక్కులు ఉన్నాయి. గత ఇరవై ఏళ్లలో చాలా ప్రాంతాలలో వ్యవసాయంలో మహిళల వాటా తగ్గుతోంది. కొన్ని ప్రదేశాలలో స్త్రీలకు పనిగంటలు ఎక్కువ. మనదేశంలో భూ యాజమాన్య హక్కులు పురుషులతో పోల్చితే స్త్రీలకు తక్కువ. పశు యాజమాన్యంలో కూడా లింగ వివక్షత ఉంది. మహిళల పని పరిస్థితులు పురుషుల కంటే అధ్వాన్నంగా ఉన్నాయి. ఎక్కువ శాతం మహిళలు స్వంతంగా భూములు, వనరులును కలిగి లేరు. గ్రామీణ మహిళలలో తక్కువ అక్షరాస్యత కారణాన వారికి వ్యవసాయంలో వారికి ఆధునిక సాంకేతికలుపై అవగాహన కొరవడుతోంది. శిక్షణా కార్యక్రమాలకు గైర్హాజరు అవుతున్నారు. లింగ వివక్ష వలన మహిళల భాగస్వామ్యం తక్కువగా ఉంది. సకాలంలో రుణాన్ని, పండించిన ఉత్పత్తులకు సరసమైన ధరలు పొందలేక పోతున్నారు. కొన్ని కుటుంబాలలో ఇంకా లింగ వివక్షత కొనసాగుతుంది. స్త్రీలు వేతనం పొందని గృహ పనులలోనే ఉంటున్నారు. వ్యవసాయ కార్మికులుగా పురుషులకంటే స్త్రీలకు తక్కువ వేతనం చెల్లిస్తున్నారు.వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడానికి మహిళా రైతుల హక్కులు కీలకం. భూమి, రుణం, నీరు, విత్తనాలు మార్కెట్ల వంటి వనరులు పొందడంలో మహిళలకు ప్రాధాన్యత కల్పించాలి. మహిళా రైతులుకు సాంకేతికత శిక్షణ అవసరం. ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తే ఇంటి నుండే శిక్షణ పొందే అవకాశం ఉంటుంది. ఉత్పత్తులకు కావలసిన వనలురులును పొందడానికి అంతర్జాల సౌకర్యం ఉపయోగపడుతుంది. నిర్బంధ సామాజిక నిబంధనలను మార్చడానికి లింగ-పరివర్తన విధానాలు ఖర్చుతో కూడుకున్నవి. అయితే అధిక రాబడిని కలిగి ఉంటాయి. లింగ-పరివర్తన విధానాలను అమలు చేయడానికి మార్గాలను అభివృద్ధి చేయడంపై మరింత కృషి అవసరం. ఆహార భద్రత పోషకాహార ఫలితాలను పెంచడానికి అగ్రిఫుడ్ వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి వ్యవసాయ విస్తరణకు మహిళల ప్రాప్యతను మెరుగుపరచడం చాలా ముఖ్యం. వ్యవసాయ ఉత్పాదకతలో లింగ అంతరాన్ని, అగ్రిఫుడ్-సిస్టమ్ ఉపాధిలో వేతన అంతరాన్ని తొలగిస్తే ప్రపంచ స్థూల దేశీయోత్పత్తి 1 శాతం లేదా దాదాపు 1 ట్రిలియన్ అమెరికన్ డాలర్లు పెరుగుతుంది. ఇది ప్రపంచ ఆహార అభద్రతను సుమారు 2 శాతం తగ్గించి ఆహార అసురక్షిత వ్యక్తుల సంఖ్యను 45 మిలియన్ల మేర తగ్గిస్తుంది.

# నేతన్యాహు రక్త దాహం తీరేదెపుడు?

- గాజాలో మంటగలుస్తున్న మానవీయ పరిస్థితులు
- యుద్ధం దీర్ఘకాలం పాటు కొనసాగుతుందా?
- కొనసాగుతున్న అమానవీయ మారణహోమం
- ఇజ్రాయిల్‌పై ఎర్ర సముద్ర వేదికగా హతీస్ ఆవేశ దాడులు
- చమురు రవాణాకు దగ్గరి దారైన సుయజ్ కెనాల్ మార్గాలకు ఆటంకాలు

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037



పాలస్తీనాలోని ప్రముఖ నగరం గాజాలో మానవీయ పరిస్థితులు మంటగలుస్తున్నాయని, రంజాన్ పండుగ నేపథ్యంలో సత్వరమే బేషరతుగా ఇజ్రాయిల్ సైనిక దాడులను/కాల్పులను ఆపాలని, హమాస్ చేపట్టిన బందీలను వెంటనే విడుదల చేయాలని 25 మార్చి 2024న తొలిసారి యూఎస్ గైర్హాజర్ అయినా ఐక్యరాజ్యసమితి భద్రతామండలి ఏకాభిప్రాయానికి వచ్చి ప్రకటన చేయడం ఆహ్వానించదగిన పరిణామం. ఐరాస భద్రతామండలి ఆలస్యంగానైనా ఇటీవల తీసుకున్న తీర్మానం ప్రకారం గాజా నగరవాసులకు మానవీయ సహాయం సత్వరమే అందించాలని నిర్ణయించడం కూడా ముదావహంగా ఉన్నది. యూఎన్ భద్రతామండలి తీర్మానం సూచన మాత్రమే అని, వెంటనే కాల్పుల విరమణ అమలు కావడం ఆయా దేశాల మీద మాత్రమే ఆధారపడుతుందని యూఎస్ తెలుపడం కొంత కలవరానికి కారణం అవుతున్నది. ఇజ్రాయిల్, హమాస్ల మధ్య విభేదాలు మరిచి కాల్పుల విరమణను అమలు పరచాలని, మానవీయత మంటగలిసే యుద్ధాలు శాశ్వత పరిష్కారాలు కావని ఇరుపక్షాలు గుణపాఠం నేర్చుకోవాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వేల మంది పాలస్తీనియన్ల ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని వలసలు వెళ్లడం, పిల్లలు కూడా తుది శ్వాస విడవడం హృదయవిదారకంగా ఉండడం చూస్తున్నాం. 07 అక్టోబర్ 2023న హమాస్ ఆకస్మికంగా దక్షిణ ఇజ్రాయిల్ ఆవాసాలపై చేసిన దాడుల్లో 1,200 మంది మరణించగా, 240 మంది బందీలుగా హమాస్ చేతుల్లో పట్టుబడ్డారు. మానవీయ సేవల్లో భాగంగా పోలియో, టిబి, మీసిల్స్, హెపటైటిస్ లాంటి ప్రమాదకర వ్యాధుల కట్టడికి యూనిసెఫ్ ద్వారా 6 లక్షలకు పైగా డోసుల టీకాలు గాజా నగర పిల్లల నిమిత్తం అందించబడ్డాయి. వీటితో పాటు దాదావు వేయి ట్రక్కులకు పైగా ఆహారం, నీరు, ఔషధాలు, గుడార సామాగ్రి కూడా అందించబడుతున్నది. గాజాలో నేడు స్మశాన వాతావరణం కనిపిస్తున్నది. ఆహారం, సురక్షిత తాగునీరు, కనీస ఔషధాలు కరువైనాయి. ఇంత జరిగినా హమాస్ను తుదముట్టించే వరకు ఈ యుద్ధం 2024లో కూడా సుదీర్ఘకాలం పాటు కొనసాగుతుందని ఇజ్రాయిల్ మిలిటరీ అధికారులు తెలుపడం ప్రమాద హెచ్చరికగా తీసుకోవాలి. ఈ యుద్ధంతో గాజా నగరంలో 85 శాతం జనాభాకు (మొత్తం జనాభా 23 లక్షలు) పైగా ప్రజలు తమ ఇండ్లను కోల్పోయి వలసలు వెళ్లడి జరిగింది. ఇప్పటి వరకు 34,568 మందికి పైగా పాలస్తీనియన్లు, అందులో 13,000 మంది పిల్లలు ప్రాణాలు కోల్పోవడంతో పాటు 77,650లకు పైగా మంది పౌరులు గాయపడడం నమోదైంది. గత నవంబర్లో జరిగి తాత్కాలిక ఒప్పందం ప్రకారం కొద్ది మంది ఇజ్రాయిల్కు చెందిన బందీలను హమాస్ విడుదల చేయడం, ఇజ్రాయిల్ కాల్పుల్లో 30కి పైగా బందీలు చనిపోవడం కూడా జరిగిపోయింది. చనిపోయిన వారిలో సైనికులతో పాటు సాధారణ అమాయక పౌరులు/పిల్లలు కూడా ఉండడం యుద్ధ నీతి నియమాల ఉల్లంఘణ కిందికి వస్తుందని కూడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గాజా ప్రజలు, పిల్లలు ఆకలి కేకలు వేయడం, కనీస అవసరాలకు అర్రులు చాచడం చూస్తున్నాం. గాజాలో నిత్యావసర సరుకుల ధరలు చుక్కలను అంటుతుంటున్నాయి. ఇజ్రాయిల్ విచక్షణారహితంగా పౌర ఆవాసాలపై కావాలనే దాడులు చేయడంతో యుద్ధ నీతి తుంగలో తొక్కినట్లు అయ్యింది. ఇజ్రాయిల్ ఏరియల్ బాంబులు, డంబ్ బాంబులు నగరాలపై లక్ష్యంగా ప్రయోగిస్తుండడంతో సాధారణ పౌరులు, పిల్లలు చనిపోవడం లేదా గాయపడడంతో పాటు ఇండ్లు నేలమట్టం కావడం అమానవీయంగా తోస్తున్నది.యెమెన్కు చెందిన ఇరానీ-బ్యాక్డ్ హతీస్ సంస్థ గత నవంబర్ 2023 నుంచి పాలస్తీనా ఇస్లామిక్ హమాస్ సంస్థకు సంఘీభావంగా ఎర్ర సముద్రం మీదుగా ఇజ్రాయిల్తో పోరు చేస్తున్నది. దీనితో భారత్ లాంటి దేశాలకు ముడి చమురు రవాణాకు దగ్గరి దారైన సుయజ్ కెనాల్ మార్గాలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ప్రత్యామ్నాయ కేప్ ఆఫ్ గుడ్ హోప్ మార్గంలో ముడి చమురు రవాణాకు దూరాలు పెరిగి భారత్, యూరోప్ దేశాలపై రవాణా ఖర్చుల ఆర్థిక భారం అధికం అవుతున్నది. గాజాలో జరుగుతున్న మారణహోమానికి ఇజ్రాయిల్ చరమగీతం పాడాలని, సత్వరమే బేషరతుగా ఇరుపక్షాలు కాల్పుల విరమణకు అంగీకరించి గాజా ముస్లిమ్ సమాజం ఆనందంగా రంజాన్ పర్వదిన వేడుకలు జరుపుకోవాలని ప్రపంచ మానవాళి ఆశపడుతున్నది. ఇప్పటికైనా ఇజ్రాయిల్ ప్రధానమంత్రి నేతన్యాహూ మానవత్వ కోణంలో యుద్ధాన్ని ఆపాలని కోరుకుందాం.

# తలబొప్పికట్టిస్తున్న రాజ్యాంగ సవరణ

- అంబేద్కర్ ఆలోచనలతో ఢీకొంటారా
- రాజకీయ పార్టీలకు అతి పెద్ద సవాలు
- కేంద్ర మంత్రుల భిన్న ప్రకటనలు
- జాతి అంతటా అయోమయం

సి హెచ్ రమణా చారి,
9989863039




రాజ్యాంగాన్ని మార్చడం అనే అంశం కొంతకాలంగా వార్తలలో నలుగుతుంది. పార్లమెంటు ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ఈ వార్త మరింత వేడిని పెంచిందనే చెప్పాలి. దీనితో ముడిపడి ఉన్న రిజర్వేషన్ల రద్దు తేనే తుట్టెను మళ్లీ కుదిపినట్టయింది .రాజ్యాంగాన్ని మారుస్తాం!అన్న ప్రచారంతోనే ఈ సమస్యకు బీజం పడింది. ఎస్సీ., ఎస్టీ., బీసీ., ఓ బి సి. తదితర వర్గాలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రమాదంలో పడుతుందనే భావన ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. ఒక్కమాటలో చెప్పాలంటే రాజ్యాంగాన్ని మార్చడం అంటే,డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలతో ఢీకొట్టడమే కాగలదు. ఇది అంత ఆశా మాషీ వ్యవహారం కాదు. ప్రస్తుతం రాజకీయ పార్టీల ముందున్న అతి పెద్ద సవాలు .పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఈ అంశంపై, రాజకీయ పార్టీలు తమ వైఖరిని తక్షణం స్పష్టం చేయాల్సిన పరిస్థితి అనివార్యమైంది. రాజ్యాంగం రద్దు విషయం కీలకమైనందున ఈ సమస్య జాతీయప్రాధాన్యతను సంతరించుకున్నది . ఈ విషయంపై కేంద్రంలో అధికారంలో ఉన్న . . . పార్టీ అధినాయకత్వం రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని, రాజ్యాంగాన్ని మార్చమని ప్రకటిస్తుంటే, క్రింది స్థాయి మంత్రులు, వివిధ పదవుల్లో ఉన్నవారు రాజ్యాంగాన్ని మారుస్తాం, రిజర్వేషన్లు తొలగిస్తాం అంటున్నారు. వీరిలో మరికొంతమంది ముస్లింలకు ఇచ్చిన రిజర్వేషన్ మాత్రమే తొలగిస్తామని అంటున్నారు. కర్ణాటకలో ముస్లింలు రిజర్వేషన్లు తగ్గించి , దాని లింగాయత్ లకు కేటాయించిన విషయం మరువరాదు. మతం, కులం, రిజర్వేషన్ల అంశం దేశంలోని వివిధ ప్రాంతాలలో ( రాష్ట్రాల్లో) పరిస్థితులకు వేరువేరుగా ఉన్నాయి. ఒకే విధమైన నిదానంతో సమస్యలను పరిష్కరించడం సాధ్యం కాదు. జమ్మూ కాశ్మీర్, తమిళనాడు, కేరళ, తెలుగు రాష్ట్రాలు ఇలా ఒక్కో రాష్ట్రంలో ఈ సమస్య ఒక్కో విధంగా ఉంది. అందుకనే దేశవ్యాప్త ఎన్నికలకు, జాతీయ పార్టీలకు ఒకే నినాదం అన్నది జటిలంగా మారింది.కీలకాంశం ఏమంటే ? దేశంలో ప్రైవేటీకరణ,కార్పొరేటీకరణ పెద్ద ఎత్తున జరుగుతుండటంతో,రిజర్వేషన్ల అమలు సమస్య చర్చకే రాని పరిస్థితి ఏర్పడింది .రాజ్యాంగంలో కల్పించబడిన అవకాశాలు సరిగా అమలు కావడం లేదని బహుజనులు, దళిత ఆదివాసీలు, మైనారిటీలు ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వ రంగంబలహీనపడితే, రాజ్యాంగ సవరణ లేకుండానే ఆటోమేటిగ్గా రిజర్వేషన్లు రద్దయిపోతాయి.కానీ,ఈ మౌలికాంశం పెద్దగా చర్చకు రాకపోవడం శోచనీయం . సాంకేతికత, వృత్తి నైపుణ్యత ప్రధానంగా ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతున్నాయి . ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరమవుతుండగా, అంతంత మాత్రం గా మిగిలిన సంస్థలలో ఉన్న ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఏపాటివి? జనాభా దామాషా ప్రకారం విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు లభించడం లేదు. సమాజంలో పెరుగుతున్న హింస హెచ్చుమీరి, సామాన్య ప్రజల జీవించే హక్కు మృగ్యమై కేవలం పుస్తకాలలో నిద్రాణమై ఉన్నదన్న విషయం విదితమే. అందుకే ఇది అన్ని రాజకీయ పార్టీలకు చాలా చిక్కు సమస్య. అంత తేలిగ్గా అర్థం అయ్యేది కాదు. ఈ సమస్యను ప్రధాన ఎజెండాగా, నినాదంగా మార్చి, ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రతిపక్ష రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి . ఒకవేళ పాలక పార్టీలు ప్రజల మౌలిక సమస్యలను చర్చించకుండా, మరుగున పెట్టేందుకు రాజకీయ పార్టీలు ఉద్దేశపూర్వకంగా రాజ్యాంగ రద్దు, రిజర్వేషన్ల రద్దు అంశాలను తెరపైకి తెచ్చారా? అన్న అనుమానాలు కూడా బహుళంగానే వినిపిస్తున్నాయి. ఈ విషయాల పట్ల బుద్ధి జీవుల పాత్ర నామమాత్రంగానే కనబడుతున్నది. భారతదేశంలో రాజ్యాంగ రద్దు, రిజర్వేషన్ల రద్దు సమస్య అంత ఆషామాషీగా జరిగేది కాదు.రాజ్యాంగాన్ని మార్చాలంటే ప్రాథమికంగా పార్లమెంటులో రెండింట మూడు వంతుల సభ్యుల ఆమోదం పొందాలి. కొన్ని సందర్భాలలో పార్లమెంటు,అసెంబ్లీ లు రెండింటిలో ఆమోదం పొందాల్సి వస్తుంది. ఇలా ఎన్నో విధానపరమైన సమస్యలు ఉంటాయి. ఇదేమీ అంత తేలికగా పరిష్కారం అయ్యే అల్లాటప్పా వ్యవహారం కాదు. అందుకేనేమో . . . పార్టీ తన బలగాన్ని పెంచుకునేందుకు , పార్లమెంట్ ఎన్నికలలో 400 స్థానాల్లో గెలిపించాలని కోరుతుందనే అనుమానం బలపడుతుంది.ఆర్.ఎస్. ఎస్ . ప్రముఖ సదాశివరావు గోల్వాల్కర్ తన పుస్తకం రాస్తూ అధికారం చేజిక్కించుకోగానే మొదటగా చేయవలసింది ప్రభుత్వ ఆస్తులు, భూమి, అడవి సంపద అంతా ఇద్దరూ లేక ముగ్గురు విశ్వసనీయ సంపన్నులకు స్వాధీన పరచాలి.అప్పుడు ఏడు తరాల వరకు అధికారం మన వద్దే ఉంటుంది అన్నారు. ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతంగా, ఏర్పడి నడుస్తున్న బి జె పి కేంద్రంలో అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత సరిగ్గా ఇదే కార్యచరణ కొనసాగుతుండడం అందరి దృష్టిలో ఉన్నది. జాతి సంపదంతా ఆదాని, అంబానీ లకే దోచిపెడుతున్నారనే అపవాదు బిజెపి ఇప్పటికే మూట కట్టుకుంది. అందువల్లనే రాజ్యాంగం మార్పు,రిజర్వేషన్ రద్దు విషయంలో బిజెపి ద్వంద వైఖరి కారణంగా,మెజారిటీ ప్రజలు ఆ పార్టీని విశ్వసించడం లేదు. ఈ నినాదం ప్రజలలోకి ప్రబలంగా వెళితే ఈసారి జరిగే పార్లమెంటు ఎన్నికలలో బీజేపీ కి అధికారం దక్కించుకోవడం అంత సులభం కాదు.

# నాయకుల తిట్ల పురాణం ప్రజాస్వామ్య వ్యవస్థలో సమంజసమేనా?

- ప్రతిపక్షం లేకుండా నిర్వీర్యం చేసేలా అధికార పార్టీ నాయకులు ఎత్తులు
- కుల, మతాలకు అతీతంగా ప్రవర్తిస్తామని ప్రమాణం
- కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రతిపక్ష నాయకులు మాటలు, చేష్టలువిచిత్రం
- ప్రజల సమస్యల్ని గాలికి వదిలి వ్యక్తిగత దూషణలు
- ప్రతిపక్ష నాయకుల నియోజకవర్గాలకు నిధుల కేటాయింపులో సవతి ప్రేమ

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్,
9290826988



ప్రజాస్వామ్య పాలనలో మంత్రులకు ఉన్నత స్థానం ఉంది. శాసనసభ, పార్లమెంటు సమావేశాల్లో మంత్రులు చేసిన శాసనాలు చట్టాలుగా రూపొందుతాయి.ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి శాసనసభ, పార్లమెంటు ఎన్నికలు నిర్వహించి అందులో గెలిచిన వారికి ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమకు నమ్మకం కలిగిన వారిని, వారి వారి అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వారికి మంత్రి పదవులు కేటాయిస్తారు.గత కొంత కాలంగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రతిపక్ష నాయకులు మాటలు, చేష్టలు విచిత్రం గా ఉంటున్నాయి. చిన్న పిల్లల మాదిరిగా, వీధి రౌడీల మాదిరిగా సమావేశాల్లో, బజారులలో, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ముందే దద్దమ్మ,చేతికానివాడు, వెధవ, అవినీతి పరుడు, దొంగ, సన్యాసి మోసగాడు,సైకో,పిచ్చోడు , బట్టలు ఊడదీసి కొడతాం ఇంకా ప్రజాస్వామ్యం లో మాట్లాడలేని పదజాలం వాడటం, సవాల్ లు చేయడం చూసిన ప్రేక్షకులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. అధికార, ప్రతిపక్ష నాయకులు ప్రజలకు ఏ విధంగా ఆదుకోవాలి. ఏ రకమైన పథకాలు ప్రవేశపెట్టాలి.ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆలోచించాలి కాని మన కేంద్ర, రాష్ట్ర మంత్రులు ప్రజల సమస్యల్ని గాలికి వదిలి వ్యక్తిగత దూషణలు చేసుకుంటున్నారు. శాసనసభ పార్లమెంటు సభ్యులు మంత్రులు ప్రతిపక్ష నాయకులు ఈ విధంగా మాట్లాడితే, ప్రవర్తిస్తే తాము తక్కువ తిన్నమా ? అని పార్టీ నాయకులు అదే విధంగా ప్రవర్తిస్తున్నారు.మాట్లాడుతున్నారు.శాసనసభ, పార్లమెంటు సభ్యులుగా గెలవగానే ప్రమాణం చేస్తూ కుల, మతాలకు అతీతంగా ప్రవర్తిస్తామని ప్రమాణం చేస్తారు. వారు మాత్రం నిజ జీవితంలో కులాల పరంగా, మతాల పరంగా జనాలను విడదీసి రాజకీయం చేస్తున్నారు. కులాల కొట్లాటలు, మతాల మారణహోమాలకు ఆజ్యం పోస్తున్నారు.దాడులకు పాల్పడుతున్నారు. ఎన్నికలలో డబ్బులు, మద్యం, రౌడీయిజం తో గెలుస్తున్నారు.విద్యావంతులైన యువకులు రాజకీయాలలోకి వచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మనదేశ ప్రజాస్వామ్యం ప్రపంచానికి ఆదర్శం. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, శాసనసభ పార్లమెంటు సభ్యులు, ప్రతిపక్ష నాయకులు, మిగితా నాయకులు ప్రజలుకు నచ్చే విధంగా మాట్లాడాలని లేకపోతే వారి పదవీ కాలం ముగియకముందే వారి సభ్యత్వం రద్దు అయ్యేలా చట్టాలు తేవాలి. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత అధికార, ప్రతి పక్షాలపై కాకుండా ప్రజలపైనా ఉంది. చదువుకున్న యువకులు అందరిని జాగృతం చేయాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉంది.అధికార, ప్రతిపక్ష పార్టీ నేతలు విమర్శించుకోవడంలో తప్పు లేదు. కాని ఆ విమర్శలు వారి స్థాయికి తగినట్లుగా ఉండాలి. హుందాగా విమర్శించుకోవాలి.ఎన్నికలలో పార్టీల సిద్ధాంతాలు, విధానాలు, ఆదర్శాలు, లక్ష్యాలు, గెలిచిన తరువాత ప్రజలకు ఏ విధంగా సేవ చేస్తారనే విషయం ను చెప్పకుండా తమ ప్రత్యర్థులను వ్యక్తులను టార్గెట్ చేసి మాట్లాడుతున్నారు. ప్రతి నాయకుడు తమకు ప్రత్యర్థులే లేరు నాకు పోటే లేదు అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు.ఎన్నికలలో పోటీ చేయడం, ఎన్నికల్లో గెలవడానికి లక్షలు,కోట్లలో ఖర్చు పెడ్తూ సామాన్యులకు ఎన్నికల్లో పోటీ చేయడానికి అందని ద్రాక్ష లా మారుస్తున్నారు.గతంలో పార్లమెంటు, శాసన సభ, శాసన మండలి లలో బలమైన, తెలివి తేటలు గలిగిన విద్యావంతులైన,సమాజసేవకులైన వారు ప్రతిపక్ష నాయకులుగా ఉండాలని కోరుకునే వారు.ప్రతిపక్ష నాయకులు ఏమి మాట్లాడిన వినడం, ప్రతిపక్ష నాయకులు చేసిన సుచనలు, సలహాలు పాటించడం అమలుచేయడం చేసేవారు.ప్రతిపక్ష నాయకులు సూచనలు, సలహాలు ఇస్తే అభిప్రాయాలు తెలియజేస్తే అభినందించేవారు. ఒక్కసారి ఎన్నికలు జరిగితే ఐదు సంవత్సరాల వరకు తిరిగి ఎన్నికలు రావాలని కోరుకునేవారు కాదు.ఎన్నికలలో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం గా భావించే వారు.కాని ఇటీవల అధికార పార్టీ నాయకులు ప్రతిపక్షం లేకుండా ఎత్తులు పై ఎత్తులు వేస్తున్నారు.వ్యక్తిగతమైన వ్యాపారాలపై దాడులు దౌర్జన్యాలు చేయడం చేసేవారు.ప్రతిపక్ష నాయకులను అధికార పక్షం లో చేర్చుకోవడం ప్రతిపక్షం లేకుండా చేయడమే తమ ఎత్తుగడ గా భావిస్తున్నారు.అధికార పార్టీ నాయకులు నియోజకవర్గాలలో అభివృద్ధి పనులకు నిధులను కేటాయిస్తూ ప్రతిపక్ష నాయకుల నియోజకవర్గాలకు నిధులను కేటాయించడంలో సవతి తల్లి ప్రేమను చూపుతున్నారని బహిరంగంగా విమర్శిస్తున్నారు.గత ప్రభుత్వాలు నడిచిన దారిలోనే తాము నడుస్తామనే రీతిలో అధికార పార్టీ నాయకులు ప్రవర్తిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు అధికార పార్టీ మూడు నెలలు, ఆరునెలలు, సంవత్సరంలో అధికార పార్టీ కూలిపోతుందని తిరిగి తామే అధికారంలోకి వస్తున్నామని పగటి కలలు కంటున్నారు.అధికార పక్షం నుండి ప్రతిపక్షం లోకి రావడానికి కారణాలు అన్వేషించకుండా తప్పంతా ప్రజలదేనంటు ప్రజలపై విరుచుకుపడే నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవడం ముఖ్యం.ప్రజలంటే ఒక కులమో,ఒక మతమో,ఒక ప్రాంతమో, ఒక వర్గమో అన్నట్లు ప్రవర్తించడం వల్ల అవసరమొచ్చినప్పుడు కర్రు కాల్చి వాత పెడతారనే విషయాన్ని గ్రహించలేక పోతున్నారు.ప్రముఖ ప్రజాకవి కాళోజి గారు సమయం కోసం బుసకొడుతూ ఉండాలికాలంబు రాగానే కసి తీరా కలవాలి.అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వం లో భాగంగానే పరిగణించకుండా రైతుల ఓట్లతో గెలుస్తామనుకోవడం, ఉచితంగా మహిళలకు రాయితీలు, ప్రోత్సాహకాలు ఇచ్చిమని వారి ఓట్లతో గెలుస్తామని పగటి కలలు కంటున్న నాయకులకు ఎన్నికల ఫలితాలు తెలియజేస్తాయి.ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వం చేసే ప్రతి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తారు.ప్రభుత్వ ఉద్యోగులను పట్టిచ్చుకోని ప్రభుత్వం ఇప్పటి వరకు మనుగడ పురోగతిని సాధించలేదు.నేటి నాయకులు గతంలో ఉన్న నాయకులను ఆదర్శం గా తీసుకొని భవిష్యతుతరాలకు ఆదర్శం గా నిలవాలి.

# దాడులు చేసిన అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించాలి

2019 లో వై.యస్.ఆర్.సి.పి. ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగిన అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీల తరపున అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా వై.యస్.ఆర్.సి.పి. నాయకులు దాడులు చేసారు. నామినేషన్ పత్రాలు లాక్కున్నారు. అలా స్థానిక సంస్థలను 99% వాళ్ళే దక్కించుకున్నారు. గడిచిన 5 సం॥లు వై.యస్.ఆర్.సి.పి. పాలనలో విధ్వంసం, దాడులు అరాచకాలు షరా మామూలే అనే విధంగా సాగాయి. చివరకు ఇప్పుడు జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కూడా మొత్తం ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల కమిషన్ ఆధీనంలో ఉన్నప్పటికీ పోలింగ్ సందర్భంగా జరిగిన దాడులను చూస్తే ఏమనాలో అర్థం కావడం లేదు. తెనాలిలో ఏకంగా ఆ పార్టీ ఎమ్మెల్యే ఒక ఓటర్ మీద దాడి చేసారు. నరసరావుపేట ఎం.పి. టి.డి.పి. అభ్యర్థి, మాచర్ల, గురజాల టి.డి.పి. అభ్యర్థుల వాహనాల మీద వై.యస్.ఆర్.సి.పి. మూకలు దాడులు చేసాయి. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గంలో బి.జె.పి, జనసేన, టి.డి.పి.ఏజెంట్లను కిడ్నాప్ చేసారు. పుంగనూరు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచక ముఠాలు యధాతథంగా కొన్నిచోట్ల టి.డి.పి. శ్రేణుల మీద దాడులు చేశాయి. కడప పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా కొన్నిచోట్ల టి.డి.పి. ఓటర్లను వై.యస్.ఆర్.సి.పి. మూకలు భయాందోళనకు గురి చేశాయి. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం వై.యస్.ఆర్.సి.పి. సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి స్వగ్రామం అయిన నల్లసింగయ్య గారి పల్లెలో ఉన్న పోలింగ్ బూత్‌లో టి.డి.పి. ఏజెంట్లను తరిమేసి ఏకపక్షంగా రిగ్గింగ్ చేసుకున్నారు. అనంతరం అక్కడి పరిస్థితులను పరిశీలించడానికి వెళ్లిన టి.డి.పి. అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి మీద, మాజీమంత్రి పల్లె రఘునాథ రెడ్డి మీద వై.యస్.ఆర్.సి.పి. కార్యకర్తలు దాడులు చేశారు. ఇలా దాడులు చేసిన, చేపించిన వై.యస్.ఆర్.సి.పి. అభ్యర్థులను ఎన్నికల కమీషన్ అనర్హులుగా ప్రకటించాలని యావత్ ప్రజానీకం అభ్యర్థిస్తున్నది.

-తిప్పినేని రామదాసప్పనాయుడు

# నష్టాల నుంచి లాభాల్లోకి..

● 900 పాయింట్లు పుంజుకున్న సెన్సెక్స్

● సెన్సెక్స్ 111 పాయింట్లు, నిఫ్టీ 48 పాయింట్లు చొప్పున లాభం

ముంబై.. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత కోలుకున్నాయి. ముఖ్యంగా హెచ్డీఎఫ్సీ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. ఇంట్రాడే కనిష్ఠాల నుంచి సెన్సెక్స్ 910 పాయింట్ల మేర పుంజుకోవడం గమనార్హం. సెన్సెక్స్ ఉదయం 72,476.65 (క్రితం ముగింపు 72,664.47) పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 71,866.01 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆఖర్లో రాణించి చివరికి 111.66 పాయింట్ల లాభంతో 72,776.13 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 48.85 పాయింట్లు లాభపడి 22,104.05 పాయింట్ల వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.52గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, సన్ఫార్మా, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, టీసీఎస్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు రాణించాయి.





## డ్రోన్ కంపెనీ ధక్షలో వాటాను పెంచిన కోరమాండల్



భారతదేశవు అగ్రి సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, దాని పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ కోరమాండల్ టెక్నాలజీ లిమిటెడ్ ద్వారా చెన్నైకి చెందిన డ్రోన్ తయారీ కంపెనీ ధక్ష అన్మాన్డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్లో అదనంగా 7% వాటాను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది. ధక్షాలో తన మొత్తం వాటాను 58%కి పెంచుకోవడానికి కోరమాండల్ తాజా షేర్ల జారీ ద్వారా రూ 150 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ధక్ష, 2019లో విలీనం చేయబడింది మరియు చెన్నైలో ప్రధాన కార్యాలయం ఉంది, భారతదేశంలో డ్రోన్ అంతరిక్షంలో అగ్రగామిగా ఉంది, వ్యవసాయం, రక్షణ, నిఘా మరియు ఎంటర్ప్రైజ్ అప్లికేషన్లలో పూర్తి స్థాయి మానవరహిత ఏరియల్ సిస్టమ్స్ () సాంకేతిక పరిష్కారాలను అందిస్తోంది. ఇది రిమోట్ పైలట్ శిక్షణ సేవలను కూడా అందిస్తుంది మరియు ఇప్పటి వరకు అనేక డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇచ్చింది. గత సంవత్సరంలో, ధక్ష రక్షణ మరియు అగ్రి ఇన్పుట్ కంపెనీల నుండి అనేక ఆర్డర్లను పొందింది మరియు దాని ప్రస్తుత ఆర్డర్ బుక్ రూ 265 కోట్ల వద్ద ఉంది. చెన్నై శివార్లలో ఏర్పాటు చేసిన అత్యాధునిక తయారీ కేంద్రంతో కంపెనీ ఇటీవల తన ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించింది. ఈ నిధుల సమీకరణ ద్వారా వచ్చే ఆదాయం ధక్ష తన పరిశోధన అభివృద్ధి ప్రయత్నాలను బలోపేతం చేయడంలో, భారీ ఆర్డర్లను అందించడంలో మరియు దాని వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడంలో సహాయపడుతుంది. ధక్షలో పెట్టుబడి గురించి వ్యాఖ్యానిస్తూ, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అరుణ్ అలగప్పన్ మాట్లాడుతూ, కోరోమాండల్ దాని ప్రారంభ ప్రారంభ దశ నుండి ధక్షతో అనుబంధం కలిగి ఉంది మరియు ప్రతిభను పొందడం, ్రా మరియు ఉత్పత్తి స్థాయి-అప్లో కంపెనీకి మద్దతు ఇస్తోంది. గత ఒక సంవత్సరంలో, ధక్ష తన సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేసింది మరియు కొత్త ఉత్పత్తులు అప్లికేషన్లను అభివృద్ధి చేయడానికి పరిశోధన కార్యకలాపాలలో పెట్టుబడి పెట్టింది. ధక్షాలో ఈ పెట్టుబడి సాంకేతిక రంగాలలో వైవిధ్యభరితంగా మరియు వివిధ రంగాలలో సాంకేతికత స్వీకరణను ప్రోత్సహించే కోరమాండల్ యొక్క దృ ఎష్టికి అనుగుణంగా ఉంటుంది. డ్రోన్లలో సరికొత్త ఆవిష్కరణలను తీసుకురావడానికి మేము కట్టుబడి ఉన్నాము మరియు ధక్షను దేశంలో డ్రోన్ తయారీలో మేజర్గా మార్చడానికి వీలు కల్పిస్తామన్నారు.

## హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ లక్ష్మి గ్రూప్ నేపాల్

### సంయుక్తంగా హ్యుందాయ్ వెన్యూ అసెంబ్లీ ప్లాంట్ ఆరంభం



గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ మరియు లక్ష్మీ గ్రూప్ నేపాల్లో హ్యుందాయ్ వెన్యూ యొక్క స్థానిక అసెంబ్లీని ప్రారంభించినట్లు ప్రకటించాయి. దేశంలో మొట్టమొదటి ఆటోమొబైల్ అసెంబ్లీ ప్లాంట్ను నేపాల్ ప్రధాన మంత్రి పుష్ప కమల్ దహల్ మరియు రిపబ్లిక్ ఆఫ్ కొరియా రాయబారి మిస్టర్ టే-యంగ్ పార్క్. ఆరంభించారు. ఈ సందర్భంగా హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ - హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఎండి సిఈఓ మిస్టర్ అన్సూ కిమ్ మాట్లాడుతూ, నేపాల్లోని ఈ ప్లాంట్ ఏటా 5 000 యూనిట్లను అసెంబ్లింగ్ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది మరియు హ్యుందాయ్ వెన్యూ స్థానికంగా అసెంబుల్ చేయబడిన మొదటి మోడల్ అవుతుంది. మొక్క. ఈ విజయానికి నేపాల్ ప్రజలకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేయాలనుకుంటున్నానప్పారు. లక్ష్మీ గ్రూప్, స్థానిక భాగస్వాములు మరియు హ్యుందాయ్ మోటార్ కంపెనీ కొరియా నుండి అవసరమైన సహకారం, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్తో పాటు, అధునాతన సాంకేతికత మరియు బదిలీ పరంగా వారి నైపుణ్యాన్ని అందించడం ద్వారా ఈ ప్లాంట్ ప్రారంభం సాధ్యమైంది. నైపుణ్యాలు. తత్ఫలితంగా, లక్ష్మీ గ్రూప్ నేపాల్లో హ్యుందాయ్ కార్లను తయారు చేసి విక్రయిస్తుంది, కస్టమర్లు నిరంతరం సంతృ ఎప్తి మరియు కస్టమర్ అనుభవానికి హామీ ఇవ్వగలరు హ్యుందాయ్ మోటార్ ఇండియా నుండి ఉత్పత్తులు, సాంకేతికత మరియు నాణ్యమైన ప్రాజెక్టుపై నిరంతర సహకారం మరియు మద్దతుతో.దేశంలో హ్యుందాయ్ మోటార్ మరియు లక్ష్మి గ్రూప్ యొక్క పరిశ్రమ మొదటి వాహన అసెంబ్లింగ్ ప్లాంట్ స్థానికీకరణ మరియు ఉపాధి కల్పనను ప్రోత్సహించడానికి మార్గం సుగమం చేస్తుందనివివరించారు.

## ఆడి ఇండియా నుంచి ఆడి క్యూ3, ఆడి క్యూ3 స్పోర్ట్ బ్యాక్ బోల్డ్ ఎడిషన్



ముంబై : జర్మన్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి ఈరోజు ఆడి క్యూ3 బోల్డ్ ఎడిషన్, ఆడి క్యూ3 స్పోర్ట్ బ్యాక్ బోల్డ్ ఎడిషన్లను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. బోల్డ్ ఎడిషన్ వెర్షన్లు విలక్షణమైన స్టైలింగ్తో ఉంటాయి. వాటి ఎక్స్ క్లూజివ్, ప్రత్యేక డిజైన్ అంశాలతో ఆడి ఔత్సాహికులను ఆకర్షించేలా రూపొందించబడ్డాయి. ధర ఎక్స్ షోరూమ్ ఆడి క్యూ3 బోల్డ్ ఎడిషన్ రూ. 54,65,000 ఆడి క్యూ3 స్పోర్ట్ బ్యాక్ బోల్డ్ ఎడిషన్ రూ. 55,71,000 ఈ సందర్భంగా ఆడి ఇండియా హెడ్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ, ఆడి క్యూ3 మరియు ఆడి క్యూ3 స్పోర్ట్ బ్యాక్లు మా ప్రస్తుత బెస్ట్ సెల్లింగ్ మోడల్స్. మా కస్టమర్లు ఎల్లప్పుడూ వీటిని ఇష్టపడుతున్నారు.

# ఈక్విటీ మార్కెట్లపై అమిత్‌షా అంచనాలు



గ్లోబల్ మార్కెట్లను ఉదయం అనుకరించిన భారతీయ ఈక్విటీ మార్కెట్ల సడన్ జంప్ వెనుక కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ప్రకటన ఒక కీలక కారణంగా ఉంది. ఇటీవల వరుస సెషన్లలో ఇండియన్ స్టాక్ మార్కెట్లు ఒడిదొడుకుల్లో కొనసాగటం, పతనమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారతీయ ఈక్విటీ మార్కెట్లపై అమిత్ షా తన అంచనాలను ప్రకటించారు. జూన్ 4న దేశంలో లోక్ సభ 2024 ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత భారత స్టాక్ మార్కెట్లు రాకెట్ వేగంతో లాభపడతాయని అన్నారు. ఈ లాభాలను ఆస్వాధించేందుకు ఇన్వెస్టర్లు మార్కెట్లలో ఇన్వెస్ట్ చేయాలని ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. వాస్తవానికి ఇటీవల ఎన్డీఏ కూటమికి 300 కంటే తక్కువ సీట్లు వస్తాయనే అంచనాల నడుమ బెంచ్ మార్క్ సూచీ నిఫ్టీ 50 రికార్డు గరిష్ఠాల నుంచి ఏకంగా 4 శాతం పతనమైంది. మార్కెట్ కదలికలను నేరుగా ఎన్నికలతో ముడిపెట్టడం తెలివైన పని కాదని అమిత్ షా అభిప్రాయపడ్డారు. బహుశా పతనం కొన్ని పుకార్ల వల్ల కావచ్చని ఎన్డీటీవీ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. వాస్తవానికి మే 3న నిఫ్టీ సూచీ తన ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయిని తాకింది. గడచిన ఆరునెలల కాలంలో నిఫ్టీ సూచీ 12 శాతం కంటే ఎక్కువ వృద్ధి చెందగా.. గత ఏడాదిలో దాదావు 20% పెరిగింది. ప్రస్తుతం దేశీయ స్టాక్ మార్కెట్లలో పతనం నమోదవుతున్నప్పటికీ హోం మంత్రి అమిత్ షా మాత్రం భారత స్టాక్ మార్కెట్పై ఆశాజనకంగా ఉన్నారు. క్షీణత గురించి పెద్దగా ఆందోళన చెందడం లేదని చెప్పారు.

**మూడో సారి సైతం మోదీ ప్రధాని**

దేశంలో స్థిరమైన ప్రభుత్వం ఉన్నప్పుడు స్టాక్ మార్కెట్ల పనితీరు బాగానే ఉంటుందన్న షా.. మూడో సారి సైతం మోదీ ప్రధానిగా వస్తున్నారంటూ బలమైన నమ్మకాన్ని వెల్లడించారు. దేశంలో లోక్ సభ ఎన్నికలు ప్రస్తుతం 7 దశల్లో జరుగుతుండగా.. మూడు ఇప్పటికే పూర్తన సంగతి తెలిసిందే. వీటిలో ఇప్పటివరకు పోలైన 283 సీట్లలో బీజేపీ 190 సీట్లు గెలుచుకుంటుందని షా తన అంచనాలను బయట పెట్టారు. అయితే వాస్తవానికి లోక్ సభ ఎన్నికల్లో ఈసారి తక్కువగా నమోదవుతున్న ఓటింగ్ శాతం ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని దెబ్బతీసిందని నిపుణులు చెబుతున్నారు.

ఇది మార్కెట్లలో బేరిష్ సెంటిమెంట్లకు దారితీసినట్లు వారు చెబుతున్నారు. ఈసారి ఎన్నికల్లో గెలుపుపై ధీమాగా ఉన్న అమిత్ షా బీజేపీ ఎన్డీఏ కూటమి 400 కంటే అధిక స్థానాల్లో గెలుస్తుందని తన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. వాస్తవానికి దేశంలో నాలుగో దశ ఎన్నికలు దేశంలోని పలు రాష్ట్రాల్లో నేడు కొనసాగుతున్న వేళ కేంద్ర హోం మంత్రి వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి. వాస్తవానికి విదేశీ సంస్థ నోమురా సైతం ఈ సారి ఎన్నికల్లో బీజేపీ తిరిగి గెలుస్తుందని తన అంచనా ప్రకటిస్తూ పాలసీ కొనసాగింపు ఉంటుందని పేర్కొంది. రానున్న ఐదేళ్లలో బీజేపీ సర్కార్ మౌలిక సదుపాయాలపై ఎక్కువ వెచ్చిస్తుందని అలాగే ఉత్పత్తి పెంపుపై ఫోకస్ పెడుతుందని అంచనా వేసింది. దీనికి తోడు మరిన్ని రిఫామ్స్ ఉండొచ్చని వెల్లడించింది. అమిత్ షా ఇచ్చిన ఇంటర్వ్యూతో నేడు దేశీయ స్టాక్ మార్కెట్లలో భారీ రికవరీ కనిపించింది. వాస్తవానికి భారీ నష్టాల్లో కొనసాగిన సూచీలు సాయంత్రానికి లాభాల్లో తమ ప్రయాణాన్ని సానుకూలంగా ముగించాయి.

# సరికొత్త యానిమే పవర్ హౌస్‌గా మారనున్న జియో సినిమా

ఈ మధ్యే జియో.. జియో సినిమా ప్రీమియం అనే సరికొత్త ప్లాట్ ఫామ్ ను ప్రారంభించింది. ఈ ప్లాట్ ఫామ్ ప్రారంభించిన దగ్గరనుంచి అభిమానుల ఆదరణ విశేషంగా దక్కుతుంది. ఇప్పుడు మరోసారి జియో సినిమా ప్రీమియం మరింత ఆదరణ పొందేందుకు మే 12 నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన యానిమే సిరీస్ ను జియో సినిమా ద్వారా అందించనున్నారు. దీనిద్వారా రాబోయే రోజుల్లో మరింత మంది సబ్ స్క్రైబర్లు పెరుగుతారని ఆశిస్తోంది జియో సినిమా. యానిమే సిరీస్ లకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానలున్నారు. వారంతా ఇప్పుడు జియో సినిమాకు షిఫ్ట్ అయిన ఈ యానిమే సిరీస్ ను మరింతగా ఆదరిస్తారని భావిస్తున్నారు. అందుకోసమే జియో సినిమాలో అత్యంత ఎక్కువమంది ఎదురు చూస్తున్న యానిమే టైటిల్ గ్లోబల్ సిమ్యుల్కాస్ట్ యొక్క డెమోన్ స్లేయర్ సిద్ధంగా ఉంది. జియో సినిమా ప్రీమియం సభ్యులు యానిమే హబ్కి అన్ లిమిటెడ్ యాక్సెస్ను కలిగి ఉంటారు. జియో సినిమా ప్లాన్ నెలకు కేవలం రూ. 29లే. ఇక యానిమే స్లేట్ లో ఉన్న ఎపిసోడ్స్ ని మనం గమనిస్తే... యాక్షన్-ప్యాక్డ్ కామెడీ స్పై ఫ్యామిలీ మరియు క్లాస్ రూమ్ లో గందరగోళాన్ని సృష్టించే 'అసాసినేషన్ క్లాస్రూమ్' ఉన్నాయి. వాటితో పాటు అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే యాక్షన్-కామెడీ 'మాబ్ సైకో 100' మరియు టైమ్-ట్రావెలింగ్ డ్రామా 'టోక్యో రివెంజర్స్,' ఫాంటసీ అడ్వెంచర్ ని అందించే 'డెమాన్ స్కూల్కు స్వాగతం పలుకుతారు. ఇరుమ-కున్' మరియు సైకలాజికల్ థ్రిల్లర్ 'వెల్కమ్ టు ది ఎలైట్'ను ఆస్వాదిస్తారు. అంతేకాకుండా, ఫాంటసీ ఆధారిత 'దట్ టైమ్ ఐ గాట్ రీఇన్కార్నేటెడ్ యాజ్ ఎ స్లిమ్' మరియు అద్భుతమైన టిక్లింగ్ మిస్టరీ 'ది జుంజీ ఇటో మేనియాక్' వీక్షకులను వారి సీట్ల అంచున ఉంచుతాయి. భారతదేశంలో ఒటాకు (యానిమే ఫ్యాన్) కమ్యూనిటీని పెంచే లక్ష్యంతో, ఈ ఆఫర్ లను ప్రకటిస్తున్నారు. దీనిద్వారా ఇప్పటికే హిట్టైనవి మరియు ఇన్నాళ్లు మరుగుల పడిపోయి ఉన్న వజ్రాల్లాంటి సిరీస్ లను ఇప్పుడు జియో సినిమా ద్వారా అభిమానులకు అందించనున్నారు.

అన్నీ ఆఫ్లైన్ వీక్షణ ఆప్షన్స్ తో యాడ్ ఫ్రీ ఎక్స్ పీరియన్స్ తో అందుబాటులో ఉంటాయి. 'బోఫూరి: ఐ హేట్ గెట్టింగ్ హర్ట్, సో ఐ వుట్ ఆల్ మై స్కిల్ పాయింట్స్ ఇన్టు డిఫెన్స్,' డార్క్ కామెడీ 'మై నెక్స్ట్ లైఫ్ ఎ విలయినెస్: ఆల్ రూట్స్ లీడ్ టు డూమ్!, మాయాజాలంతో నడిచే 'ది ఫెమిలియర్ ఆఫ్ జీరో,' గోబ్లిన్-హంటింగ్ యాక్షన్ 'గోబ్లిన్ స్లేయర్,' మరియు 'ఇన్/స్పెక్టర్'తో అతీంద్రియ రహస్యం లాంటి ఎన్నో అద్భుతమైన సిరీస్ లు ప్రతీ ఒక్కరికీ నచ్చేవిధంగా అందుబాటులో ఉన్నాయి. యానిమే స్పెషల్ ప్రత్యేక హబ్ ను జియో సినిమా ద్వారా పరిచయం చేయడం జియో సినిమా ప్రతినిధి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, జియో సినిమా ప్రీమియం మొదటి లక్ష్యం... వినియోగదారుడే. అతడికి నచ్చిన కంటెంట్ ను అందించాలనే ఉద్దేశంతోనే అధిక-నాణ్యత మరియు విభిన్న కంటెంట్కు అత్యధిక ప్రాధాన్య





తనిస్తున్నాం. మా లేటెస్ట్ సమర్పణ, యానిమే హబ్.. యానిమే అభిమానులను అలరించే కంటెంట్ ప్రపంచాన్ని అందిస్తుంది. రియల్-టైమ్ గ్లోబల్ రిలీజ్ల నుండి వందల గంటల టాప్ యానిమే టైటిల్ల వరకు, భారతదేశంలోని యానిమే అభిమానుల కోసం జియో సినిమా యొక్క యానిమే హబ్ గమ్యస్థానంగా మారుతుందని మేము విశ్వసిస్తున్నాము అని అన్నారు. అంతేకాకుండా యానిమే ఎంటర్టైన్మెంట్ కోసం ప్రత్యేక హబ్తో పాటు, జియో సినిమా ప్రీమియమ్ స్థానిక భాషల్లోని అత్యుత్తమ అంతర్జాతీయ కంటెంట్ ను అందిస్తుంది.

మరోవైపు పిల్లలు కుటుంబాన్ని కూడా అలరించే వినోదాన్ని అందించేందుకు సదా సిద్ధంగా ఉంది. బ్లాక్బస్టర్ మూవీస్ మరియు ప్రత్యేక టీవీ ప్రీమియర్లు మరియు లైవ్ ఛానెల్లలో అనేక రకాల యాక్సెస్ను అన్లాక్ చేస్తుంది. 4 నాణ్యతతో కూడా ప్రసారాలు అన్నీ నెలకు కేవలం రూ.29లకే లేదా గరిష్టంగా 4 స్క్రీన్లకు నెలకు రూ. 89 మాత్రమే.

# హైదరాబాద్‌లో గ్రీన్ బిల్డింగులకు డిమాండ్



హైదరాబాద్... వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్లో సొంతిల్లు ప్రతి ఒక్కరి కల. ఇప్పుడు ఈ మహానగరంలో హరిత భవనాలకు డిమాండ్ పెరుగుతోంది. గత ఏడాది కాలంలోనే 100కుపైగా ప్రాజెక్టులు వచ్చాయి. గ్రీన్ బిల్డింగులకు ఎందుకు డిమాండ్ పెరుగుతోంది? వాటిలో ఉన్న ప్రత్యేకత ఏమిటి ? ఓసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. గ్రీన్ బిల్డింగ్స్ అనేవి ఆధునిక జీవన శైలికి చిరునామాలుగా మారుతున్నాయి. ఇళ్ల నిర్మాణం నుంచి మొదలుకొని అందులో జీవనం వరకు సుస్థిర విధానాలతో రాబోయే తరాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. రోజు రోజుకూ పెరుగుతున్న కరెంట్ వినియోగాన్ని తగ్గించేలా సహజ సిద్ధంగా గాలి, వెలుతురు ఉండాలే డిజైన్, నీటిని పొదుపుగా ఉపయోగించే పరికారలు, వ్యర్థాల నిర్వహణ ఈ హరిత భవనాల ప్రత్యేక. ఇలాంటి సౌకర్యాల ఫలితంగానే గత కొన్నేళ్లుగా హైదరాబాద్ లో హరిత భవనాల ప్రాజెక్టుల్లో పురోగతి కనిపిస్తోంది. గత ఏడాది కాలంలోనే హైదరాబాద్ లో 100 కుపైగా ప్రాజెక్టులు వచ్చాయని ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌ00000న్సిల్ల ణాంకాలు చెబుతున్నాయి. దేశంలోని ప్రధాన నగరాలతో పోలిస్తే గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్టుల జాబితాలో హైదరాబాద్ మూడో స్థానంలో ఉంది. మరోవైపు.. హైదరాబాద్ లో 60కి పైగా బిల్డర్లు హరిత ప్రాజెక్టులు చేస్తున్నట్లు ఐజీబీసీ జాతీయ ఉపాధ్యక్షుడు శేఖర్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా చూసుకుంటే 11.67 బిలియన్ చదరవు అడుగుల విస్తీర్ణంలో గ్రీన్ బిల్డింగ్ నిర్మాణాలు వచ్చే పదేళ్లలో రెండు నుంచి మూడింతలు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రజల్లో హరిత భవానాలపై అవగానహ కల్పించేందుకు ప్రముఖలతో ప్రచారం చేయించే ఆలోచన చేస్తున్నట్లు పేర్కొన్నారు. క్రెడాయ్ తో ఒప్పందం ప్రకారం 2030 నాటికి 4 వేల హరిత గృహ నిర్మాణ ప్రాజెక్టులు రాబోతున్నాయన్నారు. దేశంలోని హరిత ప్రాజెక్టులు మొత్తం 13,381 గా ఉన్నట్లు ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ లెక్కలు చెబుతున్నాయి. విస్తీర్ణం పరంగా చూసుకుంటే 11.67 బిలియన్ చదరవు అడుగులుగా ఉంది. అలాగే 2047 నాటికి 50 బిలియన్ చదరవు అడుగులకు చేర్చాలని లక్ష్యంగా ఉన్నారు. అలేగా భవిష్యత్తులో ఏటా 2 బిలియన్ చదరవు అడుగుల విస్తీర్ణంలో చేపట్టాలనే లక్ష్యం ఉన్నట్లు ఐజీబీసీ పేర్కొంది. తెలంగాణలో 884 పైగా హరిత ప్రాజెక్టులు రానున్నట్లు తెలుస్తోంది. హరిత భవనాలు అంటే నిర్మాణ సమయంలో ఆ తర్వాత వినియోగం లోకి వచ్చాక సైతం నీరు, విద్యుత్తు ఆదా చేయవచ్చు. వ్యర్థాలను తగ్గించుకోవచ్చు. హరిత భవనాల్లో విద్యుత్తు 20-30 శాతం వరకు, నీరు 40-50 శాతం వరకు ఆదా అవుతుంది. సహజ వనరుల సంరక్షణ, పునర్వినియోగాన్ని బట్టి వ్యక్తిగత ఇల్లు, అపార్ట్మెంట్లు, కార్యాలయ భవనాల వరకు 32 రకాల రేటింగులు ఉన్నాయి. వ్యక్తిగతంగా ఇల్లు కట్టుకుంటే సిమెంట్, స్టీల్ ఇలా ప్రతీది హరిత ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. గ్రీన్ పో పేరుతో 9 వేల ఉత్పత్తులు మార్కెట్ లో ఉన్నాయి. అయితే, సంప్రదాయ నిర్మాణాలతో పోలిస్తే హరిత నిర్మాణాల వ్యయం 2 శాతం అధికంగా ఉంటుంది.

## ఎస్‌బిఐ లైఫ్ మమ్మీకి అప్నీ పెహచాన్





మదర్స్ డే నాడు , తమ పిల్లల కు స్ఫూర్తినిస్తూనే, తమ వ్యక్తి త్వంను మనోహరంగా ప్రద ర్శించే మాతృ ఎమూర్తుల అమూల్యమైన సహకారాన్ని గుర్తిస్తున్న ఎస్ బి ఐ లైఫ్ యొక్క మమ్మీ కి అప్నీ పెహచా న్ఎస్ బి ఐ లైఫ్ యొక్క మదర్స్ డే డిజిటల్ ఫిల్మ్, తల్లులు లైఫ్ మిత్రగా మారడం ద్వారా వారి పిల్లలతో పాటు కెరీర్ ఆశయాలను ఎలా పెంచుకోవచ్చో హైలైట్ చేస్తుంది' మాతృత్వం అనేది అచంచలమైన మనోబలం మరియు స్థిరత్వంను కోరుకునే పవిత్రమైన ప్రయాణం. నేటి వేగవంతమైన ప్రపంచంలో, తల్లులు నిస్వార్థంగా ప్రేమ , నిబద్ధత మరియు సంకల్పంతో బహుళ విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు, వారు తరచుగా తమ పిల్లలు, కుటుంబం మరియు సమాజానికి ప్రేరణగా కనిపించడంలో ఆశ్చర్యం లేదు. మాతృత్వం యొక్క అద్భుతమైన స్ఫూర్తికి నివాళిగా, వృత్తిపరమైన ఆశయంతో పెనవేసుకొనిపోయేలా , ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఇప్పుడు 'మమ్మీ కి అప్నీ పెహచాన్' అంటూ ఒక కొత్త డిజిటల్ ఫిల్ము విడుదల చేసింది, ఇది లైఫ్ మిత్ర అంటే ఎస్ బి ఐ లైఫ్ బీమా ఏజెంట్ గా తమ గుర్తింపును స్వీకరించడానికి తల్లులు చేసిన అమూల్యమైన సహకారాన్ని హైలైట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లైఫ్ మిత్ర లు క్లయింట్ కుటుంబాలకు ఆర్థిక సలహాదారులుగా కూడా వ్యవహరిస్తారు, అదే సమయంలో వారి స్వంత ప్రియమైన వారిని సంరక్షకులుగా కొనసాగుతారు. అలాంటి ఒక లైఫ్ మిత్ర , లైఫ్ మిత్ర గా మారుతున్న తన కుమార్తె కు ఏ విధంగా స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నది ఈ చిత్రం చూవుతుంది. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా దేశవ్యాప్తంగా కుటుంబాల ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతూనే ఉంది, ఈ అద్భుతమైన మహిళా లైఫ్ మిత్రలు మనో బలం, జ్ఞానం మరియు కరుణకు మూలస్తంభాలుగా నిలుస్తారు. పోర్ట్ఫోలియోలను నిర్వహించడం నుండి మంచి ఆర్థిక మార్గదర్శకత్వం అందించడం వరకు, వారు తమ నైపుణ్యం మరియు అనుభవంతో ఆర్థిక పరిశ్రమ యొక్క సంక్లిష్టతలను ముఖ్యంగా భీమా రంగాన్ని నావిగేట్ చేస్తారు, మరీ ముఖ్యంగా తమ కుటుంబ బాధ్యతలను చూసుకుంటూనే వారు తమ కుటుంబాలకు మద్దతూ అందిస్తున్నారు.

## రాయల్ ఎన్‌ఫీల్డ్ ఈవీ రాక ఆలస్యం



దేశీయంగా విద్యుత్ ద్విచక్ర వాహనాలకు ఆదరణ పెరుగుతోంది. ఏయేటికాయేడు వీటి అమ్మకాలు ఊపందుకుంటున్నాయి. ఈ విషయంలో స్కూటర్లదే హవా. కొన్ని విద్యుత్ మోటార్ సైకిళ్లు అందుబాటులో ఉన్నా.. అమ్ముడవుతున్నవి మాత్రం పరిమితి సంఖ్యలోనే. అవి కూడా రివోల్ట్, హాప్ ఎలక్ట్రిక్ వంటి స్టార్టప్ కంపెనీలు తయారుచేసినవే. ఈ విషయంలో పెద్ద పెద్ద కంపెనీలు ఇంకా రంగ ప్రవేశం చేయాల్సిఉంది. ఇందుకోసం బైక్ ప్రియులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దేశీయంగా బుల్లెట్, క్లాసిక్ 350, హంటర్ వంటి మోటార్ సైకిళ్లను విక్రయిస్తున్న రాయల్ ఎన్ఫీల్డ్ సైతం విద్యుత్ మోటార్సైకిల్ను తీసుకొచ్చేందుకు సన్నాహాలు మొదలుపెట్టింది. 2025 నాటికి తమ తొలి విద్యుత్ మోటార్ సైకిల్ను తీసుకొస్తామని ఇదివరకే ప్రకటించింది. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ మరింత ఆలస్యం కానుంది. ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తీసుకొచ్చే ఆలోచన ఉన్నప్పటికీ.. ఆ విషయంలో తాము తొందరపడడం లేదని రాయల్ ఎన్ఫీల్డ్ మేనేజింగ్ డైరెక్టర్ సిద్ధార్థ్ లాల్ అన్నారు. ఓ ఆంగ్ల వెబ్సైట్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం వెల్లడించారు. అందుకు గల కారణాలను తెలిపారు. విద్యుత్ మోటార్ సైకిల్ తయారీకి పెద్ద బ్యాటరీలు అవసరమన్నారు. ప్రస్తుతం బ్యాటరీలు సైజు పరంగా పెద్దగా ఉన్నాయని, వాటి బరువు కూడా అధికంగా ఉంటోందని పేర్కొన్నారు. ఖరీదు కూడా ఎక్కువేనని, దీనివల్ల పెట్రోల్ ద్విచక్ర వాహనాలతో పోలిస్తే ఖరీదు బాగా పెరిగిపోతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ విద్యుత్ వాహనాలకు డిమాండ్ పెద్దగా ఏర్పడలేదని చెప్పారు. బ్యాటరీల బరువు తగ్గి, వాటి ధరలు అందుబాటులోకి వచ్చేవరకు ఆశించిన స్థాయిలో డిమాండ్ ఉండకపోవచ్చన్నారు. ప్రస్తుతానికి తాము సొంతంగా ఓ ఎలక్ట్రిక్ విద్యుత్ మోటార్ సైకిల్ను అభివృద్ధి చేస్తున్నామని లాల్ తెలిపారు. స్పెయిన్కు చెందిన స్టార్క్ మోటార్ సైకిల్తో మరో ప్రాజెక్టు పని చేస్తున్నామని చెప్పారు. అయితే, వీటిని ఎప్పుడు లాంచ్ చేసేదీ మాత్రం వెల్లడించలేదు. స్టార్క్ ఫ్యూచర్ కంపెనీతో 2022లో రాయల్ ఎన్ఫీల్డ్ వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది.

## కొత్త మారుతి సుజుకి స్విఫ్ట్ జెడ్-సిరీస్ సరికొత్త ధరలు

దేశీయ మార్కెట్లో మారుతీ సుజుకీ కార్లకు ఫుల్ డిమాండ్ ఉంది. ఈ కంపెనీ నుంచి కొత్త కారు రిలీజ్ అవుతుందంటే వాహన ప్రియులు కొనేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తుంటారు. ముఖ్యంగా మారుతీ సుజుకీ నుంచి ఇప్పటికీ రిలీజ్ అయిన స్విఫ్ట్, బ్యాగనార్, బలెనో, హ్యుందాయ్ ఐ 20 వంటి కార్లు మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందాయి. వాహన ప్రియులు ఈ కార్లపైనే ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. ఎందుకంటే ఈ కంపెనీ కార్లు మంచి ఫీచర్లతో, బడ్జెట్ ధరలో అందుబాటులో ఉంటాయి కాబట్టి. అయితే ఇటీవల కొత్త తరం మారుతి సుజుకి స్విఫ్ట్ ఎట్టకేలకు భారత మార్కెట్లో కొనుగోలుకు అందుబాటులోకి వచ్చింది. ఈ హ్యాచ్బ్యాక్ ఎల్ఎక్స్ఐ ఎక్స్ఐ విఎక్స్ఐ (ఓ), జెడ్ఎక్స్ఐ జెడ్ఎక్స్ఐ+ ఐదు వేరియంట్లలో వస్తుంది. బేస్ ఎల్ఎక్స్ఐ వెర్షన్ రూ. 6.49 లక్షలకు రిటైల్ అవుతుంది.

## హిందూజా గ్రూప్ చేతికి అనిల్ అంబానీ కంపెనీ

న్యూఢిల్లీ .... దాదావు దశాబ్దకాలం కిందట దేశంలోని అత్యంత సంపన్నుల్లో ఒకరుగా అంబానీ సోదరుడు అనిల్ ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఓడలు బళ్లు అవుతాయనే సామెత ఆయన నిజజీవితంలో నిజంగానే జరిగింది. అనిల్ కంపెనీలు అప్పుల ఊబిలో కూరుకుపోవటంతో బిలియనీర్ హోదాను ఆయన కోల్పోయారు. ప్రస్తుతం అన్న ముఖేష్ ఆసియాను ఏలుతోంటే మరో పక్క అనిల్ మాత్రం ఒక్కో కంపెనీని అమ్ముకుని అప్పులు సెటిల్ చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. తాజాగా అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ క్యాపిటల్ కంపెనీ వార్తల్లో నిలిచింది. దీనికి కారణం దివాలా ప్రక్రియలో కంపెనీ సొంతం చేసుకున్న కొత్త యజమాని హిందూజా గ్రూప్ రిలయన్స్ క్యాపిటల్ డీల్ కు ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ సంస్థ్రా ఆమోదం లభించింది. అంబానీ కంపెనీ వ్యాపారాన్ని స్వాధీనం చేసుకునేందుకు హిందుజా గ్రూప్ కంపెనీ ఇండస్ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లిమిటెడ్ బిడ్కు రెగ్యులేటర్ షరతులతో కూడిన ఆమోదం లభించింది. రెగ్యులేటరీ అనుమతుల కోసం చాలా కాలం వేచి చూసిన సంగతి తెలిసిందే. రిలయన్స్ క్యాపిటల్ ఇన్సూరెన్స్ విభాగంలో పూర్తిగా అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్, నిప్పాన్ లైఫ్తో 51:49 జాయింట్ వెంచర్ అయిన రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేయడం గమనార్హం. దీనికి సంబంధించి ఇన్సూరెన్స్ రెగ్యులేటర్ నుంచి ఆమోదం పొందటంపై కంపెనీ ప్రతినిధి హర్షం వ్యక్తం చేశారు. ఇది చటపరమైన ఆమోదాలకు లోపడి ఉంటుందని వెల్లడించారు. వాస్తవానికి 2021లో రిలయన్స్ క్యాపిటల్ పాలనాపరమైన సమస్యలతో సకాలంలో చెల్లింపులు చేయటంలో విఫలం కావటంతో ఆర్బీఐ కంపెనీ బోర్డును రద్దు చేసింది. 2022లో విక్రయానికి బిడ్ లను ఆహ్వానించింది. కంపెనీ మొత్తంగా రూ.40 వేల కోట్లకుపైగా రుణ భారాన్ని కలిగి ఉన్నట్లు వెల్లడైంది. దివాలా పరిష్కార ప్రక్రియలో భాగంగా 2023లో హిందూజా గ్రూప్ సంస్థను రూ.9,661 కోట్ల అడ్వాన్స్ క్యాష్ బిడ్ కోసం కమిటీ ఎంపిక చేసింది. ఈ క్రమంలో రిలయన్స్ క్యాపిటల్కు చెందిన రూ.500 కోట్ల నగదు కూడా రుణగ్రహీతలకు చేరుతుంది. వాస్తవానికి ఈ డీల్ ఇప్పటికే అన్ని చట్టపరమైన అనుమతులను పొందింది. ఈ ఏడాది ఫిబ్రవరి 27న హిందూజా గ్రూప్ కంపెనీ ఇండస్ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లిమిటెడ్కి చెందిన రిలయన్స్ క్యాపిటల్ కోసం రూ.9,650 కోట్ల దివాలా పరిష్కార ప్రణాళికను ఆమోదించింది. గతంలో కంపెనీ ప్రకటించిన దాని ప్రకారం ్రా ఆమోదం పొందిన తర్వాత 48 గంటల్లో రూ.7,500 కోట్లను రుణగ్రహీతలకు చెల్లిస్తామని వెల్లడించింది. అలాగే మిగిలిన రూ.2,000 కోట్లను హిందూజా గ్రూప్కు 9.9 శాతం వాటా ఉన్న నుంచి ఈక్విటల రూపంలో చెల్లిస్తున్నారు. మొత్తానికి సుదీర్ఘ ప్రక్రియ తర్వాత అనిల్ అంబానికి చెందిన ఫైనాన్స్ కంపెనీ హిందుజాల చేతికి వెళ్లిపోయింది.

# వేల కోట్లు లాభాలలో ఇంధన కంపెనీలు





భారత్లో పెట్రోల్, డీజిల్ ధరలు దాదావు రెండేళ్లుగా గరిష్ఠ స్థాయిలో ఉన్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులకు తోడు.. ఆయిల్ కంపెనీలు గతంలో నష్టాల్ని పూడ్చుకునేందుకు రేట్లను అస్సలు తగ్గించట్లేదు. ఇప్పుడు ఇంధన కంపెనీలకు 2023-24 పూర్తి ఆర్థిక సంవత్సరంలో చూస్తే రికార్డు స్థాయిలో లాభాలు వచ్చాయి. వేల కోట్లు లాభాలొచ్చినా.. మరోవైపు పెట్రోల్, డీజిల్ రేట్లను మాత్రం అస్సలు తగ్గించట్లేదు. ప్రభుత్వ రంగానికి చెందిన దిగ్గజ ఇంధన రిటైల్ కంపెనీలు.. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ , హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ ఏకంగా రూ. 81 వేల కోట్ల భారీ లాభాలు నమోదు చేయడం విశేషం. చమురు సంక్షోభానికి ముందటి సంవత్సరాల్లో వచ్చిన లాభాల్ని కూడా మించడం విశేషం. బీపీసీఎల్, ఐఓసీ, హెచ్పీసీఎల్.. ఏకీకృఎత ప్రాతిపదికన నికర లాభం చమురు సంక్షోభానికి ముందు రూ. 39,356 కోట్లుగా నమోదైంది. 2023-24లో అత్యధిక స్టాండలోన్, ఏకీకృఎత నికర లాభాల్ని ఆర్జించాయి ఈ 3 కంపెనీలు. కిందటి ఆర్థిక సంవత్సరంలో ఐఓసిరూ. 39.61 వేల కోట్ల స్టాండలోన్ నికర లాభం నమోదు చేసింది. 2022-23లో ఆర్జించిన వార్షిక లాభం రూ. 8241.82 కోట్లతో పోలిస్తే సుమారు 5 రెట్లు పెరగడం విశేషం. 2022-23 రష్యా ఉక్రెయిన్ యుద్ధం సమయంలో లాభం తగ్గింది. ఇక ఇది 2021-22లో రూ. 24,184 కోట్లు, 2020-21లో రూ. 21,836 కోట్లతో పోల్చినా.. కిందటి ఆర్థిక సంవత్సరం లాభం భారీగా పెరిగింది.

2021-22లో రూ. 8788.73 కోట్లుగా వచ్చింది. హెచ్పిసిఎల్లాభం కిందటి ఆర్థిక సంవత్సరంలో రూ. 14,693.83 కోట్లుగా నమోదైంది. 2022-23లో రూ. 8974.03 కోట్ల నష్టం ఉంది. 2021-22లో రూ. 6382.63 కోట్ల నికర లాభం ప్రకటించింది. ఈ మూడు ప్రభుత్వ రంగ ఇంధన కంపెనీలు దేశీయ ఇంధన మార్కెట్లో 90 శాతం వాటా కలిగి ఉన్నాయి. గత రెండేళ్లుగా స్వచ్ఛందంగా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ల రల్ని సవరించలేదు. ముడి పదార్థాల వ్యయం పెరగడంతో.. 2022 ఏప్రిల్- సెప్టెంబర్ సమయంలో 3 కంపెనీలు కలిపి రూ. 21,201.18 కోట్ల నికర నష్టం ప్రకటించాయి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎల్పిజి సబ్సిడీతో ఐఓసీ, బిపిసిఎల్ 2022-23లో లాభాల్లోకి వచ్చినా.. హెచ్పిసిఎల్ మాత్రం నష్టాల్ని ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో చూసినట్లయితే పరిస్థితుల్లో గణనీయమైన మార్పు వచ్చింది. సంవత్సరం కిందటితో పోలిస్తే అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు సగానికిపైగా తగ్గి బ్యారెల్ 72 డాలర్లకు పరిమితం కావడంతో.. ఏప్రిల్- జూన్, జులై- సెప్టెంబర్ త్రైమాసికాల్లో 3 సంస్థలు భారీ లాభాల్ని ఆర్జించాయి. ఆ తర్వాత 90 డాలర్లకు చేరగా.. కొంత మేర లాభాలు తగ్గినప్పటికీ మొత్తం మీద 2023-24 లో మాత్రం భారీ లాభాల్ని ప్రకటించాయి. **లీటర్ ఎంతంటే? :** ఆయిల్ కంపెనీలకు భారీ లాభాలు ఉన్నప్పటికీ.. దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం స్థిరంగానే ఉన్నాయి. వీటిని కొద్దిరోజుల కిందట కేంద్రం లీటర్కు రూ. 2 చొప్పున మాత్రమే తగ్గించింది. 2022 మే నుంచి గరిష్ఠ స్థాయిల్లోనే ఉన్నాయి. మొన్నటి వరకు అసలు ఏం మార్పు చేయలేదు. అన్నింటికంటే ఎక్కువగా ఆంధ్రప్రదేశ్లో పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్నాయి.

సూర్య
విజయవాడ
మంగళవారం
14 మే 2024
6




# మాధవీలతపై ఈసీ సీరియస్

● జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్ ఆదేశాలు ● మలక్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు ● ఎంఐఎం ఫిర్యాదు చేయడంతో చర్యలు ● ముస్లిం ఓటర్లను పోలరైజ్ చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోంది : సీఎం రేవంత్ రియాక్షన్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలతపై ఎన్నికల సంఘం సీరియస్ అయినట్లు తెలుస్తోంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఆమె ప్రవర్తనపై ఎంఐఎం అభ్యంతరం తెలుపుతూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో ఆమెపై మలక్‌పేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు తెలుస్తోంది. జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్ ఆదేశాల మేరకు మాధవీలతపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పోలింగ్ కేంద్రంలో ముస్లిం మహిళలను అవమానించారని ఎన్నికల సంఘానికి ఎంఐఎం ఫిర్యాదు చేయడంతో చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పాతబస్తీలో ఓ పోలింగ్ కేంద్రంలో పరిశీలనకు వెళ్లిన మాధవీలత.. ఓటర్ ఐడీ చెక్ చేస్తూ ముస్లిం మహిళలను బుర్ఖా తొలగించాలని ఒత్తిడి చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమెపై విమర్శలు వస్తున్నాయి.దీంతో మాధవీలతపై ఎన్నికల సంఘం కేసు నమోదు చేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. బీజేపీ అభ్యర్థి మాధవీలత ఓటర్ల గుర్తింపు కార్డులను తనిఖీ చేస్తున్న వీడియో గురించి మీడియా సీఎం రేవంత్‌ను అడగ్గా ఆయన స్పందించారు. తాను ఆ వీడియో చూడలేదని, ముస్లిం ఓటర్లను పోలరైజ్ చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు.



# గురుద్వారలో మోడీ సేవ

● భక్తులకు స్వయంగా వడ్డించిన ప్రధాని ● రోటీలు తయారుచేసి.. గరిట తిప్పిన మోడీ ● హాజీపూర్, ముజఫర్‌పూర్, సరణ్ జిల్లాల్లో ఎన్డీయే అభ్యర్థుల తరపున ప్రచారం ● వారణాసిలో ప్రధాని మంగళవారం నామినేషన్

పట్నా: ప్రధానమంత్రి నరేంద్రమోదీసోమవారం బిహార్ లో పర్యటిస్తున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర రాజధానిలోని తఖత్ శ్రీ హరిమందిర్ జీ పట్నా సాహిబ్ను దర్శించుకున్నారు. గురుద్వార లో కొంతసేపు సేవ చేశారు. రోటీలు తయారుచేసి.. గరిట తిప్పారు. అనంతరం భక్తులకు స్వయంగా లంగర్ వడ్డించారు. ఆదివారం బిహార్ చేరుకున్న ప్రధాని నిన్న రాత్రి పట్నాలో భారీ రోడ్ షో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ రాష్ట్రంలో రోడ్ షో నిర్వహించిన తొలి ప్రధానమంత్రి ఈయనే కావడం విశేషం. నేడు కూడా పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. హాజీపూర్, ముజఫర్‌పూర్, సరణ్ జిల్లాల్లో ఎన్డీయే అభ్యర్థుల తరఫున ప్రచారం చేసి ప్రసంగించనున్నారు. ఇక, వారణాసి నుంచి పోటీ చేస్తున్న ప్రధాని మంగళవారం నామినేషన్ వేయనున్నారు. ఈ నియోజకవర్గానికి చివరివిడతలో భాగంగా జూన్ 1వ తేదీన పోలింగ్ జరగనుంది.

# హమాస్ మద్దతుదారుల బృందంలోకి బైడెన్

● ఆయుధ సరఫరా నిలిపివేతపై తీవ్ర వ్యతిరేకత ● బైడెన్ నిర్ణయంపై స్వపక్షం, విపక్షంలో తీవ్ర వ్యతిరేకత ● ఇజ్రాయెల్‌కు అండగా ఉండాలని పలువురు నాయకుల డిమాండ్

వాషింగ్టన్... కొన్ని రకాల ఆయుధాలను ఇజ్రాయెల్కు పంపించకుండా నిలిపేయాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ తీసుకొన్న నిర్ణయంపై విపక్షం నుంచే కాకుండా.. స్వపక్షంలో కూడా తీవ్ర వ్యతిరేకత వస్తోంది. హమాస్ మద్దతుదారుగా మారారనే ఆరోపణలను సైతం ఆయన ఎదుర్కొంటున్నారు. అమెరికా-ఇజ్రాయెల్ సంబంధాలను ఈ నిర్ణయం తీవ్రంగా దెబ్బతీస్తుందని డెమొక్రాట్, రిపబ్లికన్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఇజ్రాయెల్కు గత వారం 2000 పౌండ్ల బరువైన 1800, 500 పౌండ్ల బరువైన 1700 బాంబుల సరఫరాను అమెరికా నిలిపివేసింది. ఓ ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అధ్యక్షుడు జోబైడెన్ దీనిని ధ్రువీకరించారు. గాజాలోని రఫాపై ఇజ్రాయెల్ దాడులను కొనసాగించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించారు. దీనిని రిపబ్లికన్లు, డెమొక్రాట్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రిపబ్లికన్ సెనెటర్ లిండ్సె గ్రాహం స్పందిస్తూ అమెరికా-ఇజ్రాయెల్ సంబంధాల్లో బైడెన్ నిర్ణయం అత్యంత దారుణమైంది.

ఆయుధ సరఫరాను కొనసాగిస్తూ.. ఇజ్రాయెల్కు అండగా ఉండాలి అని పేర్కొన్నారు. అదే పార్టీకి చెందిన మరో సెనెటర్ రిక్కెట్ స్పందిస్తూ.. అమెరికా నుంచి బైడెన్ ఇజ్రాయెల్కు ఓ భయంకరమైన సందేశం ఇచ్చారు. దురదృష్టవశాత్తూ ఆయన కూడా హమాస్ మద్దతు బృందంలో చేరిపోయారు అని ఫాక్స్ న్యూస్ వద్ద వ్యాఖ్యానించారు. డెమొక్రటిక్ పార్టీకి



చెందిన 26 మంది ప్రతినిధులు జోబైడెన్కు ఓ లేఖ రాశారు.

ఆయుధ సరఫరా నిలిపి హమాస్, ఇరాన్ మద్దతున్న బృందాలకు బైడెన్ నిర్ణయం ఓ సందేశం పంపింది. దీనిపై మేం ఆందోళనగా ఉన్నాం అని ఆ లేఖలో పేర్కొన్నారు.



# దేశంలో ఇండియా కూటమిదే అధికారం

● మా వంద రోజుల పాలనకు ఎంపీ ఎన్నికలు రెఫరెండం ● రాష్ట్రంలో అధిక సీట్లు కాంగ్రెస్‌కే ● అసెంబ్లీ ఎన్నికల్లో 39.5%తో అధికారంలోకి వచ్చాం ● మోడీ రాజ్యాంగాన్ని అర్థం చేసుకోలేదు ● దేశంలో మోడీ వ్యతిరేక వేవ్ నడుస్తుంది ● కెసిఆర్ కేఏ పాల్‌లా మారాడు ● సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశంలో అత్యధిక సీట్లు సాధించి ఇండియా కూటమి అధికారాన్ని కైవసం చేసుకుంటుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఆయన సోమవారం కొడంగల్ నియోజకవర్గంలో ఓటు వేసిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 39.5 శాతం ఓట్లు వచ్చాయని, ఈ ఎన్నికల్లో అంతకు మించి వస్తాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ ఎన్నికలు మా వందరోజుల పాలనకు రెఫరెండం.. బీజేపీ కూడా ఈ ఎన్నికలు మోదీ పాలనకు రెఫరెండం అని చెబుతోందన్నారు. సెప్టెంబర్ 17, 2025తో మోదీ 75 ఏళ్లు నిండుతాయని, ఏజ్ లిమిట్ అమలు చేస్తే ఎవరు ప్రధాని అనేది బీజేపీ తేల్చుకోవాలన్నారు. దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం అని మ్యాజిక్ ఫిగర్ రాకపోతే బీజేపీ, ఎన్డీఏ కు దేశంలో మద్దతు ఇవ్వడానికి ఎవరూ సిద్ధంగా లేరన్నారు. బీజేపీ 336 సీట్లలో మాత్రమే పోటీ చేస్తోంది 400 సీట్లు ఎట్లా సాధ్యం? 13 ఏళ్లు సీఎంగా , 10ఏళ్లు పీఎంగా పని చేసిన మోదీ మన రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదన్నారు. దేశంలో మతపరమైన రిజర్వేషన్లు లేవని, సామాజికంగా వెనుకబడిన వారికి మాత్రమే దేశంలో రిజర్వేషన్లు అమలులో ఉన్నాయన్నారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఏపీలో ఎన్డీఏ కూటమి ఎందుకు చెప్పడంలేదని, దేశ ప్రజలకు మోదీ మాయమాటలు చెబుతున్నారు. ఇండియా కూటమి పేరుతో మేం ప్రజలను ఓట్లు అడుగుతోంటే మోదీ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందన్నారు. ఎవరు నామ్ దార్ ఎవరు కామ్ దార్ దీన్నిబట్టి తెలుస్తోందని, ఎవరు అట్టడుగు వర్గాల ప్రజల కోసం పని చేస్తున్నారో చర్చకు సిద్ధం అని అన్నారు. దేశంలో మోదీ వ్యతిరేక వేవ్ నడుస్తోందని, మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడినా చర్యలు లేవన్నారు. నవనీత్ కౌర్ 15సెకన్ల కామెంట్స్ పై చర్యలు లేవు,
బీజేపీ నేతలపై ఎంహెచ్ఏ కంప్లైంట్ చేయదన్నారు. కానీ ఒక వీడియో వైరల్ కేసులో మాపై ఎంహెచ్ఏ రంగంలోకి దిగిందని, ఏజెన్సీలను బీజేపీ దుర్వినియోగం చేస్తుందనడానికి ఇది నిదర్శనం అని అన్నారు. బీజేపీ వాషింగ్ మెషిన్ లో చేరగానే కొందరు నాయకుల అవినీతి మరకలు తొలగిపోయాయా? కాంగ్రెస్ కు ఆదాని, అంబానీ డబ్బులు ఇస్తున్నారన్న మోదీని ఒక్కటే అడుగుతున్నా ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపి ఆదానీ, అంబానీల ఆఫీసులపై, ఇళ్లల్లో సోదాలు నిర్వహించండన్నారు. మోదీ ఆరోపణలు నిజమైతే ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదని, రైతు బంధు ఎలా ఇచ్చామో.. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేసి తీరుతాం. రుణమాఫీ ఏమీ అసాధ్యమైన టాస్క్ కాదు. పార్లమెంట్ ఎన్నికలు మా వంద రోజుల పాలనకు రెఫరెండం. రాష్ట్రంలో శాంతి భద్రతలను దెబ్బతీసి పెట్టుబడులు గుజరాత్ కు తరలించుకుపోవాలని బీజేపీ కుట్ర చేస్తోందని విమర్శించారు. యూపీ పరిస్థితిని తెలంగాణలో తీసుకురావాలని ప్రయత్నిస్తోంది.. కేసీఆర్ పై నాకు సానుభూతి ఉంది.. మానసిక ఒత్తిడితో, నిరాశతో భావోద్వేగంతో ఆయన ప్రకటనలు చేస్తున్నారని, కేసీఆర్ కూడా కేఏ పాల్ లాగే మాట్లాడుతున్నారు.



# మహబూబ్‌నగర్ జిల్లాలో పోలింగ్ ప్రశాంతం

● 3 గ్రామాల్లో ఎన్నికల బహిష్కరణ ● కొడంగల్‌లో ఓటు వేసిన సిఎం రేవంత్ రెడ్డి ● ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపి అభ్యర్థులు

మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం 7.00 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6.00 గంటల వరకు కొనసాగింది. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ రెండు పార్లమెంట్ స్థానాలకు జరిగిన పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. చెదురుముదురు సంఘటనలకు కూడా చోటు లేకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ వేగంగా జరగగా మధ్యాహ్నం సమయంలో మందకొడిగా సాగింది. తిరిగి సాయంత్రం 4.00 నుండి 6.00 గంటల వరకు ఊపందుకుంది. చాలా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి కనబడ్డారు. సాయంత్రం 5.00 గంటల వరకు వచ్చిన సమాచారం మేరకు మహబూబ్‌నగర్‌లో 68.40%, నాగర్‌కర్నూల్‌లో 66.21% పోలింగ్ నమోదు అయినట్లు తెలుస్తుంది. షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 72.42% అత్యధిక పోలింగ్ నమోదుకాగ మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 63.26% స్వల్ప స్థాయిలో పోలింగ్ జరిగినట్లు అధికారవర్గాలు పేర్కొన్నాయి. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు గ్రామాల్లో ప్రజలు తమ డిమాండ్ల సాధన కోసం ఎన్నికలను బహిష్కరించారు. మహబూబ్‌నగర్ మండలం ఎదిర గ్రామంలో అమరాజా పరిశ్రమ ఎత్తెయ్యాలని గ్రామస్తులు ఆందోళన చేయగా ప్రభుత్వ వైఖరిని నిరసిస్తు గ్రామస్తులు లోక్‌సభ ఎన్నికలను బహిష్కరించారు. అదేవిధంగా కొల్లాపూర్ మండలం అమరగిరి గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ఓటు వేయకుండా నిరసన తెలిపారు.

అదేవిధంగా బల్మూర్ మండలం మైలారం గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మైనింగ్‌ను అరికట్టాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ఎన్నికలను బహిష్కరించి ఓట్లు వేయలేదు. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ ఉమ్మడి



జిల్లా వ్యాప్తంగా పోటీలో ఉన్న అభ్యర్థులతో సహా ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో 1931 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 16,82,470 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 8,32,356 ఉండగా మహిళలు 8,53,172 మంది ఉన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో ప్రధాన పార్టీల అభ్యర్థులతో సహా మొత్తం 31 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొడంగల్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనిలో ఉన్న బ్రిలియెంట్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డి, బిజెపి అభ్యర్థి డికె అరుణలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిఆర్‌యస్ అభ్యర్థి



సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాత్రం తన సొంత గ్రామం నవాబ్‌పేట మండలం గురుకుంట గ్రామంలో ఓటు వేశారు. జిల్లా కేంద్రంలోని నాల్గోవ తరగతి ఉద్యోగుల సంఘ భవనంలో జిల్లా కలెక్టర్ రవి నాయక్ ఓటు వేశారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో కూడా అక్కడి ఎంపి అభ్యర్థులు డా॥ మల్లురవి, డా॥ ఆర్‌యస్ ప్రవీణ్ కుమార్, భరత్ కుమార్ లు తమ తమ ఓటు హక్కును పోలింగ్ కేంద్రాలకు వెళ్ళి సద్వినియోగం చేసుకున్నారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో ప్రస్తుత ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాలో ఓటు వేశారు.



## నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మేజర్‌న్యూస్: నాగర్‌కర్నూల్ పార్లమెంటు పరిధిలోని ఏడుఅసెంబ్లీ నియోజకవర్గాల్లో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అవాంచనీయ సంఘటనలు ఎక్కడా జరగలేదు. ఒకటిరెండు చోట్ల తప్ప ఇవిఎంల మొరాయింపు కానీ ఓటింగ్‌కు ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తలేదు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిదిలోని అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం మైలారం గ్రామంలో ప్రజలు పోలింగ్‌ను బహిష్కరించారు. గ్రామంలో జరుగుతున్న మైనింగ్‌వల్ల గ్రామానికి ప్రమాదం ఏర్పడిందని వెంటనే దాని అనుమతులు రద్దు చేయాలంటూ గత కొద్దిరోజులుగా గ్రామస్తులుఆందోళన చేస్తున్నారు. అనుమతులురద్దు చేయకపోతే ఓట్లు వేయబోమంటూ కొద్ది రోజుల క్రితం ర్యాలి నిర్వహించి హెచ్చరించారు.ఐనా అదికారులుచర్యలుతీసుకోకపోవడాన్ని నిరసిస్తూ పోలింగ్ బూత్ వద్దకు ప్రజలు ఎవ్వరూ వెల్లలేదు. చివరికి ఏజంట్లుకూడా లేకపోవడంతో కేవలం పోలింగ్ అదికారులు పోలీసులు మాత్రమే అక్కడ కనిపించారు. ఆర్డీఓ మాధవి గ్రామస్థులకునచ్చజెప్పేందుకు విఫల యత్నం చేశారు.

# టిఆర్ఎస్ పోరాటం అంతా ఇంతా కాదు




● అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పోరాటం అంత ఈజీ కాదు ● బీఆర్ఎస్ నాయకులు సైనికులు అంటూ ట్వీట్ ● పార్లమెంట్ ఎన్నికల్లో అద్భుతంగా పోరాడారని ప్రశంస ● క్లిష్ట సమయంలో సోల్ మీడియా వారియర్లు సహకరించారన్న కేటీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పోరాటం అంత సులువు కాదని... అద్భుతంగా పోరాటం చేశారని.. దీనిని కొనసాగిద్దామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులకు, సైనికులకు హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ ట్వీట్లు ప్రారంభించారు.పార్లమెంట్ ఎన్నికల్లో అద్భుతంగా పోరాడారని ప్రశంసించారు. మీరు ఎంత బలమైన పంచ్ వేస్తారనేది కాదు ఎదుటివారి ఎంతటి బలమైన పంచ్ను మీరు స్వీకరించగలుగుతారనేది ముఖ్యమని ఇదే పోరాటాన్ని కొనసాగిద్దామని పేర్కొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత వెంటనే తేరుకొని పోరాడటం అంత ఈజీ కాదన్నారు. కానీ బీఆర్ఎస్ సైన్యం మాత్రం అద్భుత పోరాట పటిమను కనబరిచి పార్టీ అధినేత కేసీఆర్కు అండగా నిలిచారన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ఐదు నెలలుగా మనకు సహకరించిన సోషల్ మీడియా వారియర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేద్దామన్నారు. అందరికీ తెలియని విషయం ఏమంటే, ఇతర పార్టీల్లా మనకు పెయిడ్ ఐటీ సెల్ లేదన్నారు. కేవలం తెలంగాణ, కేసీఆర్పై ఉన్న ప్రేమతో గొంతెత్తిందన్నారు. కఠినమైన పోరాటం తర్వాత మంచి జరగాలని ఆశిద్దామని పేర్కొన్నారు. అందరికీ ధన్యవాదాలు జై తెలంగాణ అని ముగించారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

● మెదక్ పార్లమెంట్ 71.33, జహీరాబాద్ పార్లమెంట్ 71.919 శాతం పోలింగ్ ● ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి మాజీ మంత్రులు, పార్లమెంట్ అభ్యర్థులు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని మెదక్ పార్లమెంట్ జహీరాబాద్ పార్లమెంట్ లో ఉదయం 7 గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు పోలింగ్ జరిగింది. సాయంకాలం 5 గంటల వరకు మెదక్ పార్లమెంట్ 71.33 శాతం, జహీరాబాద్ పార్లమెంట్ 71.919 శాతం పోలింగ్ నమోదయింది. ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తుగా దోబస్తీ ఏర్పాటు చేయడం జరిగింది. పోలింగ్ సారాలని జిల్లా కలెక్టర్లు. జిల్లాల ఎస్పీలు పర్యవేక్షించారు ఓటింగ్ శాతం పెంచడానికి ప్రజలకు అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు ఒక వజ్ర ఆయుధమని అవగాహన కల్పించారు. ప్రజలు తమ ఓటు హక్కు వినిగించుకోవడానికి ఉదయం 7 గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు క్యూ లైన్ లో ఉండి



తమ ఓటును వినియోగించుకున్నారు వృాఎద్ధులు, వికలాంగులు ఓటు వేయడానికి వచ్చినవారికి సిబ్బంది సహకరించి వారి ఓటు హక్కును వినియోగించుకోవడంలో క్రియాశీలక పాత్ర వహించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహం, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు, మెదక్ జహీరాబాద్ పార్లమెంటు అభ్యర్థులు కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరియు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు తదితరులు కుటుంబ సమేతంగా ఓటు వేశారు.

# ఆప్ ఎంపీ స్వాతి మలివాల్‌పై సీఎం సిబ్బంది దాడి



న్యూఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల నాలుగో విడత పోలింగ్ వేళ ఢిల్లీలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ( వ్యక్తిగత సిబ్బంది తనపై దాడి చేసినట్టు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతి మలివాల్ ఆరోపించారు. దీనిపై ఢిల్లీ పోలీసులు వెంటనే స్పందించారు. స్వాతి మలివాల్ పేరుతో తమకు పీసీఆర్ కాల్ వచ్చినట్టు ధ్రువీకరించారు. సీఎం హౌస్ వద్ద తనపై దాడి జరిగినట్టు సివిల్ లైన్స్ పీఎస్కు ఒక మహిళ నుంచి కాల్ వచ్చిందని, ఆ తర్వాత కొద్దిసేపటికి ఎంపీ మేడం (స్వాతి మలివాల్) పోలీస్ స్టేషన్కు వచ్చారని డీసీపీ (నార్త్) మనోజ్ మీనా తెలిపారు. తర్వాత ఫిర్యాదు ఇస్తానంటూ ఆమె వెంటనే వెళ్లిపోయినట్టు తెలిపారు. కాగా, లాంఛనంగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని, ఉదయం 10 గంటల ప్రాంతంలో తమకు రెండు ఫోన్ కాల్స్ వచ్చాయని సివిల్ లైన్స్ పోలీసులు తెలిపారు. వెంటనే సీఎం నివాసానికి తమ పోలీస్ టీమ్ వెళ్లిందని, అయితే ప్రోటోకాల్ ప్రకారం లోపలకు వెళ్లలేదని వారు చెప్పారు. కాగా, తనపై దాడి జరిగినట్టు స్వాతి మలివాల్ చేసిన ఆరోపణలపై సీఎం రెసిడెన్స్ నుంచి కానీ అధికార ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి కానీ వెంటనే ఎలాంటి స్పందన రాలేదు. స్వాతి మలివాల్ ఈ ఏడాది జనవరిలో రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. రాజ్యసభకు పార్టీ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి ఆగ్రహం

● రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారు ● బీజేపీ అజెండాలో లేని అంశాలను కూడా తమపై రుద్దే ప్రయత్నమని ఆగ్రహం ● ఎక్కువ మంది ఏపీకి వెళ్లడంతో ఓటింగ్ శాతం తగ్గిందన్న కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను కాంగ్రెస్ కార్యకర్తలు కూడా నమ్మడం లేదని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎప్పుడూ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని మాట్లాడితే ప్రధాని మోదీని ఛాలెంజ్ చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్ల నాయకుడికే (రాహుల్ గాంధీ) దిక్కులేదని విమర్శించారు. తమస్థాయిని ఆలోచించి ప్రధానికి సవాల్ విసరాలని సూచించారు. తమ అజెండాలో లేని అంశాలను కూడా తమపై రుద్దే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం వారిలో అబద్ధాలు చెప్పి ఓట్లను అడగలేమన్నారు. తెలంగాణలో పోలింగ్ సమయం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్లో కొంత పోలింగ్ శాతం తగ్గిందన్నారు. ఓటింగ్ శాతం తగ్గడానికి చాలా కారణాలు ఉన్నాయని తెలిపారు. ఎక్కువ మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఓటు వేసేందుకు, ఓటింగ్ సరళని పరిశీలించేందుకు అక్కడకు వెళ్లారని తెలిపారు. అందుకే హైదరాబాద్లో ఓటింగ్ శాతం తగ్గిందన్నారు. బీజేపీకి తెలంగాణలో అత్యధిక స్థానాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీకే ఓటు వేస్తామని ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బాహాటంగా చెప్పారన్నారు. ఈసారి పట్టణప్రాంతవాసులే కాదు గ్రామాల్లోనూ బీజేపీకి ఓట్లు బాగా వేశారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ ఈసారి కొత్త శక్తిగా అవతరిస్తుందన్నారు. మోదీ మూడోసారి ప్రధాని అయ్యాక ఒక్కో హామీని అమలు చేస్తామన్నారు. మోదీని తీసుకువచ్చి సమ్మక్క సారక్క గిరిజన విద్యాలయాన్ని ప్రారంభిస్తామన్నారు. పార్టీని బలోపేతం చేసుకోవడంతో పాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై పోరాడుతూ రెండంచెల వ్యూహంతో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు చాలా ముఖ్యం

● ఓటుతోనే మార్పు తీసుకురావొచ్చు ● హైదరాబాద్‌లో రామ్ నగర్ పోలింగ్ బూత్లో ఓటేసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ




తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రజాస్వామ్యంలో ఓటు చాలా ముఖ్యమని... ఓటుతోనే మార్పును తీసుకురావొచ్చునని కేంద్ర మాజీ మంత్రి, హర్యానా గవర్నర్శ్రీ బండారు దత్తాత్రేయ అన్నారు. సోమవారం ఆయన హైదరాబాద్లోని రామ్ నగర్ పోలింగ్ బూత్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ వచ్చి ఓటు వేయడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూర్చాలని కోరారు. ప్రజాస్వామ్యంలో కోటీశ్వరుడైనా... ధనవంతుడైనా ఓటు హక్కు కలిగి ఉంటారన్నారు. ప్రజలు తమ మనస్సాక్షి ప్రకారం ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. తెలంగాణలో ప్రజలంతా బయటకు వచ్చి ఓటు వేస్తున్నారన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న హరీశ్ రావు

పోలింగ్ శాతం పెరుగుతుందని ఆశాభావం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రజాస్వామ్య దేశానికి దశ దిశ చూపేది ఓటు మాత్రమేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన సిద్దిపేట పట్టణంలోని భారత్ నగర్ అంబిటాస్ పాఠశాలలో 114పోలింగ్ భూత్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. నేను కుటుంబ సభ్యులతో కలిసి భారత్ నగర్ లో ఓటు హక్కును వినియోగించుకున్నా. రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా ప్రజలు పోలింగ్ లో పాల్గొంటున్నారు. గతం కంటే పట్టణాలలో పోలింగ్ పెరుగుతోంది. ప్రశ్నించే గొంతుక ఉండాలని ప్రజలు ఆలోచిస్తున్నారు. మేధావులు,విద్యావంతులు పోలింగ్లో పాల్గొనాలి. ప్రజాస్వామ్యం బలపడాలంటే అందరూ ఓటు వేయాలి. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామిక దేశం మనది. ప్రజలు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకువాలి అని హరీశ్ రావు పేర్కొన్నారు.

# ముస్లిం మహిళా ఓటర్ల ఐడీలను తనిఖీ చేసిన మాధవీలత

**ఈసీ సీరియస్ కేసు నమోదు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధిః నాలుగో విడత లోక్సభ ఎన్నికల్లో భాగంగా హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి మాధవీ లత తన నియోజకవర్గంలోని ఓ పోలింగ్ బూత్లో ఓటింగ్ సరళని పరిశీలించారు. బూత్లో కూర్చున్న ముస్లిం ఓటర్ల బురఖాలను తొలగించమని కోరి ఓటర్ ఐడీల వెరిఫికేషన్ చేశారు. హైదరాబాద్: నాలుగో విడత లోక్సభ ఎన్నికల్లో భాగంగా హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి మాధవీ లత తన నియోజకవర్గంలోని ఓ పోలింగ్ బూత్లో ఓటింగ్ సరళని పరిశీలించారు.

బూత్లో కూర్చున్న ముస్లిం ఓటర్ల బురఖాలను తొలగించమని కోరి ఓటర్ ఐడీల వెరిఫికేషన్ చేశారు. అజాంపూర్లోని పోలింగ్ బూత్ నెంబర్ 122లో ఈ వెరిఫికేషన్ చేశారు. కాగా, ఐడెంటిటీ వెరిఫికేషన్ కోసం బురఖాలు తొలగించాలని మహిళలను కోరానని, అందులో తప్పేమీ లేదని మాధవీ లత వివరణ ఇచ్చారు. నేను అభ్యర్థిని. చట్టం ప్రకారం ఫేస్మాస్క్లు లేకుండా ఐడీ కార్డుల వెరిఫికేషన్ చేసే హక్కు అభ్యర్థులకు ఉంటుంది. నేను కూడా మహిళనే, మహిళలంటే నాకెంతో గౌరవం ఉంది.

ఐడీ కార్డుల వెరిఫికేషన్ చేయాలనుకుంటున్నట్టు వారిని అభ్యర్థించాను. ఎవరైనా దీనిని ఒక సమస్యగా చూస్తే వారు భయపడుతున్నట్టుగానే అర్థం చేసుకోవాల్సి ఉంటుంది" అని మాధవీలత తెలిపారు. ఈ ఘటన పై ఈసీ సీరియస్ అయ్యింది. వెంటనే కేసు నమోదు చేయమని పోలీసులకు ఆదేశించింది.



# ఓటు వేసిన సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్

- కొడంగల్లోని హైస్కూల్లో తమ ఓటు హక్కు వినియోగించుకున్న రేవంత్ రెడ్డి దంపతులు
- వేర్వేరు చోట్లలో ఓటు వేసిన పలువురు కాంగ్రెస్ నేతలు, మంత్రులు
- చింతమడకలో ఓటు వేసిన మాజీ సీఎం కేఆసీర్ దంపతులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః నాలుగో దశ లోక్సభ ఎన్నికలలో భాగంగా తెలంగాణలో పోలింగ్ కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు కొడంగల్లోని హైస్కూల్లోని పోలింగ్ బూత్లో తమ ఓటు వేశారు. రేవంత్ తన భార్య గీతా రెడ్డితో పాటు కూతురు నిమిషాతో కలిసి పోలింగ్ సెంటర్కు వెళ్లి ఓటు వేశారు.

అలాగే పలువురు కాంగ్రెస్ నేతలు, మంత్రులు కూడా తమ హక్కు నియోగించుకున్నారు. ఇలా ఓటు వేసిన వారిలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి సీతక్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రావు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. వీరిలో కోమటిరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి నల్గొండలో ఓటు వేశారు. పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ బస్సులో వెళ్లి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

సూర్యాపేట జిల్లా కోదాడలో ఉత్తమ్, కల్లూరు మండలం నారాయణపురంలో మంత్రి పొంగులేటి, ములుగు జిల్లా జగ్గన్నపేటలో మంత్రి సీతక్క, మధిరలో భట్టి విక్రమార్క గొల్లగూడెంలో మంత్రి తుమ్మల తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి,



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చింతమడకలో ఓటు వేశారు. తన భార్య శోభతో కలిసి చింతమడక పోలింగ్ కేంద్రానికి వెళ్లి కేసీఆర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అటు నాగర్కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అలంపూర్లో ఓటు వేశారు. పట్టణంలోని హరిజనవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రవీణ్ కుమార్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# కిషన్ రెడ్డిపై కేసు నమోదు

- ఈసీకి ఎన్నికల నిబంధన పాటించలేదని కాంగ్రెస్ ఫిర్యాదు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ అభ్యంతరాల నేపథ్యంలో కిషన్ రెడ్డిపై ఎన్నికల నిబంధనలు పాటించలేదని కేసు పెట్టారు. సికింద్రాబాద్ బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డిపై కేసు నమోదైంది. ఎన్నికల వేళ కోడ్ ఉల్లంఘించారనే ఆరోపణ మీద ఫిర్యాదు అందడంతో ఆయనపై కేసు పెట్టారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు గురించి మాట్లాడటంలో తప్పు లేదు. మీడియా సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పేరు ప్రస్తావించడంతో కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేపోతున్నారు. పార్టీ, వ్యక్తుల పేర్లు ఎన్నికల సందర్భంగా



ప్రస్తావించకూడదు. కానీ కిషన్ రెడ్డి నరేంద్ర మోదీ పేరు వాడటంతో కాంగ్రెస్ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీంతో కిషన్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారనే ఉద్దేశంతో కిషన్ రెడ్డిపై కేసు పెట్టారు. మోదీ పేరు ప్రస్తావించడం పట్ల అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడంపై కాంగ్రెస్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసింది. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడం కొత్తేమీ కాదు. కానీ కిషన్ రెడ్డిపై కేసు నమోదు చేయడం గమనార్హం. ఎన్నికల సంఘం నిబంధనలు ఎవరు పట్టించుకోకపోయినా శిక్షార్హులే. కిషన్ రెడ్డిపై కేసు నమోదు చేయడంతో చాలా మంది జాగ్రత్తగా ఉండాలని చూస్తున్నారు.

కాంగ్రెస్ అభ్యంతరాల నేపథ్యంలో కిషన్ రెడ్డిపై ఎన్నికల నిబంధనలు పాటించలేదని కేసు పెట్టారు. ఎన్నికల సమయంలో ప్రధాని పేరు ప్రస్తావించడం సబబుకాదనే విషయం ఆయనకు తెలియదా అంటున్నారు. ఎన్నికల సమయంలో అలాంటి మాటలు మాట్లాడకూడదనే నిబంధన ఉన్నా దాన్ని పట్టించుకోకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతోనే ఆయనపై కేసు పెట్టారు. ఎన్నికల వేళ కేసు నమోదు కావడంతో ఆచితూచి మాట్లాడాలని చెబుతున్నారు.

# అసద్‌కు ఓ వైపు పుట్టిన రోజు.. మరో వైపు ఎన్నికలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః : ఎంఐఎం పార్టీకి హైదరాబాద్ లోక్సభ స్థానం కంచుకోట అన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆ స్థానం నుంచి ఎంఐఎం అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ వరుసగా గెలుస్తున్నారు. అయితే ఈ ఎన్నికల వేళ హైదరాబాద్ లోక్సభ స్థానాన్ని కైవసం చేసుకోవాలని బీజేపీ కృఎత నిశ్చయంతో ఉంది. ఆ క్రమంలో ఆ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కె. మాధవి లతను బీజేపీ ఎన్నికల బరిలో నిలిపింది. ఇప్పటికే హైదరాబాద్లోని పాత బస్తీతోపాటు పలు ప్రాంతాలపై ఆమెకు మంచి పట్టు ఉంది. దీంతో సదరు లోక్సభ నియోజకవర్గంలో ఆమె.. తన ప్రచారాన్ని హోరెత్తించారు. దాంతో హైదరాబాద్ లోక్సభ స్థానాన్ని ఎవరు కైవసం చేసుకుంటారనేది ఆసక్తిగా మారింది. మరోవైపు మే 13వ తేదీ ఎంఐఎం లోక్సభ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ జన్మదినం. ఆయన 55వ జన్మదినం ఈ రోజు. 1969, మే 13వ తేదీన సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ, నిజామున్నీసా బేగం దంపతులకు అసదుద్దీన్ ఓవైసీ జన్మించారు. 2004 ఎన్నికల నాటి నుంచి హైదరాబాద్ లోక్సభ సభ్యుడిగా ఆయన వరుసగా గెలుస్తూ వస్తున్నారు. అంతకుముందు అంటే.. 2004కు ముందు అసదుద్దీన్ ఎమ్మెల్యేగా పలుమార్లు విజయం సాధించిన విషయం విదితమే. ఇక హైదరాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా గడ్డం శ్రీనివాస్ను ఆ పార్టీ బరిలో దింపింది. ఇంకోవైపు పాత బస్తీలోని పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు బారులు తీరారు. అయితే ముస్లిం మహిళలు బురఖా ధరించి పోలింగ్ స్టేషన్లకు భారీగా తరలి వచ్చారు. ఆ క్రమంలో మాధవీ లత తన నియోజకవర్గంలోని ఓ పోలింగ్ బూత్లో ఓటింగ్ సరళని పరిశీలించారు. బూత్లో కూర్చున్న ముస్లిం ఓటర్ల బురఖాలను తొలగించాలని విజ్ఞప్తి చేసి.. వారి ఓటర్ ఐడీల పరిశీలించారు. అజాంపూర్లోని పోలింగ్ బూత్ నెంబర్ 122లో ఆమె ఈ వెరిఫికేషన్ చేశారు. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీ లతపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో ఆమెపై కేసు నమోదు అయింది.



## ముగిసిన కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్

హైదరాబాద్: తెలంగాణలో 17 పార్లమెంటు నియోజకవర్గాలతోపాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ కూడా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. కాగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జీ లాస్య నందిత రోడ్డు ప్రమాదానికి గురై దుర్మరణం చెందారు. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. కంటోన్మెంట్ తోపాటు దేశంలోని 25 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఉప ఎన్నికల షెడ్యూల్ ఈసీ విడుదల చేసి నేడు పోలింగ్ నిర్వహించింది. అత్యధికంగా హిమాచల్ ప్రదేశ్ లో ఆరు అసెంబ్లీ స్థానాలు ఉప ఎన్నికను ఎదుర్కొన్నాయి. కాగా, కంటోన్మెంట్ ఉప ఎన్నిక కోసం 232 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ తరఫున దివంగత ఎమ్మెల్యే సోదరి నివేదిత, కాంగ్రెస్ నుంచి శ్రీగణేశ్, బీజేపీ పార్టీ నుంచి టీఎన్ వంశ తిలక్ పోటీ చేశారు. అనివార్యమైన ఉప ఎన్నిక బరిలో నిలబడాలని స్థానిక లీడర్లు, గులాబీ శ్రేణులు, జనం తనను కోరుతున్నారని, వాళ్లందరి మద్దతుతో తాను ఈ ఉపఎన్నికలో పోటీ చేస్తున్నట్లు నివేదిత పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే, తన తండ్రి దివంగత నేత సాయన్నకు మద్దతుగా ప్రజలంతా నిలిచారు.. ఆ ప్రజలే తన సోదరి లాస్య నందితకు కూడా మద్దతిచ్చి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వాదించారని గుర్తు చేసుకుంటూ.. దురదృఎష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో ఆమెను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేసిన విషయం విధితమే.

# పోలింగ్ బహిష్కరించిన ప్రజలు

- నాగర్ కర్నూల్, ఖమ్మం, యాదాద్రి, నిర్మల్ జిల్లాల్లోని పలు గ్రామాల ప్రజల నిరసన




తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో లోక్సభ ఎన్నికల పోలింగ్ కొనసాగుతుంది. ఆ క్రమంలో ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకొనేందుకు ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. అయితే రాష్ట్రంలోని పలు గ్రామాల ప్రజలు సోమవారం జరుగుతున్న పోలింగ్ను బహిష్కరించారు. తమ గ్రామ సమస్యలు పరిష్కరించడం లేదంటూ.. ఆ యా గ్రామాల ప్రజలు పోలింగ్కు దూరంగా ఉన్నారు. నాగర్ కర్నూలు మండలంలోని బల్మూర్లో మైనింగ్కి ప్రభుత్వం ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఆ క్రమంలో పోలింగ్ను బహిష్కరించినట్లు వారు తెలిపారు. అలాగే ఖమ్మం జిల్లాలోని ఏన్కూరు మండలం రాయమాదారంలో గ్రామస్తులు సైతం పోలింగ్ను బహిష్కరించారు.

ఎన్ఎస్పీ కాలువపై వంతెన నిర్మించలేదని వారు ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ నేపథ్యంలో పోలింగ్ బహిష్కరించినట్లు వారు పేర్కొన్నారు. అదే విధంగా యాద్రాద్రి జిల్లా పోచంపల్లి మండలంలోని కనుముక్కల గ్రామస్తులు ఈ ఎన్నికలను బహిష్కరించారు. ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా ధాన్యం తడిసిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేసినా.. వారు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికలను బహిష్కరించినట్లు వారు స్పష్టం చేశారు. అయితే తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని హామీ ఇస్తే.. ఓటు వేసేందుకు తామంతా సిద్ధమని కనుముక్కల గ్రామస్తులు ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా నిర్మల్ జిల్లాలోని కడెం మండలంలోని అల్లంపల్లి గ్రామస్తులు కూడా పోలింగ్కు దూరంగా ఉన్నారు. తమ గ్రామంలో రహదారి సమస్య ఉందని.. దీనిని చాలా కాలంగా ప్రభుత్వం పరిష్కరించడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

- ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ముధోల్ అత్యధిక ఓటర్ శాతం నమోదు
- సరాసరి 70% పైగా నమోదు



అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ,13 మే ,సూర్య మేజర్ న్యూస్: లోకసభ ఎన్నికలు సోమవారం ఉదయం ప్రారంభం కాగా సాయంత్రం వరకు ఎన్నికల సరళి ప్రశాంతంగా ముగిసింది. అదిలాబాద్ పార్లమెంటు పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. సిర్పూర్ కాగజ్ నగర్ లో 68.14%, ఆసిఫాబాదులో 67.21%, ఖానాపూర్ లో 67.12%, అదిలాబాదులో 69.82%, బో బోథ్ లో 74.08%, నిర్మల్ లో 69.03%, ముధో ల్‌లో 72.73% గా పోలింగ్ శాతం నమోదయింది. అదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గం అత్యధిక శాతంగా బోథ్ లో నమోదయింది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వర కు పోలింగ్ జరగగా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లను అదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్




ఆలం, నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల, ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లను చేయడంతో పాటు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

**కడెం మండలంలోని రెండు గ్రామాలలో కథలని ఓటర్లు పోలీసుల చొరవతో ఓటు హక్కును వినియోగించుకున్న వైనం**

కడెం మండలంలోని అల్లంపల్లి, బాబా నాయక్ గ్రామాలలోని ప్రజలు సరైన




రోడ్డు సౌకర్యం లేదని నాయకులు తమ గ్రామాలను పట్టించుకోవడంలేదని ఓటు హక్కును వినియోగించుకోవడానికి నిరాకరించారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ప్రజల వద్దకు చేరుకొని రోడ్డు సౌకర్యానికై హామీ ఇవ్వడంతో ప్రజలు ఎట్టకేలకు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకొని వారి హక్కుని వినియోగించుకున్నారు. ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్లు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్శీ షా, నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆసీస్ శాంగ్వాన్, ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. ఆయా జిల్లా కలెక్టర్లు ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేయడంలో చాలా కృఎషి చేశారని ప్రజలు అనుకుంటున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- అభ్యర్థుల భవితవ్యం ఈవిఎంలలో భద్రం
- కరీంనగర్ పార్లమెంట్‌లో 67.67శాతం
- పెద్దపల్లి పార్లమెంటులో 63.86
- అక్కడక్కడ మొరాయించిన ఈవిఎంలు
- ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్న యువత
- పటిష్ఠ బందోబస్తు మధ్య ఎన్నికల నిర్వహణ
- నిరంతరం పర్యవేక్షణ చేసిన కలెక్టర్లు, పోలీసు అధికారులు
- స్ట్రాంగ్ రూంలకు ఈవిఎంల తరలింపు
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే



సూర్య ఉమ్మడి కరీంనగర్ ప్రతినిధి : లోకసభ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్,పెద్దపల్లి పార్లమెంటు స్థానాల్లో పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఉదయం 7.00 గంటలకు పోలింగ్ ప్రారంభం కావడంతో ప్రజలు ఉదయం నుండే ఓటు వేయడానికి బారులు తీరారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలకు పర్యవేక్షిస్తూ ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకున్నారు. కొన్ని చోట్ల ఈవిఎంలు మోరాయించడంతో వాటి స్థానంలో మరొకటి ఏర్పాటు చేసి పోలింగ్ కు అంతరాయం కలుగ కుండా చూశారు. పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలు సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్లో పరిధిలో 67.67శాతం ,పెద్దపల్లి పార్లమెంటులో 63.86 పోలింగ్ జరిగింది. మొదటి సారి ఓటువేసే యువత ఉత్సాహంగా ఓటింగ్ లో పాల్గొన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన స్థానిక అభ్యర్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ పక్రియ పూర్తయిన తరువాత ఈవిఎం బాక్సులను పోలీసు బందోబస్తు నడుమ స్ట్రాంగ్ రూంలకు తరలించారు. అభ్యర్థులు గెలువుపై ఎవరి ధీమా వారికి ఉంది.





## 15 ఏళ్ల తర్వాత తన ఓటు
# తనకు వేసుకున్న పద్మారావు గౌడ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్ 15 ఏళ్ల తర్వాత తన ఓటు తనకు వేసుకున్నారు. పద్మారావు గౌడ్, ఆయన కుటుంబ సభ్యుల ఓట్లు మోండా మార్కెట్ పరిధిలో ఉంటాయి. అయితే ఈ మోండా మార్కెట్ సనత్ నగర్ నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. దీంతో ఎమ్మెల్యే ఎన్నికల్లో పద్మారావు గౌడ్ కుటుంబ సభ్యులు సనత్ నగర్ అభ్యర్థిలకు ఓటు వేయాల్సి వచ్చేది. అయితే పద్మారావు గౌడ్ ఈసారి ఎంపీ పోటీ చేస్తున్నారు. మోండా మార్కెట్ సికింద్రాబాద్ పరిధిలోకి వస్తుంది. దీంతో పద్మారావు గౌడ్, ఆయన కుటుంబ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మోండా మార్కెట్ లోని ఇస్లామియి హైస్కూల్ లో ఓటు వేశారు. పద్మారావు గౌడ్ 2009లో తన ఓటు తనకే వేసుకున్నారు. అప్పుడు మోండా మార్కెట్ సికింద్రాబాద్ ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఉండేది. 2009 నియోజకవర్గాల వునర్ వ్యవస్థికరణలో భాగంగా సనత్ నగర్ లోకి వెళ్లింది. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పద్మారావు గౌడ్ ప్రజలకు పిలువునిచ్చారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పద్మా రావు గౌడ్ సికింద్రాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కేసీఆర్ ఆదేశాలతో ఆయన ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఇటు కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ కూడా మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి ఎమ్మెల్యే గెలిచారు. ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరి ఎంపీగా పోటీ చేస్తున్నారు. సికింద్రాబాద్ లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా ఉన్న వారే పోటీ చేస్తున్నారు. బీజేపీ నుంచి కిషన్ రెడ్డి బరిలో నిలిచారు

## ఓటు హక్కు వినియోగించుకున్న దామోదర రాజనరసింహ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్ర వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. సంగారెడ్డి జిల్లా అందోల్ – జోగిపేట పట్టణంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కుమార్తె త్రిషతో కలిసి 196వ పోలింగ్ బూత్లో ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో అత్యధిక పార్లమెంట్ సీట్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతోంది. జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారు. 12 – 14 పార్లమెంటు స్థానాలను కాంగ్రెస్ గెలుస్తుంది. ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుంది. బీఆర్ఎస్ పాత్రేమి లేదు అని రాజనర్సింహా పేర్కొన్నారు.

## సమస్యాత్మక ప్రాంతాల్లో ముగిసిన పోలింగ్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. అయితే సమస్యాత్మక ప్రాంతాల్లో మాత్రం సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగిసింది. తెలంగాణలోని ఐదు ఎంపీ నియోజకవర్గాల పరిధిలోని 13అసెంబ్లీ సెగ్మెంట్లు సిర్పూర్, ఆసిఫాబాద్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం, కొత్తగూడెం, అశ్వరావుపేటలో సాయంత్రం 4గంటలకు పోలింగ్ ముగిసింది. ఏపీలోని అరకు, పాడేరు, రంపచోడవరంలో సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసింది. సాయంత్రం 4గంటల లోపు క్యూలైన్లలో వేచి ఉన్నవారికి ఓటేసేందుకు అవకాశం కల్పించారు. మిగతా ప్రాంతాల్లో సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ కొనసాగుతోంది. ఏపీలో మధ్యాహ్నం 3 గంటల వరకు అసెంబ్లీ, లోక్ సభ కలిపి 55.49శాతం పోలింగ్ నమోదు అయింది. తెలంగాణలో మధ్యాహ్నం 3 గంటల వరకు 52.34 శాతం పోలింగ్ నమోదయింది. ఖమ్మంలో 63.67 శాతం, కరీంనగర్ 58.24, మహబూబాబాద్ 61.4, పెద్దపల్లి 55.92, నల్గొండ 59.91 శాతం చొప్పున నమోదు అయింది.

## మధ్యాహ్నం 3 గంటల వరకు
# తెలంగాణలో 52 శాతం పోలింగ్ నమోదు

- అత్యధికంగా ఖమ్మంలో 59.91 శాతం ఓటింగ్
- హైదరాబాద్‌లో 29.47 శాతం ఓటింగ్ నమోదు
- సాయంత్రం 5 గంటలకు ముగియనున్న పోలింగ్

తెలంగాణ బ్యూర్రోప్రతినిధిః తెలంగాణలో 3 గంటల వరకు 52.34 శాతం పోలింగ్ నమోదయింది. అత్యధికంగా ఖమ్మంలో 63.67 శాతం, కరీంనగర్లో 58.24 శాతం, మహబూబాబాద్లో 61.4 శాతం, పెద్దపల్లిలో 55.92 శాతం, నల్గొండలో 59.91 శాతం, హైదరాబాద్లో 29.47 శాతం పోలింగ్ నమోదయింది. రాష్ట్రంలోని 17 లోక్ సభ నియోజకవర్గాలకు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటలకు ముగియనుంది. 5 గంటల లోపు పోలింగ్ కేంద్రానికి వచ్చిన వారికి ఓటు వేసేందుకు అవకాశం ఇస్తారు. గుర్తించిన సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగుస్తుంది.



హైదరాబాద్ విద్యానగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృఎష్ణయ్య, గుజ్జా కృఎష్ణ

cinema@suryaa.com



# కల్కి... డార్లింగ్ ఫ్యాన్స్‌కి కిక్కిచ్చే గుడ్ న్యూస్



కల్కి ప్రమోషనల్ ఈవెంట్స్ లో భాగంగా ఫ్యాన్ మీట్ ఒకటి చిత్ర యూనిట్ ఏర్పాటు చేయబోతుందంట. ప్రభాస్ కి గ్రీటింగ్ చెప్పేందుకు గాను ఈ ఫ్యాన్స్ మీట్ ఉండబోతోందని తెలుస్తోంది. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మూవీ కల్కి 2898ఏడీ. ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా 22 భాషలలో ఈ చిత్రం రిలీజ్ కాబోతోంది. భారీ బడ్జెట్ తో పాన్ వరల్డ్ మూవీగా ఈ మూవీ ప్రేక్షకుల ముందుకి రానుంది. ఇండియన్ ఫస్ట్ ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్ మూవీగా కల్కి మూవీ రాబోతోంది.

కల్కి ప్రమోషనల్ ఈవెంట్స్ లో భాగంగా ఫ్యాన్ మీట్ ఒకటి చిత్ర యూనిట్ ఏర్పాటు చేయబోతుందంట. ప్రభాస్ కి గ్రీటింగ్ చెప్పేందుకు గాను ఈ ఫ్యాన్స్ మీట్ ఉండబోతోందని తెలుస్తోంది. నెక్స్ట్ వీక్ నుంచి ఈ ప్రమోషన్స్ లో ప్రభాస్ పార్టిసిపేట్ చేస్తాడంట. ఫ్యాన్స్ కి నేరుగా ప్రభాస్ ని కలిసే అవకాశం వస్తే కచ్చితంగా ఎగిరిగంతేస్తారు. కచ్చితంగా ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా వండర్స్ క్రియేట్ చేస్తుందని చిత్ర యూనిట్ బలంగా నమ్ముతుంది. ఈ సినిమాలో అమితాబచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకునే, దిశా పటాని లాంటి స్టార్స్ కీలక పాత్రలలో నటించారు. దేశ వ్యాప్తంగా ప్రభాస్ అభిమానులు కల్కి 2898ఏడీ మూవీ రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నారు. మరి కల్కి మూవీ వరల్డ్ వైడ్ గా బాహుబలి 2 కలెక్షన్స్ రికార్డ్ ని ఏమైనా బ్రేక్ చేస్తుందా అనేది వేచి చూడాలి.

# కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో విష్ణు మంచు 'కన్నప్ప' సందడి



విష్ణు మంచు కన్నప్ప సినిమాను మే 20న కేన్స్లో జరగనున్న ఫిల్మ్ ఫెస్టివల్లో "ది వరల్డ్ ఆఫ్ కన్నప్ప"గా ఆవిష్కరించనున్నారు. తెలుగు సినిమాని ప్రపంచ వేదికపైకి తీసుకెళ్తుండటం ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని సూచిస్తుంది."ది వరల్డ్ ఆఫ్ కన్నప్ప" కేవలం సినిమా కాదు.. ఇది ఒక సినిమాటిక్ ఎక్స్పీరియెన్స్ కానుంది. కథను చెప్పే విధానాన్ని పునర్నిర్వచించబోతోంది. ఇక రెడ్ కార్పెట్ మీద ఈ సినిమా రాక కోసం అందరూ చూస్తుండగా.. ఇప్పటికే ఈ మూవీపై అంచనాలు తారాస్థాయికి చేరుకున్నాయి. విష్ణు మంచు తన టీంతో కలిసి తెలుగు చిత్రసీమలో ఒక చారిత్రాత్మక ఘట్టానికి వేదికగా నిలిచేలా కన్నప్పను తెరకెక్కిస్తున్నారు."కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో 'కన్నప్ప' టీజర్ను ఆవిష్కరించబోవటం మాకు చాలా ఆనందంగా ఉంది" అని విష్ణు మంచు ట్వీట్ వేశారు. "ప్రపంచ ప్రేక్షకులకు మేం ఎంతో ఇష్టంగా రూపొందించిన కన్నప్పను ప్రదర్శించడానికి కేన్స్ అనువైన వేదికగా ఉపయోగపడుతుంది. మన భారతీయ చరిత్రను ప్రపంచ వేదికపైకి తీసుకురావడం, మన కథలు, సాంస్కృతిక వారసత్వం గురించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు తెలియజేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాము" అని అన్నారు."ది వరల్డ్ ఆఫ్ కన్నప్ప" కేన్స్ అరంగేట్రం కోసం అభిమానులంతా ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, ఇది గ్లోబల్ సినిమా ల్యాండ్స్కేప్లో చెరగని ముద్ర వేయడానికి సిద్ధంగా ఉంది. ఆకర్షణీయమైన కథనం, అద్భుతమైన చిత్రీకరణ, భారీ తారాగణంతో, అందరికీ ఓ మంచి అనుభూతినిచ్చేలా సినిమాను రూపొందిస్తున్నారు.

# సూర్య "వాడివాసల్" లేటెస్ట్ అప్డేట్!

దర్శకుడు వెట్రిమారన్ మరియు నటుడు సూర్య చాలా నెలల క్రితం ప్రకటించిన విలేజ్ యాక్షన్ డ్రామా వాడివాసల్ కోసం జతకట్టారు. ఇంకా ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నప్పటికీ ఈ సినిమా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. ఇటీవలి ఇంటర్వ్యూలో, వెట్రిమారన్ తన తదుపరి ప్రాజెక్ట్, విడుదల పార్ట్ 2, సూరి మరియు విజయ్ సేతుపతి కీలక పాత్రల్లో నటిస్తున్నారని, ఇంకా 20 రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉందని పేర్కొన్నారు.

మరో మూడు నెలల్లో వాడివాసల్ షూటింగ్ను ప్రారంభిస్తానని తెలిపారు. మరిన్ని అప్డేట్ల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వి క్రియేషన్స్ బ్యానర్ పై కలైపులి ఎస్ థాను నిర్మించిన ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించనున్నారు. ఈ సినిమాలో సూర్య సరసన ఆండ్రియా జెర్మియా నటించే అవకాశం ఉంది.



# పాన్ ఇండియాని బలంగానే టార్గెట్ చేసినట్లుందే!



తాజాగా మాలీవుడ్ లో మరో సినిమా షూటింగ్ కూడా పూర్తి చేసినట్లు తెలుస్తోంది. టోవినో థామస్ కి జోడీగా 'ఐడెంటిటీ' అనే చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది.

అందాల త్రిష సెకెండ్ ఇన్నింగ్స్ ని పరుగులు పెట్టిస్తుంది. భాషతో సంబంధం లేకుండా వచ్చిన ఏ అవకాశం విడిచిపెట్టడం లేదు. తమిళ్..మలయాళం..తెలుగు..హిందీ అంటూ అన్ని భాషల్ని దున్నేస్తుంది. నవ నాయికల్ని సైతం పక్కకు నెట్టి మరీ అవకాశాల అందుకుంటుంది. 40 పైబడిన తర్వాత ఇన్ని పరిశ్రమల్లో సినిమాలు చేయడం అంటే అంత ఈజీ కాదు. అందులోనూ ఒకసారి వేగం తగ్గిన తర్వాత మళ్లీ పుంజుకోవడం అన్నది కష్టతరంగా ఉంటుంది.

కానీ త్రిష అందుకు భిన్నగా జర్నీ ని ప్లాన్ చేసి ముందుకు తీసుకెళ్తుంది. ఇప్పటికే మలయాళంలో రెండు సినిమాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. సీనియర్ స్టార్ మోహన్ లాల్ సరసన 'రామ్' అనే చిత్రంలో నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ కూడా పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. తాజాగా మాలీవుడ్ లో మరో సినిమా షూటింగ్ కూడా పూర్తి చేసినట్లు తెలుస్తోంది. టోవినో థామస్ కి జోడీగా 'ఐడెంటిటీ' అనే చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది.

తాజాగా ఈ సినిమా షూట్ లో భాగంగా త్రిష తన పార్ట్ కి సంబంధించిన షూట్ మొత్తం పూర్తి చేసింది. మళ్లీ డబ్బింగ్ వరకూ త్రిష అవసరం లేదని తెలుస్తుంది. పాత్రకి సంబంధించి డబ్బింగ్ అవసరమైనప్పుడు మళ్లీ హాజరవుతుంది. అలాగే రిలీజ్ సమయంలో ప్రచారం లో పాల్గొంటుంది. ఇందులో త్రిష పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని ఈ సందర్భంగా చిత్ర వర్గాలు చెబుతున్నాయి. అమ్మడు 2024 లో ఒకేసారి రెండు మలయాళ సినిమాలతో ప్రేక్షకల్ని అలరించడం ఇదే తొలిసారి అవుతుంది.

ఐదేళ్ల క్రితమే మాలీవుడ్ లో కి త్రిష ఎంట్రీ ఇచ్చింది. కానీ ఆ తర్వాత అవకాశాలు రాకపోవడంతో కొనసాగలేదు. దీంతో మాతృభాషలోనే కొనసాగింది. మళ్లీ ఇంత కాలానికి అక్కడా కంబ్యాక్ అయింది. ఈసారి మాత్రం సీరియస్ గానే సినిమాలు చేసే యోచనలో ఉంది. పాన్ ఇండియా వైడ్ హీరోయిన్ల నుంచి టఫ్ కాంపిటీషన్ కనిపిస్తుంది. బాలీవుడ్ హీరోయిన్లు అంతా సౌత్ మార్కెట్ ని టార్గెట్ చేయడంతో త్రిష కూడా అంతే సీరియస్ గా మార్కెట్ ని బిల్డ్ చేసుకునే పనిలో భాగంగానే అన్ని పరిశ్రమల్లో దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

# సినీ తారల సందడితో పోలింగ్ కళకళ








స్టార్లు సెలబ్రిటీలు తెరమీద, బయట కనిపించినప్పుడు వేరే సంగతి కానీ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కుని వినియోగించుకోవడం కోసం పోలింగ్ బూతుకి వస్తే మాత్రం అందులో సామజిక బాధ్యత ఉంటుంది.సగటున ఓటింగ్ పర్సెంటెజ్ ప్రతి ఏడాది తగ్గుతున్న తరుణంలో తారలు తమ వంతు కర్తవ్యంగా ఓట్లు వేయడమే కానీ అభిమానులను ఈ యజ్ఞంలో పాలు పంచుకోమని పిలుపు ఇస్తున్నారు. ఇవాళ హైదరాబాద్, ఏపీలోనే పలు కేంద్రాల్లో టాలీవుడ్ స్టార్లు ఇంకా ఎండపొడ తాకక ముందే బూత్స్ కి వెళ్ళిపోయి క్యూలో నిలబడి మరీ తమ హక్కును వినియోగించుకుంటున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి.చిరంజీవి, బాలకృష్ణ, మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, రాజమౌళి, రాఘవేంద్రరావు, పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్, బ్రహ్మానందం, నాగచైతన్య, మంచు మనోజ్ తదితరులంతా తమ హక్కు ఉన్న కేంద్రాలకు వెళ్లి సిరా ఇంకు వేయించుకుని సందేశాన్ని వినిపించారు. మరికొందరు ఎప్పటికప్పుడు ఈ లిస్టులో తోడవుతూనే ఉన్నారు.కొందరు తెలంగాణ, మరికొందరు ఆంధ్రప్రదేశ్ లో ఈ క్రతువులో భాగమయ్యారు. అయినా ఉదయం పది గంటలు దాటుతున్నా పోలింగ్ శాతం ఇంకా పెద్ద స్థాయిలో లేకపోవడం తెలంగాణ ట్రెండ్స్ లో కనిపించింది. ఈ విషయంగానే రాజమౌళి మీడియాతో మాట్లాడుతూ ఆందోళన వ్యక్తం చేశారు.ఇక రేపటి నుంచి ఎవరి షూటింగుల్లో వాళ్ళు బిజీగా ఉంటారు. ఎలక్షన్ల వల్లే ఎందరో నటీనటులు, దర్శకులు, నిర్మాతలు కాస్త బ్రేక్ తీసుకుని ప్రచారంలో పాల్గొనడం చూశాం. ముఖ్యంగా జనసేనకు మద్దతుగా పిఠాపురంలో జరిగిన క్యాంపైన్ కు పదుల సంఖ్యలో ఇండస్ట్రీ నుంచి వెళ్లడం తెలిసిందే.ఫలితాలకు ఇంకో మూడు వారాల సమయం ఉంది కాబట్టి అప్పటిదాకా పొలిటికల్ డిస్కషన్లు లేనట్టే. అయినా అధికారికంగా సెలవు రోజు ప్రకటించినా ప్రజలు ఇంకా పూర్తి స్థాయిలో ఓట్లు వేసేందుకు రాకపోవడం విచిత్రం. కాకపోతే 2019 కంటే ఈసారి ఎక్కువ నమోదవుతుందని ఒక అంచనా.





## ఓటేసేందుకు దుబాయ్ నుండి డైరెక్ట్‌గా పోలింగ్ బూత్‌కి వచ్చిన జక్కన్న

తన చిత్రాలతో భారతీయ సినీ పరిశ్రమకి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన దర్శక దిగ్గజం ఎస్ ఎస్ రాజమౌళి. దుబాయ్ లో ఉన్న ఎస్ ఎస్ రాజమౌళి ఓటు వేసేందుకు డైరెక్ట్ గా విమానాశ్రయం నుండి పోలింగ్ బూత్ కి వెళ్లారు. అలా అలిసిపోయిన లుక్స్ తో ఉండి, ఓటు వేసినట్లు పేర్కొన్నారు. మీరు మీ ఓటు హక్కును వినియోగించుకున్నారా అంటూ చెప్పుకొచ్చారు. తను ఓటు వేసిన విషయాన్ని వెల్లడించడానికి ఫోటోను షేర్ చేశారు. సిరా ఉన్నటువంటి వేలిని చూపిస్తున్న రమా రాజమౌళి, జక్కన్న లను ఫొటోలో చూడవచ్చు. ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబు తో జక్కన్న SSMB29 వ చిత్రాన్ని చేస్తున్నారు. ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ వర్క్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రం త్వరలో సెట్స్ మీదకు వెళ్లనుంది. ఈ చిత్రం ను జక్కన్న హాలీవుడ్ లెవెల్ లో ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది




















PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO. 185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR: NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.